# భవిష్యత్ ప్రజాపాలన

మా వార్త రేపటి భవిష్యత్‌కు నిదర్శనం

bhavishyatprajapalana.in / epaper.bhavishyatprajapalana.in

తెలుగు దినపత్రిక

ASN NEWS

ఎడిటర్ : చిట్ల విజయ్‌కుమార్ రెడ్డి తెలంగాణ - రంగారెడ్డి సంపుటి : 01 సంచిక : 21 శుక్రవారం, ఫిబ్రవరి 20, 2026, పేజీలు - 8 + 8 వెల : 1 /-


## ప్రజల తెలంగాణ లక్ష్యాన్ని సాధించే

# దిశగా కార్యాచరణ

● సామాజిక సంక్షేమం, ఆర్థిక సాధికారత, ప్రతి పౌరుడికి న్యాయం ● స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ విజయంపై సిఎం, మంత్రులకు అభినందన ● తెలంగాణ కాంగ్రెస్ నేతల సమావేశంపై ఎక్స్ వేదికగా ఖర్గే వెల్లడి ● కాంగ్రెస్ అగ్రనేతలతో రెండుగంటలపాటు సిఎం, మంత్రుల భేటీ



**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 19 :** సమానత్వంతో కూడిన తెలంగాణ నిర్మాణం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని, 'ప్రజల తెలంగాణ' లక్ష్యాన్ని సాధించే దిశగా కార్యాచరణను రూపొందించినట్లు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే పేర్కొన్నారు. సామాజిక సంక్షేమం, ఆర్థిక సాధికారత, ప్రతి పౌరుడికి న్యాయం అందించడం తమ ప్రధాన సంకల్పమని ఆయన వెల్లడించారు. ఢిల్లీలోని మల్లికార్జున ఖర్గే నివాసంలో తెలంగాణ కాంగ్రెస్‌కు సంబంధించిన కీలక సమీక్ష సమావేశం జరిగింది. పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీ కూడా పాల్గొన్నారు. ఈ సమావేశానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్‌తో పాటు పలువురు మంత్రులు శ్రీధర్ బాబు, కోమటి రెడ్డి వెంకట రెడ్డి, దామోదర రాజనర్సింహా, అడ్లూరి లక్ష్మణ్, అజహరుద్దీన్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు, సీతక్క, కొండా సురేఖ, ఉత్తమ్ కుమార్ రెడ్డిలు పాల్గొన్నారు. ఈ సమావేశంలో తెలంగాణ ప్రభుత్వ రెండేళ్ల పాలనపై ప్రోగ్రెస్ రిపోర్ట్,

మిగతా2లో...

## కర్రెగుట్టల్లో భారీ ఎన్‌కౌంటర్

**దేవ్‌జీ లక్ష్యంగా కూంబింగ్**

**ఐదురుగు మావోలు మృతి చెందినట్లు గుర్తింపు**



**రాయపూర్,ఫిబ్రవరి 19 :** ఛత్తీస్‌గఢ్‌లో మళ్లీ భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. భద్రతా బలగాల కాల్పుల్లో ఐదుగురు మావోయిస్టులు మృతిచెందారు. మావోయిస్టు అగ్రనేత, ఆ పార్టీ కార్యదర్శి దేవ్ జీ లక్ష్యంగా

మిగతా2లో...



2లో

## ఏప్రిల్ నుంచి పలు రాష్ట్రాల్లో ఎన్నికల సవరణ

- సర్ ప్రక్రియపై ఆయా రాష్ట్రాలకు ఇసి ఆదేశం



## 26 నుంచి తెలంగాణ బడ్జెట్ సమావేశాలు

**తొలిరోజు గవర్నర్ ప్రసంగంతో ప్రారంభం**

**28న బడ్జెట్ ప్రవేశ పెట్టనున్న భట్టి**

**హైదరాబాద్,ఫిబ్రవరి 19 :** తెలంగాణ అసెంబ్లీ బ్జడెట్ సమావేశాల తేదీ ఖరారైంది. ఈనెల 26 నుంచి శాసనసభ సమావేశాలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. మొదటి రోజు

మిగతా2లో...

## మంత్రుల అవినీతి చిట్టా బయటపెడతాం: బండి



2లో

## ఆరు గ్యారెంటీలు సహా హామీలపై

# స్పష్టత ఇవ్వాలి

● ఇచ్చిన హామీ మేరకు కేటాయింపులు చేపట్టాలి ● ఈ బడ్జెట్‌లో కేటాయింపులతో నిజాయితీ చాటాలి ● సిఎం రేవంత్‌కు కెటిఆర్ లేఖ



**హైదరాబాద్,ఫిబ్రవరి 19 :** ఆరు గ్యారెంటీల పేర్లు చెప్పి అధికారంలోకి వచ్చి వాటి అమలను పక్కన పెట్టారని, ఇప్పటి వరకు ప్రవేశపెట్టిన రెండు బడ్జెట్‌లో కేటాయింపులు చేయలేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. ఆరు గ్యారెంటీలో హామీ ఇచ్చిన మహిళలు, వృద్ధులు, విద్యార్థి, యువత, రైతన్నల కోసం భారీగా నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. డిక్లరేషన్ల పేరుతో హామీలు ఇచ్చిన మేరకు బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు ఈ బడ్జెట్లో నిధులు కేటాయించాలని కేటీఆర్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి

మిగతా2లో...



## మన ఆలోచనలకు అందనంతగా ఎఐ

**మానవ అభివృద్ధిలో ఎఐది కీలక భూమిక**

**భారత్‌లో ఎఐ పురోభివృద్ది చరిత్రగా నిలుస్తుంది**

**ఇండియా ఏఐ ఇంపాక్ట్ సదస్సులో ప్రధాని మోడీ**

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 19 :** ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సామర్థ్యం మన ఆలోచనలకు అందనంత దూరంలో ఉందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. ఏఐ వినియోగం చట్టబద్ధంగా, పునఃసమీక్షించేలా ఉండాలని చెప్పారు. దేశ రాజధాని ఢిల్లీలో జరుగుతున్న 'ఇండియా ఏఐ ఇంపాక్ట్ సదస్సు' లో గురువారం ప్రధాని ప్రసంగించారు. మానవ అభివృద్ధిలో ఏఐ కీలక భూమిక పోషిస్తోందని ప్రధాని తెలిపారు. మేకిన్ ఇండియా, భారత ఆవిష్కరణ సామర్థ్యాన్ని ఈ సదస్సు చాటుతోందని పేర్కొన్నారు. ప్రపంచంలో ఆరోవంతు జనాభా

మిగతా2లో...



2లో

## వచ్చే మేలో పార్టీని ప్రకటిస్తా...

**ప్రధాన ప్రతిపక్షంగా ఎదుగుతాం**

**అధికారంలోకి రావడం ఖాయం**

**తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత**



## కృత్రిమ మేధ ఆవిష్కరణలకు వేదికగా తెలంగాణ

**ఏఐ యూనివర్సిటీ, ఏఐ హబ్‌ల ఏర్పాటుకు బడ్జెట్ కేటాయింపులు**

**ఇంపాక్ట్ సమ్మిట్ రౌండ్ టేబుల్ సమావేశంలో శ్రీధర్ బాబు**

**న్యూఢిల్లీ,19 :** కృత్రి మ మేధకు సంబంధించిన నూతన ఆవిష్కరణల వేదికగా నిలుస్తున్న తెలం గాణా రాష్ట్రం అమెరికా పెట్టుబడి దారులకు అనేక అవకాశాలను కల్పి స్తోందని ఐటి, పరిశ్రమల


మిగతా2లో...

## ఉచిత పథకాలపై మరోమారు సుప్రీం సీరియస్

**ప్రజల సొమ్మును దుబారా చేయడంపై ఆగ్రహం**

**పేదలకు విద్య తదితర కనీస అవసరాలు కల్పించాల్సిందే**

**చీఫ్ జస్టిస్ సూర్యకాంత్ ధర్మాసనం వ్యాఖ్యలు**



**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 19 :** దేశంలో రాజకీయ పార్టీలు అందిస్తున్న ఉచిత పథకాలపై సుప్రీంకోర్టు మరోసారి తీవ్రస్థాయిలో స్పందించింది. తమిళనాడు విద్యుత్ పంపిణీ సంస్థకు సంబంధించిన కేసు విచారణ సందర్భంగా జస్టిస్ సూర్యకాంత్ ధర్మాసనం చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు దేశవ్యాప్తంగా చర్చనీయాంశ మయ్యాయి.

మిగతా2లో...

## ప్రజాతీర్పును కాలరాస్తున్న

# కాంగ్రెస్



● పోస్టింగ్‌ల కోసం పోలీసుల తొత్తు వ్యవహారాలు ● క్యాతన్‌పల్లిలో బలమున్నా మంత్రి వివేక్ దుర్మార్గం ● వచ్చేది బిఆర్ఎస్ ప్రభుత్వమే..అప్పుడు చూపిస్తాం ● మీడియాతో హరీష్ రావు వ్యాఖ్య..జైలులో బాల్క సుమన్‌కు పరామర్శ

**ఆదిలాబాద్,ఫిబ్రవరి 19 :** ప్రజలిచ్చిన తీర్పును గౌరవించకుండా కాంగ్రెస్ ప్రభుత్వం అరాచకాలకు పాల్పడు తుందని బిఆర్ఎస్ ఎమ్మెల్యే,మాజీ మంత్రి హరీష్‌రావు ఆరోపిం చారు. కాంగ్రెస్ అడుగులకు మడుగులు ఒత్తుతున్న పోలీసుల అధికారులపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని, రాబోయేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని, వదిలి పెట్టబోమని హెచ్చరించారు. ఆదిలాబాద్ జైలులో ఉన్న మంచిర్యాల జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే బాల్కసుమన్ ను గురువారం పరామర్శించారు. అనంతరం జైలు బయట హరీష్‌రావు మీడియాతో మాట్లాడారు. క్యాతనపల్లి మున్సిపల్‌లో 22 స్థానాలకు గాను 14 స్థానాలను బీఆర్ఎస్ గెలిస్తే, ప్రజలు ఇచ్చిన తీర్పును అంగీకరించకుండా, చైర్మన్ ఎన్నిక రోజు కావాలనే పోలీసు బందోబస్తు లేకుండా చేసి, చైర్మన్ ఎన్నిక జరగకుండా వాయిదా పడేలా చేశారని ఆరోపించారు. అధికారులు, పోలీసుల సమక్షంలో, మంత్రి వివేక్ చూస్తుండగానే దళిత, గిరిజన, మహిళా కౌన్సిలర్లపై దౌర్జన్యంగా, అసభ్యంగా ప్రవర్తించారని విమర్శించారు.

మిగతా2లో...

## ఉప్పాడతీర ప్రాంత అభివృద్ధి లక్ష్యం

**అన్నిశాఖల సమన్వయంతో ప్రణాళికలు**

**ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్**



2లో

# ప్రజల తెలంగాణ లక్ష్యాన్ని సాధించే దిశగా కార్యాచరణ

(మొదటి పేజీ తరువాయి)

పార్టీ ప్రస్తుత పరిస్థితులు, ఇటీవల జరిగిన ఎన్నికల ఫలితాలు, భవిష్యత్ కార్యాచరణ వంటి అంశాలపై సమగ్రంగా చర్చ జరిగింది.సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులను ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అభినందించారు. ముఖ్యంగా తెలంగాణ మున్సిపల్ ,స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ సాధించిన ఘనవిజయం నేపథ్యంలో ఈ సమీక్ష సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. సమావేశంలో పార్టీ భవిష్యత్ కార్యాచరణపై కీలక నిర్ణయాలు తీసుకున్నామని, ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటినీ కచ్చితంగా అమలు చేస్తామని స్పష్టం చేశారు. ఈ సమావేశానికి సంబంధించిన వివరాలను మల్లికార్జున ఖర్గే తన అధికారిక ఎక్స్ ఖాతాలో వెల్లడించారు. తెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ ఘనవిజయం సాధించిందని, రాష్ట్ర నాయకులు, మంత్రులతో కలిసి సమగ్ర సమీక్ష నిర్వహించినట్లు తెలిపారు. ప్రజల ఆశయాలను నెరవేర్చే దిశగా తదుపరి కార్యాచరణపై చర్చించామని, సామాజిక సంక్షేమం, ఆర్థిక సాధికారత, అందరికీ న్యాయం అనే లక్ష్యాలతో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. ప్రతి పౌరుడి ఆకాంక్షలను సాకారం చేస్తూ సమగ్ర తెలంగాణ నిర్మాణానికి కట్టుబడి ఉన్నామని ఆయన స్పష్టం చేశారు. సుమారు 2 గంటలపాటు భేటీ కొనసాగింది. తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించింది. సీఎం, మంత్రులు, నాయకులతో సమగ్ర సమీక్ష నిర్వహించాం. సామాజిక సంక్షేమం, ఆర్థిక సాధికారత, అందరికీ న్యాయం చేయడంతో పాటు ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేందుకు కట్టుబడి ఉన్నాం. ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నాం అని ఖర్గే పేర్కొన్నారు. ఈ సమావేశంలో మేడారం జాతరను ఘనంగా నిర్వహించినందుకు మంత్రి సీతక్కను కాంగ్రెస్ అగ్రనేతలు అభినందించారు. ఆదివాసీల అతిపెద్ద జాతరగా ప్రసిద్ధి చెందిన మేడారం జాతరపై సుమారు పది నిమిషాల పాటు చర్చ జరిగింది. సమావేశంలో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, రాహుల్ గాంధీ.. మేడారం జాతర చరిత్ర, ప్రాశస్త్యం గురించి మంత్రి సీతక్కను వివరాలు అడిగి తెలుసుకున్నారు. సమ్మక్క-సారలమ్మల పోరాట గాథను ఖర్గే, రాహుల్ ఆసక్తిగా విన్నారు. సమ్మక్క ? సారలమ్మల చరిత్రను దేశవ్యాప్తంగా చాటేందుకు సినిమా తీయాలని రాహుల్ గాంధీ సూచించారు. పార్టీ సమావేశంలో మంత్రి సీతక్క, రాహుల్ గాంధీ మధ్య సరదా సంభాషణ జరిగింది. మేడారం జాతరకు ఆహ్వానిస్తే తాము తప్పకుండా హాజరయ్యేవారమని రాహుల్ గాంధీ అన్నారు. 'ఆహ్వానిస్తే తాను కూడా తల్లుల దర్శనానికి వచ్చే వాడిని' అని మల్లికార్జున్ ఖర్గే తెలిపారు. అయితే సమయాభావం వల్ల వ్యక్తిగతంగా ఆహ్వానించలేక పోయినట్లు మంత్రి సీతక్క వివరించారు. వచ్చే జాతరకు తప్పకుండా అధికారిక ఆహ్వానం అందిస్తామని సీతక్క అన్నారు. 'ఆహ్వానం అందితే తప్పకుండా వస్తాము' అని రాహుల్ గాంధీ, ఖర్గే హామీ ఇచ్చారు.

# ఆరు గ్యారెంటీలు సహా హామీలపై స్పష్టత ఇవ్వాలి

(మొదటి పేజీ తరువాయి)

బహిరంగలేఖ రాశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వచ్చి దాదాపు సగం కాలం పూర్తవుతున్నా ,ఇప్పటికీ హామీల్లో 95 శాతం పెండింగ్‌లోనే ఉన్నాయని ఆరోపించారు. ఈ సారైన బ్జడెట్ లో కేటాయింపులు చేయాలని లేనిపక్షంలో తెలంగాణ సమాజం ఇంకా ఓపికపట్టే ప్రసక్తే లేదని గుర్తుచేశారు. ఆయా వర్గాలకు రెండు సంవత్సరాలుగా ఎగ్గొట్టిన హామీలను, కాంగ్రెస్ ఇస్తామని చెప్పిన నిధుల బకాయిలకు ఈ బడ్జెట్లో కేటాయింపులు చేయాలని డిమాండ్ చేశారు. ఆరు గ్యారంటీలకు చట్టబద్ధత తీసుకువస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వం దాని నిలబెట్టుకోవాలన్నారు. ఈసారి కూడా హామీల అమలకు నిధులు కేటాయించకుంటే ప్రజల తరఫున ప్రభుత్వం పైన ఒత్తిడి తీసుకొస్తామని , మోసకారి కాంగ్రెస్‌ను ప్రజలపక్షాన నిలదీస్తామని హెచ్చరించారు. త్వరలోనే రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ ప్రవేశపెడుతున్న ఈ తరుణంలో 2023 అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా మీరిచ్చిన హామీల గురించి తెలంగాణ ప్రజల పక్షాన గుర్తుచేసేందుకే ఈ లేఖ రాస్తున్నానని వెల్లడించారు. తెలంగాణ ప్రజలకు ఆరు గ్యారెంటీలు, 420 హామీల పేరిట మభ్యపెట్టి రెండేళ్లు గడిచినా ఇప్పటికీ అమలుకు నోచుకోని నేపథ్యంలో, కనీసం ఈ సారి బ్జడెట్ లోనైనా అవసరమైన నిధులు కేటాయించాలని కోరుతూ నాలుగు కోట్ల ప్రజల పక్షాన మిమ్మల్ని కోరుతున్నానని అన్నారు. వృద్ధులు, వితంతువులకు అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం పెన్షన్‌ను నాలుగు వేలకు పెంచడానికి ఎన్ని నిధులు కావాలో లెక్కగట్టి ప్రతి పైసాను ఈ సారి బడ్జెట్‌లో కేటాయించాల్సిన బాధ్యత మీపై ఉంది. అలాగే రాష్ట్ర జనాభాలో సగభాగంగా ఉన్న ప్రతి ఒక్క మహిళకు మహాలక్ష్మి కింద నెలకు రూ. 2500లు అందజేస్తామని హామీ ఇచ్చి 25 నెలలు గడిచినా ఇప్పటికీ ఒక్క లబ్దిదారుకు ఒక్క పైసా దక్కలేదు. అందుకే ఈసారి బ్జడెట్ కేటాయింపుల్లో ఈ గ్యారెంటీ అమలుకు అడుగులు పడకపోతే ఆడబిడ్డలు ఊరుకునే ప్రసక్తే లేదనే విషయాన్ని గుర్తుచేస్తున్నాను. అలాగే కేసీఆర్ గారి హయాంలో తెలంగాణను పంజాబ్ నే తలదన్నేలా, దేశానికే ధాన్యాగారంగా తీర్చిదిద్దిన రైతులకు అందిన రైతుబంధును 15 వేలకు పెంచుతామని మాటిచ్చి మోసం చేసినందుకు ముందు క్షమాపణలు చెప్పి, ఆ మొత్తాన్ని బ్జడెట్ లో కేటాయించాలని అన్నదాతల పక్షాన కోరుతున్నాను. అలాగే ఇప్పటికే మూడుసార్లు పెండింగ్‌లో పెట్టిన రైతుబంధు పాత బకాయిలను కూడా చెల్లించాలన్న రైతుల డిమాండ్‌ను మీ ముందు ఉంచుతున్నాను. అలాగే కౌలు రైతులకు, రైతు కూలీలకు కాంగ్రెస్ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం వారి ఖాతాల్లో నిధులు జమ చేయాలని కోరుతున్నాను. కేవలం రైతులు, మహిళలకే కాదు, నిరుద్యోగులకిచ్చిన ప్రతి హామీ కూడా రెండేళ్ల నుంచి పెండింగ్ లోనే ఉంది. తొలి ఏడాదే రెండులక్షల ఉద్యోగాల భర్తీతోపాటు, జాబ్ క్యాలెండర్, నిరుద్యోగ భృతి వంటి హామీల అమలుకు కూడా బ్జడెట్ లో కేటాయింపులు చేయాలని తెలంగాణ యువతీ యువకుల పక్షాన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాను. అలాగే ఉపాధి కోల్పోయి రోడ్డున పడ్డ ఆటో డ్రైవర్లకు ఇస్తానన్న ఆర్థిక సహాయం అందజేయడానికి 2026-2027 బడ్జెట్‌లో తగిన నిధులు కేటాయించాలని కోరుతూ బీఆర్ఎస్ పక్షాన కోరుతున్నాను.ప్రజాపాలన పేరిట మరొక్కసారి ప్రజలను మభ్యపెట్టడానికి, నిట్టనిలువునా మోసగించడానికే సన్నాహాలు చేస్తున్నట్లు కనబడుతోంది. అలాగే పనికిరాని అంశాలను తెరపైకి తెచ్చి ప్రతిసారి అటెన్షన్ డైవర్ట్ చేయాలని మీరు చేస్తున్న కుట్రలు తెలంగాణ సమాజానికి అర్థమైపోయాయన్నారు యువ వికాసం కింద రూ. 5 లక్షల విద్యా భరోసా కార్డు ఇవ్వనే లేదు. విద్యార్థినులకు స్కూటీలు రానేలేదు. ఫీజు రీయింబర్స్‌మెంట్ కూడా వేల కోట్లు బాకీ పేరుకుపోవడంతో విద్యార్థుల భవిష్యత్తు అంధకారంలో పడే ప్రమాదం పొంచి ఉంది అన్నారు.

# మంత్రుల అవినీతి చిట్టా బయటపెడతాం: బండి

**హైదరాబాద్,ఫిబ్రవరి 19 :** మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్, మజ్లిస్ పార్టీల చెంపచెల్లుమని పించామని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. బీఆర్ఎస్ బరితెగించి కాంగ్రెస్‌తో కుమ్మక్కైందని విమర్శించారు. భాజపాను అడ్డుకునేందుకే కాంగ్రెస్, బీఆర్ఎస్, మజ్లిస్ కుమ్మక్కయ్యాయి. మజ్లిస్ కోసమే భాగ్యనగరాన్ని సీఎం రేవంత్‌రెడ్డి మూడు ముక్కలు చేశారు. రూ.2.18 లక్షల కోట్ల పెట్టుబడులు ఎక్కడికి పోయాయి. దిల్లీకి మూటలు పంపేందుకే తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలో ఉంది. ఒక్కో మంత్రి అవినీతి చిట్టా బయటపెడతాం. అవినీతికి సంబంధించిన ఆడియో రికార్డులు మా వద్ద ఉన్నాయి. 2029లో ఏ రాష్ట్రంలోనూ కాంగ్రెస్ అధికారంలో ఉండదని బండి సంజయ్ అన్నారు.

# ప్రజాతీర్పును కాలరాస్తున్న కాంగ్రెస్

(మొదటి పేజీ తరువాయి)

బాల్క సుమన్, కోవ లక్ష్మిలను లోపలికి పంపించకుండా కేవలం కాంగ్రెస్ మంత్రిని ఎలా పంపిస్తారని ప్రశ్నించినందుకు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్ నాయకులపై దాడి చేశారని పేర్కొన్నారు. బీఆర్ఎస్ నాయకులే దాడులు చేశారంటూ పోలీసులు అక్రమ కేసులు నమోదు చేసి బాల్క సుమన్‌ను అరెస్టు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. క్యాతన్‌పల్లి, జనగామ, ఇబ్రహీంపట్నం, ఆమనగల్ లో బీఆర్ఎస్ నాయకులను, కౌన్సిలర్లను పోలీసు బలగాలతో భయభ్రాంతులకు గురిచేశారని ఆరోపించారు. జనగామలో ఓటింగ్ కోసం బీఆర్ఎస్ కౌన్సిలర్ చేతి పైకెత్తితే, వెనుక నుంచి కాంగ్రెస్ కౌన్సిలర్లు చేతులు పట్టి లాగి బెదిరించే ప్రయత్నం చేశారని, అందులో దళిత మహిళ చేయి పట్టుకొని అసభ్యంగా ప్రవర్తించడం దుర్మార్గమని పేర్కొన్నారు. ఇబ్రహీంపట్నంలో తమ పార్టీకి స్పష్టమైన మెజార్టీ ఉన్నా ఎన్నికను అడ్డుకునే ప్రయత్నం చేశారని, అన్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు మెజారిటీ ఉన్నా గాని తాము అరాచకానికి పాల్పడలేదని వెల్లడించారు. బాల్క సుమన్‌ను వెంటనే విడుదల చేయాలని హరీష్‌రావు డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ఖూనీ అవుతోందని మాజీ మంత్రి హరీశ్ రావు అన్నారు. బలం లేని చోట కాంగ్రెస్ ఎలా గెలుస్తుందో సీఎం రేవంత్ రెడ్డి చెప్పాలని డిమాండ్ చేశారు.మంత్రి వివేక్ వెంకటస్వామి తీరు జుగుప్సాకరంగా ఉందని హరీశ్ విమర్శించారు. పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పోస్టింగ్‌ల కోసం బీఆర్ఎస్ నేతలను వేధిస్తే ఊరుకునేది లేదని.. బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చాక తగిన మూల్యం చెల్లించుకుంటారని పోలీసులను మాజీ మంత్రి హెచ్చరించారు.

# వచ్చే మేలో పార్టీని ప్రకటిస్తా...

**హైదరాబాద్,ఫిబ్రవరి 19 :** తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తన కొత్త రాజకీయ పార్టీ ప్రకటనకు ముహూర్తం ఖరారు చేశారు. మే నెల మొదటి వారంలో మంచి రోజు చూసుకుని పార్టీని అధికారికంగా ప్రకటిస్తామని ఆమె వెల్లడించారు. పార్టీ పేరులో 'తెలంగాణ' అనే పదం తప్పనిసరిగా ఉంటుందని కవిత స్పష్టం చేశారు. ఎన్నికల్లో ఎక్కడి నుంచైనా పోటీ చేయవచ్చని అన్నారు. వచ్చే ఎన్నికల్లో తన మొదటి ఛాయిస్ సిద్దిపేట అని, రెండో ఛాయిస్ బోధన్ అని పేర్కొన్నారు. భవిష్యత్తులో తెలంగాణలో బీజేపీ ఉండదని, ప్రధాన ప్రతిపక్షంగా తామే అవుతామని కవిత ధీమా వ్యక్తం చేశారు. వచ్చే ఎన్నికల్లో అధికారంలోకి తామే వస్తామని, ప్రజల సమస్యలపై పోరాటం చేస్తామని చెప్పారు. ఎంపీటీసీ, జడ్పీటీసీలతో పాటు జీహెచ్ఎంసీ ఎన్నికల్లో కూడా పోటీ చేస్తామని ప్రకటించారు. కాంగ్రెస్ ప్రభుత్వం బీఆర్ఎస్ దారిలోనే వెళ్తోందని, కొత్త తరహా రాజకీయం చేయడం లేదని విమర్శించారు. తన పార్టీ వ్యక్తుల మీద కాకుండా వ్యవస్థల మీద నడవాలన్నారు. ప్రాంతీయ పార్టీలు లీడర్ సెంట్రిక్‌గా ఉంటాయని.. కానీ వ్యవస్థ నిర్మాణం జరగాలని,సైద్ధాంతిక పునాది ఉండాలని అన్నారు. మహిళలను అవమానించవద్దన్నారు కవిత. వైఎస్ షర్మిలా రెడ్డి నేడు ఏపీలో ఒక జాతీయ పార్టీకి అధ్యక్షురాలిగా ఉన్నారని.. కానీ, షర్మిల తెలంగాణలో పార్టీ పెట్టడం ప్రజలకు నచ్చలేదని తెలిపారు. చిరంజీవి పార్టీ పెట్టి మూసివేయలేదా అని ప్రశ్నించారు. 'నా లైన్‌లో నేను వెళ్తున్నా.. నా ప్రయత్నం నాది' అని అన్నారు. తెలంగాణ వాదమే తమ పార్టీ మొదటి లైన్ అని తేల్చిచెప్పారు. ఎన్టీఆర్ పార్టీ పెట్టినప్పుడు కింది స్థాయి నుంచి వచ్చినవారు కేంద్ర మంత్రులు అయ్యారని చెప్పుకొచ్చారు. కొత్త తరానికి తాను పెట్టబోయే పార్టీలో అవకాశాలు ఉంటాయని కవిత పేర్కొన్నారు.

# ఉచిత పథకాలపై మరోమారు సుప్రీం సీరియస్

(మొదటి పేజీ తరువాయి)

ఉచిత పథకాల వల్ల దేశ ఆర్థికాభివృద్ధి కుంటుపడుతుందని కోర్టు హెచ్చరించింది. తమిళనాడులో ఉచిత విద్యుత్ సరఫరా, ఆర్థిక స్థితిగతులపై విచారణ చేపట్టిన కోర్టు, విద్యుత్ పంపిణీ సంస్థకు నిధులు ఎక్కడి నుండి వస్తున్నాయో వివరించాలని ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేసింది. దీనిపై పూర్తి వివరాలతో అఫిడవిట్ దాఖలు చేయాలని కోరింది. పేదలకు విద్య, కనీస అవసరాలు కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని కోర్టు అంగీకరించింది. అయితే, పెద్ద పెద్ద భూస్వాములకు కూడా ఉచిత విద్యుత్ అందించడంపై అభ్యంతరం వ్యక్తం చేసింది. 'సౌకర్యం కావాలనుకున్నప్పుడు డబ్బులు చెల్లించాలి కదా! పెద్ద భూస్వాములు ఉచితం అని అనవసరంగా లైట్లు, మెషీన్లు వాడుతున్నారు' అని జస్టిస్ సూర్యకాంత్ వ్యాఖ్యానించారు. ఎన్నికలకు ముందే ఉచిత పథకాలను ప్రకటించే సంస్కృతిపై కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది.

# కృత్రిమ మేధ ఆవిష్కరణలకు వేదికగా తెలంగాణ

(మొదటి పేజీ తరువాయి)

మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు. ప్రతిష్టాత్మక 'ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమిట్-2026' లో భాగంగా దేశ రాజధానిలో అమెరికా- ఇండియా వాణిజ్య మండలి ప్రతినిధులతో జరిగిన రౌండ్ టేబుల్ సదస్సులో ఆయన కీలకోపన్యాసం చేసారు.ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు, అత్యున్నత టెక్నాలిజి ఎకోసిస్టం రాష్ట్రంలో నూతన అవకాశాలను సృష్టించిందని శ్రీధర్ బాబు తెలిపారు.

# కర్రెగుట్టల్లో భారీ ఎన్‌కౌంటర్

(మొదటి పేజీ తరువాయి)

కర్రెగుట్టల అటవీ ప్రాంతంలో భద్రతా బలగాలు కూంబింగ్ చేపట్టాయి. కర్రెగుట్టల్లో తలదాచుకున్న మావోయిస్టులు.. ఈ విషయాన్ని గమనించి భద్రతా బలగాలపైకి కాల్పులు జరిపారు. వెంటనే భద్రతా బలగాలు సైతం ఎదురుకాల్పులకు దిగాయి. ఇరువైపులా నుంచీ హోరాహోరీగా కాల్పులు జరిగాయి. కొద్దిసేపటి తర్వాత మావోయిస్టుల వైపు నుంచి కాల్పులు ఆగిపోయాయి. ఆ ప్రాంతంలో ఐదుగురు మావోయిస్టుల మృతదేహాలను భద్రతా బలగాలు గుర్తించాయి. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని భద్రతా బలగాలు వెల్లడించాయి. మృతుల్లో అగ్రనేతలు ఉండవచ్చని భద్రతా దళాలు భావిస్తున్నాయి. మధ్యప్రదేశ్ నుంచి కర్రెగుట్టల్లోకి మావోలు ప్రవేశించారంటూ నిఘా వర్గాలకు సమాచారం అందింది. ఈ నేపథ్యంలో నిఘా వర్గాల సమాచారం మేరకు భద్రతా బలగాలు.. ఈ ప్రాంతంలో కూంబింగ్ చేపట్టాయి. మరోవైపు దేశంలో మావోయిస్టులను నిర్మూలించేందుకు కేంద్రం చేపట్టిన ఆపరేషన్ కగార్ గడువు మరికొన్ని రోజుల్లో ముగియనుంది. ఈ నేపథ్యంలో ఆ లక్ష్యం దిశగా కేంద్రం అడుగులు వేస్తోంది. ఇప్పటికే వందలాది మంది మావోయిస్టులు మృతిచెందగా.. వేలాది మంది వివిధ రాష్ట్రాల ప్రభుత్వాల ఎదుట లొంగిపోయారు. పలువురు మావోలను ప్రభుత్వం ఇప్పటికే అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే.ప్రస్తుతం తెలంగాణకు చెందిన 15మంది మావోయిస్టులు అజ్ఞాతంలో ఉన్నారు. ఆ జాబితాలో రాజిరెడ్డి అలియాస్ సంగ్రామ్, మావోయిస్టు కీలక నేత ముప్పాళ్ల లక్ష్మణరావు అలియాస్ గణపతి, పుసునూరి నరహరి అలియాస్ సంతోష్, ముప్పిడి సాంబయ్య, వార్త శేఖర్, జోడే రత్నభాయి, బడే చొక్కారావుల కోసం భద్రతా బలగాలు జల్లెడ పడుతున్నాయి. ఇక ఈ రెండేళ్లలో 588 మంది మావోయిస్టులు తెలంగాణ పోలీసుల ముందు లొంగిపోయినట్లు గణాంకాలు వెల్లడిస్తున్నాయి.

# ఎప్రిల్ నుంచి పలు రాష్ట్రాల్లో ఎన్నికల సవరణ

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 19:**దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో ఓటర్ల జాబితా సవరణ పక్రియపై కేంద్ర ఎన్నికల సంఘం కీలక ఆదేశాలు జారీ చేసింది. ఏప్రిల్ నుంచి దేశంలోని వివిధ రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో ఓటర్ల జాబితాను పక్కాగా రూపొందించేందుకు కేంద్ర ఎన్నికల సంఘం సన్నద్ధమవుతోంది. ఈ మేరకు పలు రాష్ట్రాలప్రధాన ఎన్నికల అధికారులకు అత్యవసరంగా లేఖలు రాసింది. ఏప్రిల్ నుంచి ఆయా రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమం ప్రారంభం కానుంది. ఈ పక్రియ ద్వారా ఓటర్ల జాబితాలో మార్పులు, చేర్పులు, కొత్త ఓటర్ల నమోదును అత్యంత పారదర్శకంగా నిర్వహించనున్నారు. కేంద్ర ఎన్నికల సంఘం మొత్తం 20కి పైగా రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతా లకు ఈ ఆదేశాలు జారీ చేసింది. వాటిలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, ఢిల్లీ, పంజాబ్, హర్యానా, హిమాచల్‌ప్రదేశ్, ఉత్తరాఖండ్, జమ్మూ / కాశ్మీర్, లడఖ్, కర్ణాటక, ఒడిశా, జార్ఖండ్, సిక్కిం, మణిపూర్, మేఘాలయ, మిజోరాం, నాగాలాండ్, త్రిపుర, మహారాష్ట్ర, దాద్రా నగర్ హవేలీ, డామన్ డయ్యూ ఉన్నాయి. సర్ కార్యక్రమానికి సంబంధించి సన్నాహక పనులను వీలైనంత త్వరగా పూర్తి చేయాలని కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశించింది. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడమే లక్ష్యంగా ఆయా రాష్ట్రాల అధికారులు చర్యలు చేపట్టాలని సూచించింది. 28 రాష్ట్రాలు, 8 కేంద్ర పాలిత ప్రాంతాల్లో అధికారులు వీలైనంత త్వరగా సన్నాహకాలను పూర్తి చేసి, ఏప్రిల్ 2026 నుంచి ప్రారంభమయ్యే సజావుగా జరిగేలా చూడాలని కేంద్ర ఎన్నికల సంఘం దిశానిర్దేశం చేసింది.

# మన ఆలోచనలకు అందనంతగా ఎఐ

(మొదటి పేజీ తరువాయి)

భారత్‌లోనే ఉందని, కొత్త సాంకేతికతను అందిపుచ్చుకుంటోందని చెప్పారు. కృత్రిమ మేధను ఉపయోగించుకోవడంలో దేశ యువత ఆసక్తి కనబరుస్తోందని తెలిపారు. భారత్‌లో ఏఐ పురోభివృద్ధి ఒక చరిత్రగా నిలుస్తుందన్నారు. కృత్రిమ మేధకు పరివర్తన శక్తి ఉందని ప్రధాని చెప్పారు. దాన్ని దుర్వినియోగం చేస్తే విధ్వంసానికి దారితీస్తుందని, అదే సద్వినియోగం చేసుకుంటే పరిష్కారాలు చూపుతుందని అన్నారు. మనుషులు, సాంకేతికత కలిసి అభివృద్ధి పయనం సాగించే శకంలో మనం ఉన్నామని తెలిపారు. భవిష్యత్తులో ఏఐ ఏం చేయగలదో కాదు.. ప్రస్తుతం కృత్రిమ మేధను ఉపయోగించి మనం ఏం చేయగలమనేదే అసలు ప్రశ్న అని అన్నారు. ప్రజా సంక్షేమం, శ్రేయస్సే ఏఐకి మన బెంచ్‌మార్క్‌లు అని, మానవ కేంద్రీకృత ఏఐ నిర్మాణం మన లక్ష్యం అవ్వాలని ప్రధాని అన్నారు. కృత్రిమ మేధ మనలను శాసించకూడదని, మనమే ఏఐని శాసించాలని మోదీ చెప్పారు. కృత్రిమ మేధ వినియోగంలో 'మానవ్ విజన్' ఉండాలని ప్రధాని మోదీ ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ విజన్ అర్థం, ఫ్రేమ్‌వర్క్ అని ఆయన వివరించారు.

# ఉప్పాడతీర ప్రాంత అభివృద్ధి లక్ష్యం

**అమరావతి :** ఉప్పాడ తీర ప్రాంత మత్స్యకార సోదరుల సర్వతోముఖాభివృద్ధి లక్ష్యంగా సమగ్ర ప్రణాళికను రూపొందించినట్లు ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తెలిపారు. అన్ని శాఖల సమన్వయంతో ఈ ప్రణాళికలకు రూపొందించినట్లు చెప్పారు. 'గతేడాది అక్టోబర్ 9వ తేదీన కాకినాడ కలెక్టరేట్‌లో మత్స్యకారులు ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చిన ప్రతి సమస్యకు పరిష్కార మార్గాలు అన్వేషించాం. తీర కాలుష్య నివారణ, కోత నివారణ, మత్స్య సంపద వృద్ధి, అధునాతన పద్ధతుల్లో వేట, మార్కెటింగ్ సదుపాయాలు, ప్రకృతి వైపరీత్యాల నుంచి రక్షణ, ఇలా మత్స్యకారుల జీవితాలకు భద్రత, భరోసా కల్పించేందుకు అవసరమైన ప్రతి అంశాన్ని పరిగణనలోకి తీసుకుని ఈ ప్రణాళికలో పొందుపర్చాం.వివిధ శాఖల ఉన్నతాధికారులు, మెరైన్ ఫిషరీస్ నిపుణులు, జిల్లా అధి కారుల సహకారంతో రూపొందించిన ఈ ప్రణాళికను త్వరలో పిఠాపురం పర్యటనలో ప్రకటిం చేందుకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. నిర్దిష్ట లక్ష్యంతో రూపొందించిన ప్రణాళిక - ఉప్పాడ తీర ప్రాంత మత్స్యకారుల జీవితాల్లో సరికొత్త వెలుగులు నింపాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నానని పవన్ అన్నారు.

# 26 నుంచి తెలంగాణ బడ్జెట్ సమావేశాలు

(మొదటి పేజీ తరువాయి)

ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ప్రసంగించనున్నారు. మరుసటి రోజు గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ జరుగనుంది. ఫిబ్రవరి 28న అసెంబ్లీలో 2026 -27 ఆర్థిక సంవత్సరానికి గాను బడ్జెట్‌ను ప్రభుత్వం ప్రవేశపెట్టనుంది. సారి సభను 10 నుంచి 15 రోజులపాటు నిర్వహించాలని ప్రభుత్వం యోచిస్తున్నట్లు తెలుస్తోంది. బడ్జెట్ రూప కల్ప నపై సర్కార్ కసరత్తు ముమ్మరం చేసింది. ఇప్పటికే ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క నేతృత్వంలో శాఖల వారీగా ప్రీ బ్జడెట్ సమావేశాలను పూర్తి చేశారు. అన్ని శాఖల మంత్రులు, అధికారులతో మంత్రి భట్టి విక్రమార్క సమీక్షలు నిర్వహించారు. ఈసారి బ్జడెట్‌లో సంక్షేమం, అభివృద్ధికి పెద్దపీట వేయనున్నట్లు తెలుస్తోంది. రైతు సంక్షేమం, మహాలక్ష్మి, ఇందిరమ్మ ఇళ్లు, గృహజ్యోతి వంటి ఆరు గ్యారంటీల అమలుకు భారీగా నిధులు కేటాయించే అవకాశం ఉంది. కొత్త సంక్షేమ పథకాలు, నీటిపారుదల, మౌలిక సదుపాయాలు, పట్టణాభివృద్ధి వంటి అంశాలపైనా ప్రభు త్వం దృష్టి సారించనుంది. ఈసారి అసెంబ్లీ సమావేశాల్లో పెన్షన్ల విషయంలో కీలక నిర్ణయాన్ని ప్రకటించే అవకాశం ఉందని సమాచారం. ఇక, 23న సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన కేబినెట్ సమావేశం జరుగనుంది. ఈ కేబినెట్‌లో బ్జడెట్ సమావేశాలపై తుది నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది.

# జస్ట్ రూ. 400కే గోవా టూర్.. సికింద్రాబాద్ నుంచి.. బీచ్ లో ఫుల్ ఎంజాయ్..



**గోవా :** అంటేనే మంచి కిక్ ఇచ్చే టూర్. గోవా టూర్ అంటే యువతకు మాత్రమే కాదు.. ఇప్పుడు న్యూలీ మ్యారీడ్ కపుల్స్, ఫ్యామిలీస్ కూడా గోవాకు వెళ్లి ఎంజాయ్ చేస్తున్నారు. తెలుగు రాష్ట్రాలకు దగ్గర్లోనే గోవా ఉండటంతో ఏటా వందలాది మంది ఇక్కడికి వెళ్తుంటారు. ఇక వేసవి సెలవుల్లో అయితే ఫ్రెండ్స్ తో కలిసి అలా గోవాను చుట్టేయడం ఆనవాయితీగా మారిపోయింది. గోవా.. భారత్ లోని అందమైన చిన్న రాష్ట్రాల్లో ఒకటిగా ఉంది.గోవాలోని బీచ్ లు, చారిత్రక ప్రదేశాలు, పురాతన కోటలు, ప్రకృతి రమణీయమైన ప్రదేశాలు పర్యటకులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. గోవా చాలా వరకు బీచ్ లతోనే నిండిపోయి ఉంటుంది. బాగా బీచ్, కలంగుట్ బీచ్, అంజునా బీచ్, పలోలెం బీచ్, వగేటర్ బీచ్.. ఇలా అనేక సుందరమైన బీచ్ లు వేసవిలో పర్యటకులతో నిండిపోతాయి.బీచ్ లతో పాటు గోవాలో ఇమ్మాక్యులేట్ కాన్సెప్షన్ చర్చి చాలా ఫేమస్. పంజిమ్ లోని ఈ చర్చి 17వ శతాబ్దానికి చెందినదిగా చెబుతారు. ఈ ఆలయం గోవాలోని పురాతన మత దేవాలయాలలో ఒకటిగా ఉంది. గోవాకు వచ్చే వాళ్లకు ఇదొక ప్రత్యేక పర్యాటక ఆకర్షణగా ఉంటోంది. ఇక పంజిమ్ కు దాదాపు 21 కి. మీ దూరంలో ఉన్న అంజునా మార్కెట్ లో 50 ఏళ్ల నాటి దుకాణాలు ఉన్నాయి. ఇక్కడ పర్యటకులు బట్టలు, నగలతో పాటు అనేక ఇతర వస్తువులను తక్కువ ధరకే కొనుగోలు చేయవచ్చు. అలాగే బాసిలికా ఆఫ్ బోమ్ జీసస్.. 1594లో నిర్మించిన ఈ చారిత్రాత్మక గోవా దేవాలయం యునెస్కో ప్రపంచ వారసత్వ ప్రదేశంగా ప్రసిద్ధి చెందింది. ఏటా నవంబర్, డిసెంబర్ లలో దీన్ని చూడటానికి పెద్ద సంఖ్యలో పర్యాటకులు వస్తుంటారు. అలాగే దూద్ సాగర్ జలపాతం.. గోవాలోని ప్రసిద్ధ దూద్ సాగర్ జలపాతం వర్షాకాలంలో అద్భుతంగా ఉంటుంది.

# ఉచిత ప్రయాణంలో కీలక మార్పు, ఆధార్ తో కాదు- ఇక నుంచి ఇవి తప్పనిసరి



**హైదరాబాద్ :** ఉచిత బస్సు ప్రయాణం పైన ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. తెలంగాణలో ఉచిత బస్సు ప్రయాణం పథకానికి ఆదరణ పెరుగుతోంది. పెద్ద సంఖ్యలో మహిళలు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకుంటున్నారు. ఇప్పటి వరకు ప్రయాణ సమయంలో ఆధార్ కార్డును ఎక్కువ మంది గుర్తింపు కార్డుగా వినియోగిస్తున్నారు. కాగా, ఇప్పుడు ప్రయాణీకులకు ఇక నుంచి ఆధార్ తో అవసరం లేకుండా కొత్త విధానం అమల్లోకి తెచ్చేందుకు కసరత్తు జరుగుతోంది. దీని ద్వారా టికెట్.. ఆధార్ లేకుండా ఈ కొత్త నిర్ణయం మేరకు ఉచిత ప్రయాణం కొనసాగించే వెసులుబాటు మహిళా ప్రయాణీకులకు దక్కన ుంది. తెలంగాణలో ఉచిత బస్సు ప్రయాణ పథకం అమలు ప్రభు త్వం ప్రతిష్ఠాత్మకంగా భావిస్తోంది. నిరంతరం సమీక్ష చేస్తోంది. పథకాన్ని మరింత విస్తరించేలా కార్యాచరణ అమలు చేస్తోంది. ఇప్పటి వరకు మహిళలు ఆధార్ కార్డు చూపించిన తర్వాత కండక్టర్ నుంచి జీరో టికెట్ తీసుకుని ఆర్టీసీ బస్సుల్లో ఫ్రీగా ప్రయాణించవచ్చు. అయితే కొంతమంది మహిళల ఆధార్ కార్డుల్లో పాత ఫొటోలు ఉండటంతో కండక్టర్లు అలాంటి వారిని నిర్ధారించుకోవడం కష్టంగా మారింది. దీంతో, ఉచిత ప్రయాణం చేసే మహిళలకు స్మార్ట్ కార్డులు పంపిణీ చేయాలని నిర్ణయ ుంచింది. జూన్ 2వ తేదీ నుంచి ఈ కార్డుల జారీ ప్రక్రియ ప్రార ుభం కానుంది. మూడు రకాల స్మార్ట్ కార్డులను ప్రవేశ పెడు తున్నారు. ఈ స్మార్ట్? కార్డులను ఒక జిల్లాలోని మండలంలో పైలట్ ప్రాజెక్టుగా చేయాలని నిర్ణయించారు. తొలి దశ ప్రాజెక్టుగా దాదాపు 5 లక్షల మందికి స్మార్ట్ కార్డులు ఇవ్వను న్నట్లు సమాచారం. దీని తయారీకి సుమారుగా రూ.75 కోట్లు వ్యయం అవుతుందని అంచనా.జూన్ 2 నుంచి స్మార్ట్ కార్డుల పంపిణీఈ స్మార్ట్ కార్డు జారీలో ప్రతి ప్రయాణికురాలికి 16 అంకెల యూఐడీ నంబర్ ఇస్తారు. ఆ కార్డు ముందు సైడ్ఎడమ వైపు లబ్ధిదారు పేరు, గ్రామం, మండలం, జిల్లా తదితర వివరాలు ఉంటాయి. కుడివైపు ఫొటో ఉంటుంది. వెనక భాగంలో ఉచిత బస్సు పథకానికి సంబంధించిన నియమ నిబంధనలు పొందుపరిచారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 1.5 కోట్ల మందికి ఈ స్మార్ట్కార్డులు జారీ అవనున్నాయి. ఇందుకోసం సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్తో కీలక ఒప్పందం చేసుకుంది. ఈ సంస్థ సహకారంతో ప్రతీ మహిళకు ప్రత్యేక కార్డులు పంపిణీ చేయనున్నారు. ప్రభుత్వం తీసుకొచ్చే ఈ స్మార్ట్ కార్డు చూపించి మహిళలు ఇకపై ఆర్టీసీ బస్సుల్లో ప్రయణం చేసే విధంగా నిర్ణయం తీసుకున్నారు. ప్రస్తుతం బెంగళూరు, ముంబయి, లక్నో నగరాల్లోని బస్సుల్లో స్మార్ట్కార్డు విధానాల్లో ఎలాంటి ఫీచర్లు చేస్తున్నారు.

# లవర్ దూరం పెట్టిందని సుత్తితో తల పగలగొట్టాడు



**నూతనకల్ :సూర్యాపేట:** ప్రేమించిన యువతి తనను దూరం పెట్టిందనే కక్షతో ఒక యువకుడు రాక్షసుడిలా మారాడు. ఎనిమిదేళ్ల బంధాన్ని మర్చిపోయి, ప్రాణం కంటే మిన్నగా ప్రేమించాల్సిన అమ్మాయిని సుత్తితో బాది చంపేందుకు ప్రయత్నించాడు. రక్తపు మడుగులో కొట్టుమిట్టాడుతున్న యువతిని చూసి స్థానికులు విస్తుపోయిన ఈ ఘ టన సూర్యాపేట జిల్లాలో పెను సంచలనంగా మారింది.వివరాల్లోకి వెళ్తే.. నూతనకల్ మండలం లింగంపల్లికి చెందిన బోండ్ల మహేష్, అలుగునూరుకు చెందిన స్పందన గత ఎనిమిదేళ్లుగా ప్రేమించుకుంటున్నారు. అయితే వీరి ప్రేమ వ్యవహారం అమ్మాయి ఇంట్లో పెను వివాదానికి దారితీసింది. స్పందన కుటుంబ సభ్యులు ఈ బంధాన్ని అంగీకరిం చకపో వడంతో, ఇటీవలే పెద్దల సమక్షంలో పంచాయతీ జరిగింది. ఎవరి దారి వారు చూసుకోవాలని, ఒకరినొకరు కలుసుకోకూడదని ఒప్పందం చేసుకున్నారు. పెద్దల మాటకు గౌరవం ఇచ్చి స్పందన.. మహేష్ను దూరం పెట్టింది.ఒంటరిగా దొరికిందని సుత్తితో దాడిపెద్దల ఒప్పందం ప్రకారం స్పందన తనను దూరం పెట్టడాన్ని మహేష్ జీర్ణించు కోలేక పోయాడు. ఆమె తనకే దక్కాలి, లేదంటే ఈ లోకంలోనే ఉండకూడదని క్రూరమైన నిర్ణయం తీసుకున్నాడు. స్పందన తన సోదరితో కలిసి ఇంట్లో ఒంటరిగా ఉన్న సమయం చూసి మహేష్ లోప లికి చొరబడ్డాడు. కళ్లెదుట కనిపిస్తున్న తన మాజీ ప్రేయసిపై కనికరం లేకుండా వెంట తెచ్చు కున్న సుత్తితో తలపై, శరీర భాగాలపై విచక్షణారహితంగా దాడి చేశాడు. దెబ్బల తీవ్రతకు స్పందన అరుపులు వేస్తూ రక్తపు మడుగులో అక్కడికక్కడే కుప్పకూలింది.స్తంభానికి కట్టేసి దేహశుద్ధి స్పందన ఆర్తనాదాలు విన్న స్థానికులు వెంటనే స్పందించి ఇంటి వైపు పరుగు తీశారు. అప్పటికే అక్కడి నుండి పరారవుతున్న మహేష్ను వెంబ డించి పట్టుకున్నారు. ఆగ్రహంతో ఊగిపోయిన ప్రజలు అతడిని స్తంభానికి కట్టేసి దేహశుద్ధి చేశారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘట నా స్థలానికి చేరుకుని నిందితుడిని అదు పులోకి తీసుకున్నారు. తీవ్రంగా గాయపడిన స్పందనను వెంటనే చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆమె పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. పెచ్చరిల్లుతున్న ప్రేమోన్మాదంప్రేమ అంటే ఒకరిని ఒకరు గౌరవించుకోవడమని మర్చిపోయి, తన మాట వినలేదని ప్రాణాలు తీసే వరకు వెళ్తున్న ఇలాంటి ఉన్మాదుల చర్యలు సమాజాన్ని కలవరపెడుతున్నాయి. వనస్థలీపురం ఘటన మరువక ముందే సూర్యాపేటలో ఇలాంటి ఘోరం వెలుగు చూడటం చర్చనీయాంశంగా మారింది.

# తెలంగాణా రైతులకు సర్కార్ తీపి కబురు.. ఆ డబ్బులు జమ



**హైదరాబాద్ :** తెలంగాణ రైతులకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. తెలంగాణ రాష్ట్రంలోని రైతుల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలను చేపడుతున్న రేవంత్ సర్కార్ తాజాగా పెండింగ్లో ఉన్న సన్న వడ్ల బోనస్ మొత్తాలను విడుదల చేసి వారి ఖాతాలలో జమ చేసింది. ఖరీఫ్ దానం కొనుగోలు ముగిశాయని, రైతులకు మద్దతు ధరతో పాటు బోనస్ కూడా చెల్లించామని ప్రభుత్వం తాజాగా వెల్లడించింది.సన్నబియ్యం సాగు చేసిన రైతులకు బోనస్2025- 2026 వానకాలం సీజన్లో 2.17లక్షల మంది అన్నదాతలు సన్న బియ్యం వరి సాగు చేశారు. ఖాతాలలో 514. 36 కోట్ల రూపాయలను తెలంగాణ ప్రభుత్వం జమ చేసింది. ఈ మేరకు తెలంగాణ ప్రభుత్వం ప్రకటన విడుదల చేసింది. గ్రేడ్ ఏ సన్నరకం ధాన్యానికి కేంద్ర ప్రభుత్వంకు క్వింటాలుకు 2389 రూపాయల కనీస మద్దతు ధర చెల్లిస్తూ ఉండగా, రాష్ట్ర ప్రభుత్వం అదనంగా 500 రూపాయల బోనస్ అందించింది.దీంతో రైతుల ఖాతాలకు క్వింటాలుకు మొత్తం 2,889 రూపాయలు జమయ్యాయి. తమ ఖాతాలను ఈ మేరకు చెక్ చేసుకోవాలని వ్యవసాయ శాఖ అధికారులు సూచిస్తున్నారు. ప్రస్తుత ఖరీఫ్ సీజన్లో రాష్ట్రవ్యాప్తంగా 7.49 లక్షల మంది రైతులు సన్న వడ్లను విక్రయించారు. అయితే సోమవారం నాటికి 99.25 శాతం మందికి 1939. 58 కోట్లు బోనస్ గా అందినట్టు ప్రభుత్వం వెల్లడించింది.త్వరలో ఆ డబ్బులు కూడా విడుదలమిగిలిన 14.62 కోట్ల రూపాయలు త్వరలో విడుదల చేయనున్నట్టు అధికారులు చెబుతున్నారు. 2025-26 ఖరీఫ్ సీజన్ లో తెలంగాణా పౌర సరఫరాల సంస్థ మొత్తం 71.86 లక్షల టన్నుల ధాన్యాన్ని రైతుల నుంచి సేకరించింది. ఇందులో సన్న రకం వడ్లు 39.08 లక్షల టన్నులు కాగా, ధాన్యం 32.78 లక్షల టన్నులు. ఈ సీజన్లో సాగు విస్తీర్ణం పెరగడంతో కొనుగోలు కేంద్రాలకు కూడా భారీగా సన్నరకం ధాన్యం వచ్చింది.

# ఆ కేసు ఆ గర్భిణీ ప్రాణం తీసిందా మహిళల వెన్నులో వణుకు



**హైదరాబాద్ :** మహిళల కోసం తీసుకువచ్చిన చట్టాలు ఒక్కోసారి మహిళల ప్రాణాలని హరిస్తు న్నాయి అన్న సంఘటన తాజాగా వనస్థ లిపురం గర్భిణీ హత్య కేసులో నిజమైంది. భర్త అత్తింటి వేధింపుల పైన, వారిపైన కేసు పెట్టేలా, కఠిన చట్టాలను తీసుకువచ్చిన క్రమంలో మహిళలు వేధింపులకు గురిచేసిన వారిపైన పెడుతున్న కేసులు, వారి ప్రాణాలు మీకే తీసుకువస్తున్న సంఘ టనలు అనేకం వెలుగుచూస్తున్నాయి.
గృహ హింస చట్టంలో కేసు పెడితే ప్రాణాలకే ప్రమాదంగా పరిస్థితిడొమెస్టిక్ వయలెన్స్ కింద కేసులు పెట్టి తమ జీవితాలతో మహిళలు ఆడుకుంటున్నారు అన్న అభిప్రాయం చాలామంది పురుషులలో వ్యక్తమవుతుంది. ఈ చట్టాన్ని మిస్ యూస్ చేస్తున్నారు అన్న భావన కూడా వ్యక్తీకరిస్తున్నారు. తమ జీవితాన్ని నాశనం చేసి వారు మాత్రం సుఖంగా జీవిస్తున్నారని మహిళలపైన కక్షసాధింపు చర్యలకు దిగుతున్నారు. మహిళల రక్షణ కోసం తీసుకువచ్చిన చట్టం కొన్ని సందర్భాలలో మహిళల ప్రాణాలమీదకే తీసుకువస్తున్న పరిస్థితులతో దీనిపైన సభ్యసమాజం ఆలోచనలో పడింది.మహిళల వెన్నులో వణుకు పుట్టిస్తున్న ఘటనతాజాగా వనస్థలిపురం గర్భిణీ మహిళ హత్య కేసులో కూడా ఇదే జరిగింది. గృహహింస చట్టం కింద కేసుపెట్టి తన జీవితం నాశనం చేసిందన్న కక్షతో భర్త ఆమెను అత్యంత దారుణంగా హతమార్చిన సంఘటన ఇప్పుడు మహిళల వెన్నులో వణుకు పుట్టిస్తోంది. భర్త అత్తమామల వేధింపులపైన పోలీస్ స్టేషన్లకు వెళ్లి కేసులు పెడుతున్న మహిళలు, తమ సమస్యకు పోలీస్ స్టేషన్ల ద్వారా పరిష్కారాన్ని వెతుక్కోవడానికి భయపడే పరిస్థితి ఇటువంటి ఘటనలతో కనిపిస్తుంది.మహిళల రక్షణ ప్రశ్నార్థకంగాఒకప్పుడు మహిళలకు సంబంధించిన కఠిన చట్టాలు లేనప్పుడు మహిళలు వేధింపులకు గురయ్యారు అన్న చర్చ ప్రధానంగా జరిగింది. కఠిన చట్టాలను తీసుకువచ్చిన తర్వాత కూడా మహిళలు అనేక కేసులలో వేధింపులకు గురవుతూనే, ప్రాణాలను కోల్పోతున్న సందర్భాలు మహిళా రక్షణను ప్రశ్నిస్తున్నాయి. అయితే ఈ చట్టాల కారణంగా పెడుతున్న కేసులు పురుషుల భవిష్యత్తు పైన కూడా ప్రభావం చూపిస్తున్న క్రమంలో పురుషులలో ఈ నేరపూరిత ఆలోచనలు వస్తున్నాయి అన్న అభిప్రాయం కూడా వ్యక్తమవు

# సీఎం మెప్పు పొందడానికి ఎంపీ చామల ప్రయత్నం చేస్తున్నాడు : క్యామ మల్లేశ్



**హైదరాబాద్ :** సీఎం మెప్పు పొందడానికి భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ప్రయత్నం చేస్తున్నారు. అధికారంలో చేతిలో ఉందని ఎలా పడితే అలా ప్రవర్తించవద్దు అని బీఆర్ఎస్ నేత క్యామ మల్లేశ్ సూచించారు. గురువారం తెలంగాణ భవన్లో ఆయన మీడియాతో మాట్లాడారు. చాలా మున్సిపాలిటీల్లో మెజారిటీ రాకపోయినా కాంగ్రెస్ చైర్మన్ స్థానాలను గెలిచింది. జనగామలో గెలిచిన కౌన్సిలర్ ను కాంగ్రెస్ వాళ్లు కిడ్నాప్ చేశారన్నారు.మేము వెళ్లి గట్టిగా అడిగితే అప్పుడు వదిలేశారు. అధికారులు సరిగ్గా ప్రవర్తిస్తేనే రాజ్యాంగం రక్షించబడు తుందన్నారు. సీఎం ఏమి వ్యాపారవేత్త కాదు..ఆయన రైతు కుటుంబం నుంచి వచ్చినవాడే. కానీ, రైతు బంధు ఎప్పుడూ వేయాలో కూడా తెలియడం లేదనన్నారు. ఇచ్చిన హామీలను అమలు చేయకుంఆ దొంగ వేషాలు వేస్తే ప్రజలు క్షమించరు.
రానున్న ఎన్నికల్లో చిత్తుగా ఓడిస్తారని హెచ్చరించారు.

శుక్రవారం, ఫిబ్రవరి 20, 2026

భవిష్యత్ ప్రజాపాలన
తెలుగు దినపత్రిక




## ఏపీ కౌన్సిల్ సమావేశంలో విజిల్స్‌తో వైసీపీ సభ్యుల హంగామా




**అమరావతి :** ఏపీ కౌన్సిల్ సమావేశాల మూడో రోజు కూడా వైసీపీ సభ్యులు నానా హంగామా సృష్టించారు. సభ్యుల అరుపులు, కేకలతో రెండురోజులుగా కౌన్సిల్ సమావేశాలు వాయిదా పడుతున్నాయి. గురువారం కూడా వివిధ అంశాలను ప్రస్తావిస్తూ వాయిదా తీర్మానాలకు పట్టుబట్టారు. వాయిదా తీర్మానాలను మండలి చైర్మన్ మోషేన్‌రాజుతిరస్కరించారు. దీంతో సభ్యులు బొమ్మి ఇజ్రాయెల్, రమేశ్ యాదవ్, మొండితోక అరుణ్‌కుమార్ తదితరులు చైర్మన్ పోడియంను ముట్టడించి వెంట తెచ్చుకున్న విజిల్స్ వేస్తూ అంతరాయం కల్పించారు. అయితే వైసీపీ ఎమ్మెల్సీల తీరుపై అధికార పక్ష సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. సభలోకి విజిల్స్ ఎలా తెచ్చారనే అంశంపై అసెంబ్లీ భద్రతా సిబ్బంది ఆరా తీశారు. తిరుమల లడ్డూలో కల్తీ జరిగిందని మంత్రి అచ్చెన్నయుడు అన్నారు. ఈ విషయంలో వైసీపీ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

## ఏపీలో భూకంపం.. పల్నాడు జిల్లాలో కంపించిన భూమి

**పల్నాడు:** ఏపీలో భూప్రకంపనలు భయాందోళనలు సృష్టించాయి. పల్నాడు జిల్లాలో గురువారం తెల్లవారుజామున భూకంపం సంభవించింది. రిక్టర్ స్కేలుపై 3.5 తీవ్రత నమోదైంది. ఈ విషయాన్ని నేషనల్ సెంటర్ ఫర్ సిస్మాలజీ నిర్ధారించింది. వినుకొండకు 20 కిలోమీటర్ల దూరంలో భూఉపరితలానికి 10 కిలో మీటర్ల దూరంలో భూకంప కేంద్రాన్ని గుర్తించింది. తెల్లవారుజామున 2:33 గంట లకు భూప్రకంపనలు వచ్చాయని తెలిపి ంది. ఈ




భూకంప ప్రభా వంతో పల్నాడు జిల్లాలోని వినుకొండతో పాటు దర్శి, చుట్టుపక్కల ప్రాంతాల్లోనూ భూమి కంపించింది. అకస్మాత్తుగా భూమి కంపించడంతో స్థానికులు భయాందోళనలకు గురయ్యారు. అయితే స్వల్ప ప్రకంపనల కారణంగా ఎటువంటి ప్రాణ,
ఆస్తి నష్టం జరగలేదని తెలుస్తోంది. అయితే, రానున్న రోజుల్లో మరిన్ని ప్రకంపనలు వచ్చే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

## గద్వాల జిల్లాలో ఆర్టీసీ బస్సుకు ఘోర ప్రమాదం.. 20 మంది ప్రయాణికులకు గాయాలు



**గద్వాల జిల్లా :** గద్వాల జిల్లాలో ఆర్టీసీ బస్సుకు ఘోర ప్రమాదం జరిగింది. ఉండవెల్లి మండలం ఇటిక్యాలపాడు సమీపంలో గురు వారం తెల్లవారుజామున అదుపుతప్పిన బస్సు గుంతలో పడింది. హైదరాబాద్ నుంచి అనంతపురం వెళుండగా ఈ ప్రమాదం జరిగింది.
ఈ ప్రమాదంలో 20 మందికిపైగా ప్రయాణికులు తీవ్రంగా గాయపడ్డారు. పలువురికి కాళ్లు, చేతులు విరిగినట్లు సమాచారం. బస్సు ప్రమాదం గురించి సమాచారం అందుకున్న పోలీసులు హుటాహుటిన ఘటనాస్థలికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను 108 వాహనాల్లో కర్నూలు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. బస్సు ప్రమాదంలో గాయపడిన పలువురి వివరాలు1. సుబ్బారాయుడు (45 సంవత్సరాలు)గాయం: రెండు భుజాలలో తీవ్రమైన నొప్పి 2. అరుణ (45 సంవత్సరాలు)గాయం: పెల్విక్ ఎముకల ప్రాంతంలో తీవ్రమైన నొప్పి 3. మోహన్ రెడ్డి (63 సంవత్సరాలు)గాయం: తల యొక్క టెంపరల్ ప్రాంతంలో వాపుఎడమ చేయి/ బాహువులో వాపు4. రామేశ్వరమ్మ (45 సంవత్సరాలు)గాయం: ఎడమ చేతి వేళ్లలో కోత గా యం5. రంన్న (28 సంవత్సరాలు)గాయం: కుడి చేతి మణికట్టు ఫ్రాక్చర్6. శివ(24 సంవ త్సరా లు)గాయం: ఎడమ చేతి మణికట్టు ఫ్రాక్చర్7. వీరేశ్ (55 సంవత్సరాలు)గాయం: కుడి చేతి మణికట్టు ఫ్రాక్చర్8. గౌస్ (30 సంవత్సరాలు)గాయం:
బహుళ గీతలు / గాయాలు 9. సేనాత లత (23 సంవత్సరాలు)గాయం: కుడి చెవి నుండి రక్తస్రావం, ఎడమ చేతి మణికట్టు ఫ్రాక్చర్

## రైతులకు ఏపీ సర్కార్ మరో బిగ్ న్యూస్.. అసెంబ్లీలో కీలక ప్రకటన..



**అమరావతి :** ఏపీలో రైతులకు ప్రభుత్వం ఇవాళ మరో శుభవార్త చెప్పింది. రైతులు ఎప్పటి నుంచో ఎదురుచూస్తున్న ఓ కీలక అంశంపై అసెంబ్లీ సమావేశాల్లో సభ్యులు అడిగిన ప్రశ్నకు సమాధానంగ విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ క్లారిటీ ఇచ్చారు. వచ్చే వ్యవసాయ సీజన్ నాటికి రైతుల కోసం ఈ నిర్ణయం అమలు చేస్తామని ప్రకటించారు. దీంతో ఈసారి ఖరీఫ్ సీజన్ ప్రారంభం అయ్యే నాటికి రైతులకు భారీ ఊరట లభించినట్లేనని భావిస్తున్నారు. రాష్ట్రంలో వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ల పై జనసేన ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ అడిగిన ప్రశ్నకు మంత్రి గొట్టిపాటి రవి కుమార్ సమాధానం ఇచ్చారు. రాష్ట్రంలో 22,30,703 వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు ఉన్నాయని, కూటమి ప్రభుత్వం వచ్చాక మూడు డిస్కంల పరిధిలో 1,02,538 కనెక్షన్లు ఇచ్చామని మంత్రి తెలిపారు. అలాగే పెండింగ్ వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు ఎప్పుడు ఇస్తారన్న దానిపైనా మంత్రి క్లారిటీ ఇచ్చేశారు. వ్యవసాయ సీజన్ నాటికి పెండింగ్ లో ఉన్న 46 వేల వ్యవసాయ కనెక్షన్లు మంజూరు చేస్తామని మంత్రి గొట్టిపాటి రవి ప్రకటించారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో డిస్కంలు ఉచిత వ్యవసాయ కనెక్షన్లు కోసం 839.44 కోట్లు ఖర్చు చేశాయని,
పీఎం కుసుమ్ పథకం కింద రాష్ట్రంలో 2,61,481 వ్యవసాయ కనెక్షన్లు మంజూరు చేశామని వెల్లడించారు. ఫీడర్ లెవల్ సోలార్ ప్రాజెక్టు ద్వారా ప్రభుత్వానికి 1,059 కోట్లు ఆదా అవుతుందన్నారు. అలాగే ఏప్రిల్ నుంచి చేనేతలకు 200 నుంచి 500 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అమలు చేస్తామని కూడా ప్రకటించారు.

# అబద్ధాన్ని పదే పదే చెబితే నిజమైపోదు.. చైర్మన్ బీఆర్ నాయుడు కీలక వ్యాఖ్యలు

**అమరావతి :** కల్తీ నెయ్యి కేసులో పీకల్లోతు కూరుకుపోయిన వైసీపీ, హెరిటేజ్ కంపెనీపై ఆరోపణలు చేయడం దుర్మార్గమని టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు అన్నారు. హెరిటేజ్ ఎప్పుడూ టీటీడీకి నెయ్యి సరఫరా చేయలేదని తెలిపారు. ప్రత్యక్షంగాకానీ, పరోక్షంగా కానీ నెయ్యి సరఫరాలో హెరిటేజ్ పాత్ర లేదని ఆయన స్పష్టం చేశారు. అబద్ధాన్ని పదే పదే చెబితే అది నిజమవుతుందనుకోవడం మీ భ్రమ. హెరిటేజ్ కంపెనీ టీటీడీకి నెయ్యి సరఫరా చేయలేదనేది నిప్పులాంటి నిజమని పేర్కొన్నారు. మండలిలో ప్రతిపక్ష నేతగా బాధ్యతాయుతమైన స్థానంలో ఉన్న బొత్స సత్యనారాయణ విషయాలు తెలుసుకుని మాట్లాడాలని హితవు పలికారు. హెరిటేజ్ చీజ్ ప్యాకెట్ చూపించి నెయ్యి అని చెప్పి మీ పరువు పోగొట్టుకున్నారని విమర్శించారు. వైఎస్ జగన్ చెప్పినట్లు ఆడకుండా మాట్లాడే ముందు విజ్ఞతతో ఆలోచించాలని సూచించారు. నెయ్యి ధరలపైనా వైసీపీ నేతలు



అడ్డగోలుగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ఓపెన్ టెండర్లలో పారదర్శకంగా వీటిని నిర్ణయించామని తెలిపారు. మా పాలకవర్గం రాగానే మొదటగా మేము స్వామి వారి అన్న ప్రసాదాల నాణ్యతలో రాజీపడకూదని నిర్ణయించుకున్నామని పేర్కొన్నారు. తక్కువ ధరలకు సరుకులు కొని స్వామి వారికి నాణ్యత లేని నైవేద్యాలు, భక్తులకు అన్న ప్రసాదాలు అందించడం ఏంటని బీఆర్ నాయుడు ప్రశ్నించారు. ఈ విషయంలో మేం రాజీపడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. నెయ్యి ఒక్కటే కాదు అన్ని రకాల పదార్థాల్లోను నాణ్యతా ప్రమాణాలు పెంచామని తెలిపారు. స్వామివారికి సమర్పించే వాటిలో డబ్బు ఎంత ఖర్చు అవుతుందని లెక్కలు వేసుకోబోమని.. అయినా ఇదంతా ఆయన సొమ్మే అని అన్నారు. దేవదేవుని సొమ్మని నైవేద్యాలకు, అన్న ప్రసాదాలకు వాడే అంశంలో ఎట్టి పరిస్థితుల్లో రాజీపడేది లేదని స్పష్టం చేశారు.

# అల్పపీడనం ఎఫెక్ట్ తగ్గనున్న ఉష్ణోగ్రతలు

**అమరావతి :** బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో ఆంధ్రప్రదేశ్ వాతావరణంలో కీలక మార్పులు చోటుచేసుకుంటున్నాయి. నైరుతి బంగాళాఖాతం మరియు భూమధ్యరేఖను ఆనుకుని ఉన్న హిందూ మహాసముద్రం ప్రాంతంలో నిన్న ఏర్పడిన అల్పపీడనం నేడు కూడా అదే ప్రాంతంలో స్థిరంగా కొనసాగుతోంది. దీనికి అనుబంధంగా ఉపరితల ఆవర్తనం సముద్ర మట్టానికి 5.8 కిలోమీటర్ల ఎత్తు వరకు విస్తరించి ఉందని అమరావతి వాతా వరణ కేంద్రం అధికారులు వెల్లడించారు. వచ్చే 24 గంటల్లో ఈ అల్పపీడనం పశ్చిమ వాయువ్య దిశగా శ్రీలంక వైపు పయ నిస్తుందని వాతావరణ నిపుణులు అంచనా వేస్తున్నారు. అయితే, ఇది క్రమంగా బలహీనపడి సాధారణ స్థితికి చేరుకుంటుందని భావిస్తున్నారు. ప్రస్తుతం ఉత్తర కోస్తా ఆంధ్ర మరియు యానాం ప్రాంతాల్లో దిగువ స్థాయి ఈశాన్య గాలులు వీస్తుండగా, దక్షిణ కోస్తా మరియు రాయలసీమ ప్రాంతాల్లో



తూర్పు మరియు ఆగ్నేయ గాలులు బలంగా వీస్తున్నాయి. ఔమఘ్‌ప్త్రవతీ: అక్కడక్కడా తేలికపాటి పొగమంచురాబోయే రెండు రోజుల పాటు రాష్ట్రవ్యాప్తంగా పొగమంచు ప్రభావం ఎక్కువగా ఉండనుంది. కోస్తా ఆంధ్ర మరియు యానాం పరిసరాల్లో అక్కడక్కడా తేలికపాటి పొగమంచు కురిసే అవకాశం ఉంది. ముఖ్యంగా రాయలసీమ జిల్లాల్లో తెల్లవారుజామున పొగమంచుతో పాటు మిస్ట్ (వీఆర్) అధికంగా ఉంటుందని అధికారులు హెచ్చరించారు. వాహనదారులు ఉదయం పూట ప్రయాణాల్లో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఉష్ణోగ్రతల విషయానికొస్తే, చలి పంజా విసరనుంది.

# దువ్వాడ మీదుగా ప్రత్యేక రైళ్ళు.. శుభవార్త చెప్పిన వాల్తేరు డివిజన

**అమరావతి :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రైల్వే ప్రయాణికుల సౌకర్యాలను మెరుగుపరుస్తూ దూసుకుపోతుంది. అవసరమైన చోట ప్రత్యేక మైన ఏర్పాటు చేయడంతో పాటు, హాల్టింగ్ పాయింట్స్ ని కూడా పెంచుతూ పోతోంది. రైల్వే మౌలిక సదుపాయాల కల్పనలోను, కొత్త రైల్వే లైన్ల ఏర్పాటు, కొత్త రైళ్లను అందించడంలోనూ ఏపీకి ప్రత్యేక స్థానాన్ని కేటాయిస్తోంది. ఇదే క్రమంలో తాజాగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నడిచే కొన్ని ప్రత్యేక స్పెషల్ రైళ్లకు సంబంధించి కీలక అప్డేట్ ను ఇచ్చింది. చర్లపల్లి - భువనేశ్వర్ న్యూ స్పెషల్ ఎక్స్ప్రెస్ దువ్వాడకువాల్తేరు డివిజన్ సీనియర్ డిసిఎం కే. పవన్ కుమార్ తెలిపిన మేరకు చర్లపల్లి - భువనేశ్వర్ న్యూ స్పెషల్ ఎక్స్ప్రెస్ మార్చి రెండవ తేదీ నుంచి 30వ తేదీ వరకు ప్రతిరోజు సాయంత్రం 6:10 నిమిషాలకు చర్లపల్లిలో బయలుదేరుతుంది. ఇది మరుసటి రోజు ఉదయం 9:15 నిమిషాలకు దువ్వాడ చేరుకుని, అక్కడ నుంచి 9:17 నిమిషాలకు బయలుదేరుతుంది. భువనేశ్వర్ న్యూ నుండి



దువ్వాడఈ రైలు భువనేశ్వర్ న్యూలో ప్రతిరోజు సాయంత్రం 6:30 నిమిషాలకు బయలుదేరి, మరుసటి రోజు

తెల్లవారుజామున 3:53 నిమిషాలకు దువ్వాడ చేరుకుంటుంది. అక్కడి నుంచి మళ్లీ 3:55 నిమిషాలకు బయలుదేరుతుంది. ఇక ఇదే విషయాన్ని వాల్తేరు డివిజన్ సీనియర్ డిసిఎం కే. పవన్ కుమార్ తెలిపారు.
చెన్నై సెంట్రల్- బరౌని రైలు దువ్వాడకుచెన్నై సెంట్రల్- బరౌని రైలు ఫిబ్రవరి 22వ తేదీ నుండి మార్చి 3వ తేదీ వరకు నడుస్తుంది. ఇది ప్రతి ఆదివారం రాత్రి 11:50 లకు చెన్నై సెంట్రల్ లో బయలుదేరి సోమవారం మధ్యాహ్నం రెండు గంటల యాభై నిమిషాలకు దువ్వాడకు చేరుకుంటుంది. అక్కడి నుండి రెండు గంటల 55 నిమిషాలకు బయలుదేరి మళ్లీ బయలుదేరుతుంది.
బరౌనీ- చెన్నై సెంట్రల్ రైలు ఫిబ్రవరి 25వ తేదీ నుంచి మార్చి 11వ తేదీ వరకు ప్రతి బుధవారం రాత్రి 9 గంటలకు బరౌనీ లో బయలుదేరి, శుక్రవారం తెల్లవారుజామున రెండు గంటల 30 నిమిషాలకు దువ్వాడ కు చేరుకుంటుంది.

# విశాఖ స్టేషన్లో వందే భారత్ ఎక్స్ ప్రెస్ టైమింగ్ మార్పు రేపట్నుంచే..

**అమరావతి :** తెలుగు రాష్ట్రాల్లో ప్రస్తుతం నడుపుతున్న వందే భారత్ ఎక్స్ ప్రెస్ రైళ్ల రాకపోకల్లో మార్పులు చోటు చేసుకుంటున్నాయి. ఇప్పటికే నడుస్తున్న రైళ్లలో పెరుగుతున్న రద్దీ, ప్రయాణికుల డిమాండ్, స్థానిక పరిస్థితుల ఆధారంగా ఈ మార్పులు చేస్తున్నారు. వందే భారత్ రైళ్లలో ప్రయాణించే వారు ఎప్పటికప్పుడు ఈ మార్పుల్ని తెలుసుకుని ప్రయాణాలు చేయాలని అధికారులు కోరుతున్నారు. ఇదే క్రమంలో తాజాగా విశాఖపట్నం స్టేషన్ కు వచ్చే ఓ వందే భారత్ ఎక్స్ ప్రెస్ రైలు టైమింగ్ లో స్వల్పమార్పు జరిగింది.
ప్రస్తుతం సికింద్రాబాద్ నుంచి విశాఖపట్నానికి నడుపుతున్న వందే భారత్ ఎక్స్ ప్రెస్ రైలు నంబర్ 20707 టైమింగ్ లో తూర్పు కోస్తా రైల్వే స్వల్ప మార్పు చేపట్టింది. విశాఖపట్నం స్టేషన్ లో అంతకంతకూ పెరిగిపోతున్న రైళ్ల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఈ మార్పు చేశారు. ఇప్పటివరకూ సికింద్రాబాద్ నుంచి విశాఖకు వస్తున్న వందే భారత్ ఎక్స్ ప్రెస్ రైలు మధ్యాహ్నం 1.45కు వస్తుండగా... దీన్ని కాస్తా మరో ఐదు నిమిషాల టైం పొడిగించి 1.50కు వచ్చేలా మార్పు చేశారు. ఈ మార్పు రేపటి నుంచి అమల్లోకి వస్తుందని తూర్పు కోస్తా రైల్వే ఓ ప్రకటన విడుదల చేసింది. ఇది మినహా సికింద్రాబాద్-విశాఖపట్నం వందే భారత్ ఎక్స్ ప్రెస్ రైలు రాకపోకల్లో ఎలాంటి మార్పులూ లేవు. ఇప్పటికే పూర్తి రద్దీతో నడుస్తున్న ఈ రైలులో ప్రయాణాలకు ముందస్తుగా బుకింగ్ చేసుకోవాల్సి వస్తోంది. చివరి నిమిషంలో ప్రయాణాలు చేయాలంటే ఇబ్బందులు తప్పడం లేదు. అయితే విశాఖ స్టేషన్లో ప్రస్తుతం చేసిన ఐదు నిమిషాల సమయం మార్పు ప్రభావం ప్రయాణికులపై అంతగా ఉండకపోవచ్చు. మరోవైపు విశాఖ స్టేషన్లో రద్దీ కాస్త తగ్గుతుంది.



మరోవైపు దుర్గ్ నుంచి విశాఖకు వచ్చే మరోవందే భారత్ ఎక్స్ ప్రెస్ రైలు నంబర్ 20829 టైమింగ్ లోనూ మార్పు చేశారు.

# ఘోస్ట్ ఉద్యోగికి నాలుగేళ్లపాటు జీతం..

## అమెరికా కంపెనీకి రూ.10 కోట్ల టోపీ..

**అమెరికా :**అమెరికా లో ఆ దేశానికి చెందిన ఓ కంపెనీని భారత సంతతి వ్యక్తి కోట్ల రూపాయల చీట్ చేశాడు. ఉద్యోగం చేయకపోయినా తన స్నేహితుడిని ఉద్యోగిగా నియమించుకుని, అతడి పేరుతో నెలనెలా వేతనం తీసుకున్నాడు. ఇతర సదుపాయాలూ అనుభవించారు. ఇటీవల ఈ ఘోస్ట్ ఉద్యోగి వ్యవహారం వెలుగుచూడటంతో కంపెనీ పోలీసులకు ఫిర్యాదుచేసింది. దర్యాప్తులో నిందితుడు సంస్థను మోసం చేసినట్లు నిర్ధారణ అయ్యింది.వివరాల్లోకి వెళ్తే.. భారత సంతతికి చెందిన కరణ్ గుప్తా.. మిన్నెసోటా రాష్ట్రంలో ఉన్న యునైటెడ్ హెల్త్ గ్రూప్‌లో పనిచేసేవాడు. దానికి అనుబంధ సంస్థ 'ఆప్టమ్' లో డేటా అనలటిక్స్ విభాగానికి సీనియర్ డైరెక్టర్‌గా పనిచేశాడు. అతడి వార్షిక వేతనం 2.60 లక్షల డాలర్ల కంటే ఎక్కువే. ఈ క్రమంలో 2015లో అర్హత లేకున్నా తప్పుడు దస్త్రాలు సృష్టించి అతడి స్నేహితుడిని



ఉద్యోగిగా నియ మించుకున్నాడు. తన టీమ్‌లోనే పనిచేసేలా

జాబ్‌రోల్ కేటాయి ంచాడు.అతడి మిత్రుడు సంస్థలో పనిచేయకున్నా అతడి పేరిట ప్రారంభంలో లక్ష డాలర్లకుపైగా వార్షిక వేతనం అందుకున్నాడు. ప్రతిఏటా జీతం పెంపుతోపాటు బోనస్‌లను కూడా పొందాడు. అతడి స్నేహితుడు ఉద్యోగిగా వేతనం పొందుతున్నప్పటికీ ఆ సంస్థలో ఒక్క సహోద్యోగినీ కలవలేదు. ఆయనకు సంబంధించి ఒక్క మెయిల్ లేదు. అసలు అతనికి కేటాయించిన కంప్యూటర్‌లో లాగిన్ కూడా కాలేదు. అయినా ఏళ్ల తరబడి వేతనం తీసుకన్నారు.అతడి స్నేహితుడికి వచ్చే జీతంలో సగానికిపైగా గుప్తా ఖాతాలోకి చేరేది. న్యూ జెర్సీలో ఉండే ఆ స్నేహితుడు నగదు విత్‌డ్రా చేసి గుప్తా అకౌంట్‌లో సగానికిపైగా వేసి, మిగతాది తాను తీసుకునేవాడు. అయితే 2019 నవంబర్‌లో ఓ మోసం కేసులో గుప్తాను సదరు సంస్థ ఉద్యోగం నుంచి తొలగించింది.

# దళిత వాడలో విద్యుత్, తాగునీటి సరఫరా బంద్.. కుల వివక్షపై ఆరోపణలు

**భువనేశ్వర్:** ఒక గ్రామంలోని దళిత వాడలో విద్యుత్, తాగునీటి సరఫరా నిలిపివేశారు. దీంతో ఆ ప్రాంతవాసులు నిరసన తెలిపారు. తమపై కుల వివక్ష చూపుతున్నారని ఆరోపించారు. ఈ నేపథ్యంలో అధికారులు స్పందించారు. తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఒడిశాలోని బలంగీర్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. కాంటాబాంజి ప్రాంతంలోని దళిత వాడకు కొన్ని రోజులుగా తాగునీటి సరఫరా నిలిచిపోయింది. వీధి లైట్లకు విద్యుత్ సరఫరా బంద్ చేశారు.కాగా, దళిత ప్రాంతవాసులు దీనిపై నిరసన తెలిపారు. తాము అంధకారంలో నివసిస్తున్నామని, తాగునీరు లేక ఇబ్బందులు పడుతున్నట్లు వాపోయారు. తమ పట్ల కుల వివక్ష చూపుతున్నారని ఆరోపించారు. ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.మరోవైపు కాంటాబాంజి ప్రాంత తహసీల్దార్ దీనిపై స్పందించారు. దళిత వాడకు ఒక బృందాన్ని పంపుతున్నట్లు తెలిపారు.



# బ్లేడ్‌తో చేతులపై కోసుకున్న 35 మంది విద్యార్థులు.. పేరెంట్స్ షాక్

**రాయ్‌పూర్:** ప్రభుత్వ స్కూల్‌కు చెందిన విద్యార్థులు బ్లేడ్‌తో తమ చేతి మణికట్టు కోసుకున్నారు. ఒకరిని చూసి మరొకరు దీనిని అనుసరించారు. బాలబాలికలతో సహా 35 మంది స్టూడెంట్స్ చేతులపై కోసుకున్న గాయాలను చూసి వారి తల్లిదండ్రులు షాక్ అయ్యారు. ఛత్తీస్‌గఢ్‌లోని ధమ్తారి జిల్లాలో ఈ సంఘటన జరిగింది. దహ్దాహా గ్రామంలోని ప్రభుత్వ స్కూల్‌లో చదువుతున్న విద్యార్థులు బ్లేడ్‌తో చేతి మణికట్టుపై కోసుకున్నారు. 6 నుంచి 8 తరగతులకు చెందిన 21 మంది బాలురు, 14 మంది బాలికలు గత నెల రోజులుగా ఒకరి తర్వాత మరొకరు దీనిని అనుసరించారు.కాగా, ఫిబ్రవరి 13న విద్యార్థుల తల్లిదండ్రులు దీనిని గమనించారు. స్కూల్ లోపల విద్యార్థులకు బ్లేడ్‌లు



ఎలా చేరాయని ప్రశ్నించారు. స్టూడెంట్స్ చేతి మణికట్టుపై బ్లేడ్‌తో కోసుకున్న గాయాలను వారాలపాటు టీచర్లు గమనించకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యాశాఖ అధికారులకు సమాచారం ఇచ్చారు.

మరోవైపు అధికారులు అప్రమత్తమయ్యారు. ఆ స్కూల్‌కు ఒక బృందాన్ని పంపారు. విద్యార్థులు బ్లేడ్‌తో తమ చేతులకు గాయం చేసుకోవడంపై దర్యాప్తు చేశారు. స్టూడెంట్స్ తల్లిదండ్రుల మొబైల్ ఫోన్స్ కూడా తనిఖీ చేసినట్లు అధికారి తెలిపారు. గేమింగ్ ఛాలెంజ్, డ్రగ్స్ కోణాలను తోసిపుచ్చారు. ఆ స్టూడెంట్స్‌కు కౌన్సిలింగ్ ఇచ్చినట్లు చెప్పారు. ఇలాంటి సంఘటనలు మళ్లీ జరుగకుండా తగిన చర్యలు తీసుకున్నట్లు వెల్లడించారు.

# నెవిటేర్ వ్యవస్థలో సాంకేతిక లోపం.. విమాన సర్వీసులకు అంతరాయం

**ఢిల్లీ :**నెవిటేర్ వ్యవస్థలో సాంకేతిక లోపం కారణంగా యూరప్ తోపాటు ఢిల్లీ ముంబై సహా దేశంలోని ఎయిర్‌పోర్టుల లో విమాన సర్వీసుల అంతరాయం ఏర్పడింది. దాంతో వేలమంది ప్రయాణికులు ఇబ్బందులకు గురయ్యారు. నెవిటేర్ వ్యవస్థలో దాదాపుగా 45 నిమిషాలపాటు సాంకేతిక లోపం తలెత్తడంతో ఈ పరిస్థితి నెలకొంది.దేశ రాజధాని ఢిల్లీలోని ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో గురువారం ఉదయం 6.45 గంటల సమయంలో ఈ సాంకేతిక సమస్య తలెత్తింది. బుకింగ్, చెక్‌ఇన్ కోసం ఎయిర్‌లైన్ సంస్థలు ఉపయోగించే నెవిటేర్ వ్యవస్థలో ఈ సమస్యను గుర్తించారు. గంటలోపే దానిని పరిష్కరించారు. కానీ ఈ సమయంలో సిబ్బంది బుకింగ్, చెక్‌ఇన్‌లను మాన్యువల్‌గా నిర్వహించాల్సి వచ్చింది. దాంతో రద్దీ భారీగా పెరిగింది.ముంబయిలోనూ ఇదే పరిస్థితి కనిపించింది. ఈ సాంకేతిక లోపం కారణంగా ఇండిగో, ఆకాశ ఎయిర్, ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్ సర్వీసులపై ప్రభావం పడింది. రిజర్వేషన్లు, చెక్‌ఇన్, బోర్డింగ్ కోసం కీలకమైన ఎయిర్‌లైన్ టెక్నాలజీని నెవిటేర్ అందిస్తోంది. అది విఫలమైతే ప్యాసింజర్ వివరాలను ప్రాసెస్ చేయడంలో అంతరాయం ఏర్పడుతుంది. ఇది జాప్యాలు, రద్దీకి దారితీస్తుంది.కాగా గత నవంబర్‌లో ఢిల్లీలోని ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ సిస్టమ్‌లో సాంకేతిక సమస్య కారణంగా 800కు పైగా విమానాలు ఆలస్యమయ్యాయి. దేశంలోనే అత్యంత




రద్దీగా ఉండే ఢిల్లీ విమానాశ్రయం రోజుకు 1500 విమాన సర్వీసుల్ని నిర్వహిస్తోంది.


# అదుపుతప్పి కాలువలోకి దూసుకెళ్లిన కారు.. నలుగురు దుర్మరణం



**ఉత్తర్‌ప్రదేశ్ :**కారు అదుపుతప్పి కాలువలోకి దూసుకెళ్లిన ఘటనలో నలుగురు దుర్మరణం పాలయ్యారు. ఉత్తర్‌ప్రదేశ్ రాష్ట్రం మధుర జిల్లా లోని మాగోర్రా పోలీస్ స్టేషన్ పరిధి లో ఈ విషాద ఘటన చోటు చేసుకుంది. అతి వేగంగా వెళ్తున్న కారు అదుపుతప్పి రోడ్డు పక్కనే ఉన్న కాలువ లోకి దూసు కెళ్లింది. ఈ ప్రమాదంలో కారులో ఉన్న నలు గురు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు.మృతులను రాహుల్ (23), అమిత్ (22), మోహిత్ (22) గా గుర్తించారు. మరో వ్యక్తిని వారి స్నేహితుడిగా గుర్తించినట్లు తెలిపారు. వారంతా రాజస్థాన్‌లోని డీగ్‌కు ఓ వివాహ వేడుకలో పాల్గొనేందుకు వెళ్తుండగా ప్రమాదం జరిగింది. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. మృతదేహాలను వెలికి తీయించి పోస్టు మార్టానికి పంపించారు.ఘటనపై రూరల్ ఎస్పీ సురేశ్ మాట్లాడుతూ.. 'నలుగురు యువకులు మహావన్ నుంచి డీగ్‌కు బైపాస్ ద్వారా గోవర్ధన్ మీదుగా కారులో వెళ్తుండగా ప్రమాదం జరిగింది. మలుపు తిరుగుతున్న సమయంలో కారు అదుపుతప్పి లోతైన కాలువలో బోల్తాపడింది. ఈ ప్రమాదంలో నలుగురూ చనిపోయారు. క్రేన్ సాయంతో కారును వెలికితీసి, మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించాం. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపడుతున్నాం' అని చెప్పారు.

# పది రోజుల బిడ్డతో.. 12వ తరగతి పరీక్షకు హాజరైన యువతి

**ముంబై:** ఒక యువతి పది రోజుల బిడ్డతో కలిసి 12వ తరగతి పరీక్షకు హాజరైంది. ఈ నేపథ్యంలో అధికారులు ప్రత్యేక సౌకర్యాలు కల్పించారు. నవజాత శిశువు కోసం ఉయ్యాల కూడా ఏర్పాటు చేశారు. మహారాష్ట్రలోని నాందేడ్‌లో ఈ సంఘటన జరిగింది. 21 ఏళ్ల శీతల్ చంద్రకాంత్ చిట్టే పది రోజుల కిందట నవజాత శిశువుకు జన్మనిచ్చింది. ఫిబ్రవరి 18న ఆ బిడ్డను ఎత్తుకుని 12వ తరగతి పొలిటికల్ సైన్స్ బోర్డు పరీక్షకు ఒంటరిగా హాజరైంది.కాగా, ఇది గమనించిన పరీక్షల నిర్వాహకులు, అధికారులు శీతల్‌కు ప్రత్యేక సౌకర్యాలు కల్పించారు. ఆమె పరీక్ష రాసేందుకు అనుకూలంగా ఒక క్లాస్‌రూమ్ కేటాయించారు. బిడ్డ విశ్రాంతి కోసం ఒక ఊయల కూడా ఏర్పాటు చేశారు. మరోవైపు బిడ్డను ప్రసవించిన రెండు రోజులకే ఫిబ్రవరి 10న జరిగిన ఇంగ్లీష్ పరీక్ష కోసం సోదరితో కలిసి శీతల్ హాజరైంది. అయితే ఫిబ్రవరి 18న జరిగిన పరీక్షకు ఆమె వెంట ఎవరూ రాలేదు. భర్త పనికి వెళ్లడంతో తన బిడ్డను చూసుకోవడానికి ఇంట్లో ఎవరూ లేరని శీతల్ తెలిపింది. అందుకే బిడ్డతో కలిసి పరీక్షకు హాజరైనట్లు చెప్పింది. అయితే పెళ్లైనప్పటికీ చదువు కొనసాగింపు పట్ల ఆమె దృఢ సంకల్పాన్ని అధికారులు ప్రశంసించారు.




# సీఏఏ వ్యతిరేక పిటీషన్లపై మే5 నుంచి సుప్రీంలో వాదనలు



**న్యూఢిల్లీ:** పౌరసత్వ సవరణ చట్టాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటీషన్లపై సుప్రీంకోర్టు వాదనలు చేపట్టనున్నది. మే 5వ తేదీ నుంచి సీఏఏ పిటీషన్లపై వాదనలు ఉంటాయని సుప్రీంకోర్టు చెప్పింది. సుమారు 200 పిటీషన్లపై మే 12వ తేదీ వరకు ఆ వాదనలు జరగనున్నాయి. పాకిస్తాన్, బంగ్లాదేశ్, ఆఫ్ఘనిస్తాన్‌కు చెందిన హిందువులు, సిక్కులు, బౌద్ధులు, క్రైస్తవులు, జైనులు, పార్సీ శరణార్థులకు సీఏఏ కింద భారతీయ పౌరసత్వాన్ని ఇవ్వనున్న విషయం తెలిసిందే. 2014, డిసెంబర్ 31 కన్నా ముందు ఇండియాకు వచ్చిన వారికి సీఏఏ ప్రకారం ఆ పౌరసత్వాన్ని కల్పించనున్నారు. చీఫ్ జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాల్యా బాగ్చీ, విపుల్ ఎం పంచోలీతో కూడిన సుప్రీం ధర్మాసనం ఫైనల్ ఇయరింగ్స్‌కు చెందిన మార్గదర్శకాలను ఇవాళ ఇచ్చింది. ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ దాఖలు చేసిన పిటీషన్‌ను కూడా సుప్రీం విచారించనున్నది.


# సర్జరీ తర్వాత చూపు కోల్పోయిన 9 మంది.. ఆసుపత్రి మూసివేత



**లక్నో:** శస్త్రచికిత్స తర్వాత కొందరి కళ్లకు ఇన్ఫెక్షన్ సోకింది. దీంతో 9 మంది చూపుకోల్పోయారు. దీనిపై అధికారులు స్పందించారు. ప్రైవేట్ ఆసుపత్రికి సీల్ వేశారు. మెజిస్టీరియల్ విచారణకు ఆదేశించారు. ఉత్తరప్రదేశ్‌లోని గోరఖ్‌పూర్‌లో ఈ సంఘటన జరిగింది. న్యూ రాజేష్ హై-టెక్ ఆసుపత్రిలో ఫిబ్రవరి 1న కంటి శిబిరం నిర్వహించారు. ఆ రోజు సుమారు 30 మంది కంటిశుక్లం శస్త్రచికిత్సలు చేయించుకున్నారు.కాగా, కొన్ని రోజుల్లోనే 18 మంది కళ్లకు ఇన్ఫెక్షన్లు వచ్చాయి. వారిలో తొమ్మిది మంది కంటి చూపు కోల్పోయారు. దీంతో వారి కుటుంబాలు ఆందోళన చెందాయి. ఈ నేపథ్యంలో ఢిల్లీ, లక్నో, వారణాసిలోని సూపర్-స్పెషాలిటీ ఆసుపత్రులకు పలువురిని తరలించి చికిత్స అందిస్తున్నారు.మరోవైపు ఆ ప్రైవేట్ ఆసుపత్రిని ఆరోగ్య శాఖ అధికారులు తనిఖీ చేశారు. నేత్ర వైద్య విభాగాన్ని సీజ్ చేశారు.

# దూసుకు వస్తున్న ఎఐ..అప్రమత్తతే ముఖ్యం !

ఎఐ దుష్ఫలితాలను చర్చించడం ద్వారా యువత భవిష్యత్ గురించి ఇప్పుడు ప్రపంచం ఆలోచించాలి. ఎఐతో పెనుముప్పు తప్పదని ప్రఖ్యాత కంపెనీలు, నిపుణులు హెచ్చరిస్తున్న వేళ దీనిపై ప్రధానంగా చర్చించాలి. ఎందుకంటే నిరుద్యోగాన్ఇన ఇది పెంచి పోషించడం ఖాయమని అంటున్నారు. దేశ రాజధాని ఢిల్లీలో జరుగుతున్న 'ఇండియా-ఎ.ఐ ఇంపాక్ట్ సమ్మిట్-2026' సందర్భంగా ప్రధానంగా దుష్ఫలితాలను చర్చించాలి. ఉద్యోగావకాశాలు పోతాయని అంటున్నప్పుడు దాని ప్రభావంతో జరిగే నష్టాన్ని చర్చించి, ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలి. ప్రాథమిక స్థాయి వ్యవస్థను పూర్తి స్థాయిలో స్వదేశీ పునాదిమీద ఏర్పాటు చేసుకోవడం భవిష్యత్తులో అన్ని విధాల మేలు చేస్తుందని నిపుణులు సూచిస్తున్నారు. అయితే, ఎలాంటి ముప్పు ఏర్పడబోతుందో అన్నది ప్రధానంగా ఎఐ సమ్మిట్‌లో చర్చిస్తే మంచిది. కేంద్రంలోని నరేంద్రమోడీ ప్రభుత్వం ఆ దిశలో నిపుణులతో కమిటీ వేసి చర్చించి, ఉపద్రవానికి ముందే చర్యలకు పూనుకోవాలి. ఢిల్లీ వేదికగా అట్టహాసంగా నిర్వహిస్తున్న ఎఐ సదస్సులో ఈ మేరకు ప్రకటన రావాల్సి ఉంది. భారత్‌ను గ్లోబల్ సౌత్‌కు సాంకేతిక కేంద్రంగా నిలబెట్టాలన్న లక్ష్యంతో ఈ సదస్సు నిర్వహిస్తున్నట్లు చెబుతున్నారు. అయితే, ఆ దిశలో తీసుకుంటున్న చర్యలేంటన్నది చర్చకు రావాలి. అంతర్జాతీయ స్థాయిలో నాయకత్వం వహించే సంగతి అలా ఉంచితే ప్రపంచ స్థాయికి సరితూగే లేదా దగ్గరగా ఉన్న పునాది స్థాయి వ్యవస్థ కూడా మన దగ్గర లేదు. ఈ రంగంలో ఇప్పటికే నాయకత్వం వహిస్తూ ప్రపంచానికి దిశా నిర్దేశర చేస్తున్న అమెరికా, చైనాలు పెద్ద ఎత్తున నైపుణ్యాలను, పరిశోధనలను విస్తృతం చేస్తుండగా, మనం ఏం చేయాలి, ఎలా చేయాలి అన్న దాని దగ్గరే ఉన్నాం. అనేకమంది మేధావులు మనచెంత ఉన్నారు. ఎఐ కి సంబంధించిన అనేక విషయాలను అంతర్జాతీయంగా గుర్తించిన నిపుణులు మనవాళ్లలో ఉన్నారు. ఫౌండేషన్ మోడల్ సంగతి అలా ఉంచితే, లార్జి మోడల్స్ ట్రైనింగ్‌కు అవసరమైన హైపర్ స్కేల్ డేటా సెంటర్లు కూడా అందుబాటులో లేవు. ఇవేవీ లేకుండా గ్లోబల్ లీడర్‌షిప్ గురించి, అప్పుడు వెల్లువెత్తే అవకాశాల గురించి మాట్లాడటం ఆకాశానికి నిచ్చెనలు వేయడమే అవుతుంది. సవాళ్లను గుర్తించి, అందుకు సమాధానాలను వెతుక్కునే సమయమిది. ఇంపాక్ట్ సమ్మిట్ కోసం నీతి ఆయోగ్ రూపొందించిన నివేదిక ప్రకారం ఎఐ రంగంలో మన దేశం పూర్తిస్థాయిలో సన్నద్ధం కావడానికి మరో పది నుండి ఇరవై ఏళ్లు పడుతుందని అంటున్నారు. 2047 నాటికి ఎఐ రంగంలో భారత్‌ను సూపర్ పవర్‌గా నిలపనున్నట్లు ప్రధాని నరేంద్రమోడీ చెప్పారు. 'కేవలం ఎఐ వినియోగదారునిగా కాకుండా ఎఐ సృష్టికర్తగా, ఎఐ విప్లవంలో భాగస్వామి దశ నుండి దానిని శాసించే స్థాయికి ఎదిగేలా తీర్చిదిద్దుతున్నాం' అని మోడీ అన్నారు. ఎఐ సదస్సులో ఇదే విషయం చెప్పారు. కొత్త సాంకేతికతను భారత్ ఎప్పటికప్పుడు అందిపుచ్చుకుంటోంది. ప్రతిభావంతులకు స్వర్గధామంగా భారత్ ఉంది. ఏఐ కేంద్రంగా ఇండియా మారుతోంది. ఏఐ అనేది ఓ పరివర్తన శక్తి. దాన్ని దుర్వినియోగం చేస్తే విధ్వంసానికి దారితీస్తుంది. ఏఐ అనేది యువత, భారత్‌కు కొత్త విశ్వాసం, ఆస్తిగా ఉంది. తొలినాళ్లలో ఏఐపై అనేక సందేహాలు వచ్చాయి. కానీ ఇప్పుడు ఏఐని యువత ప్రయోజనకరంగా ఉపయోగిస్తోంది. వివిధ రంగాల సమస్యలకు ఏఐ పరిష్కారం చూపుతోందని మోదీ తెలిపారు. శాస్త్ర సాంకేతిక రంగాల్లో శరవేగంగా మార్పులు చోటుచేసుకుంటున్న ప్రస్తుత తరుణంలో అప్పటికి పరిస్థితులు ఎలా ఉంటాయో, ఏ కొత్త సాంకేతికత ఉనికిలోకి వస్తుందో తెలియదు! మరోవైపు ప్రపంచంలో ఎఐ అభివృద్ధి విస్ఫోటనం చెందుతోంది. శక్తివంతమైన నమూనాలకు శిక్షణ ఇచ్చే కంప్యూటింగ్ శరవేగంగా పెరుగుతోంది. ప్రత్యేకమైన చిప్‌ల తయారీ కోసం పెద్దఎత్తున పోటీ జరుగుతోంది, భారీ టెక్ సంస్థలు ఎఐలోకి పెద్ద మొత్తాలను కుమ్మరిస్తున్నాయి. 2024 నుండి అమెరికా, చైనాలు ఈ రంగంపై దృష్టి సారించి భారీ మొత్తంలో ఖర్చు చేస్తున్నాయి. మన దేశంలో ఈ రంగ అభివృద్ధి కోసం ఇప్పుడిప్పుడే పరిశోధనలు



మొదలయ్యాయి. మరోవైపు ఎఐ వద్ధి పేరుతో వ్యక్తిగత గోప్యతకు ముప్పు తలెత్తే ప్రమాదం ఉంది. ఉద్యోగ, ఉపాధి అవకాశాలపై ప్రభావం పడనుంది. న్యాయవ్యవస్థలో కూడా ఎఐ వినియోగంపై జాగ్రత్త అవసరమని ఇటీవల సుప్రీంకోర్టు సూచించింది. ఆరోగ్య రంగంలోనూ ఇటువంటి ఆందోళనలే వ్యక్తమవుతున్నాయి. మీడియా, రాజకీయ రంగాల్లో డీప్‌ఫేక్‌ల భయాలు ఇప్పటికే ప్రారంభమైనాయి. పెద్ద టెక్ సంస్థల ఆధిపత్యం పెరిగితే డేటా, మౌలిక వసతులు వారి చేతుల్లోనే కేంద్రీకృతమయ్యే ప్రమాదం ఉంది. వీటన్నింటిని దృష్టిలో ఉంచుకుని బలమైన పారదర్శక చట్టాలు, డేటా రక్షణ, నైతిక నియంత్రణ, సమగ్ర శిక్షణ విధానాలను రూపొందించాల్సి ఉంది. దేశంలో ఉన్న యువశక్తిని సమర్ధవంతంగా వినియోగిం చుకోవడంతో పాటు, డేటా సెంటర్లు, ఫౌండేషన్ మోడల్స్, చిప్ తయారీ వంటి అంశాలపై దృష్టి సారించాలి. ఢిల్లీ ఎఐ సదస్సులో చోటుచేసుకున్న సాంకేతిక లోపాలతో పాటు, మేడ్ ఇన్ చైనా రోబోడాగ్‌ను తమ సొంత ఆవిష్కరణగా ప్రకటించుకుని నగుబాటైన గల్గోటియాస్ యూనివర్శిటీ నిర్వాకం అంతర్జాతీయ వేదికపై దేశ ప్రతిష్టను మసకబార్చాయి. భవిష్యత్తులో ఇటువంటివి జరగకుండా చూడాలి. అన్నింటికి మించి నిరుద్యోగానికి సవాల్‌గా మారిన ఐఎని ఎలా అధిగమించాలన్న దానిపై ప్రయత్నాలు జరగాలి.

# వ్యవసాయ రంగం: పెట్టుబడి, సోషలిస్టు దేశాల విధానాలు!

ప్రపంచ ఆర్థిక వ్యవస్థ రెండు విభిన్న దారుల్లో పయనిస్తోంది. ఒకటి స్వేచ్ఛా మార్కెట్ ఆధారిత పెట్టుబడిదారి విధానం, మరొకటి ప్రభుత్వ నియంత్రణలో నడిచే సోషలిస్టు విధానం. పెట్టుబడిదారి దేశాల్లో వ్యవసాయం ప్రధానంగా ప్రయివేటు యాజమాన్యంపై ఆధారపడి, మార్కెట్‌లో డిమాండ్, సప్లయ్ ప్రకారం ధరలు నిర్ణయించబడతాయి. సోషలిస్టు దేశాల్లో వ్యవసాయం ప్రభుత్వ నియంత్రణ లో లేదా సమూహ యాజమాన్యంలో నడుస్తుంది. ధరలు, ఉత్పత్తి లక్ష్యాలు ప్రభుత్వ ప్రణాళికల ప్రకారం నిర్ణయించబడతాయి. రైతులకు కనీస మద్దతు ధరలు, సబ్సిడీలు, రాష్ట్ర కొనుగోలు విధానం ఉంటాయి. లాభాల కంటే ఆహార భద్రత, సమాన పంపిణీకి ఎక్కువ ప్రాధాన్యం ఇస్తారు. అమెరికా వాణిజ్య సుంకాలు భారత వ్యవసాయంపై ప్రభావం చూపుతున్న నేపథ్యంలో, పెట్టుబడిదారి దేశాలు, సోషలిస్టు దేశాల మధ్య తేడాలు గమనించాలి. వ్యవసాయ రంగంలో అగ్రగామిగా ఉన్న అమెరికాను పరిశీలిస్తే దేశం మొత్తం 2017లో 39కోట్ల ఎకరాల పంట భూమి, 65.9 కోట్ల ఎకరాల పచ్చిక బయళ్లు ఉన్నాయి. 2024లో రైతుల సంఖ్య 11శాతం మంది రైతులు మాత్రమే ఉన్నారు. సగటున ఒక్కో కుటుంబానికి 466 ఎకరాల భూమి వున్నది. మొత్తం జనాభాలో రెండు శాతం లోపు కుటుంబాలకే భూములున్నాయి. 2015 నుండి 2024 మధ్య ఎనిమిది శాతం రైతులు తగ్గారు. 95 శాతం మంది రైతుల కుటుంబమే సాగుచేస్తుంది. ఐదు శాతం పెద్ద రైతుల వద్ద (పది లక్షల డాలర్లు అంతకు ఎక్కువ ఆదాయం) కలిగివున్నవారు. చిన్న రైతుల ఆదాయం 3.50 లక్షల డాలర్లు. వీరు 85 శాతం మంది. సగటు వయస్సు 58 సంవత్సరాలు ఉండగా 66 సంవత్సరాల వరకు వ్యవసాయం చేస్తారు. కొత్త రైతులు భూములు కొనుగోలు చేసి, పదేళ్లుగా ఉత్పత్తి చేస్తున్నారు.వీరి సగటు వయస్సు 47 సంవత్సరాలుగా ఉన్నది. జి-7 దేశాలు మొదలుకుని అభివృద్ధి చెందుతున్న దేశాలలోని పెట్టుబడిదారీ ఆర్థిక వ్యవస్థలో ఇంచుమించుగా భూములు ప్రయివేటు ఆస్తులుగానే ఉన్నాయి. అందువల్ల, ధనిక, పేదల మధ్య తారతమ్యం పెరిగి నిరుద్యోగం అనివార్యమైంది. నేటి సామ్రాజ్యవాదం, పెట్టుబడిదారీ విధానం దశాబ్దాలు గడిచినా ఈ విధానాన్ని కాపాడుకుంటారు. అన్ని పెట్టుబడిదారీ దేశాలలో పెద్దఎత్తున రాయితీలు, సబ్సిడీలు ఇచ్చినప్పటికీ వ్యవసాయ రంగంలో రైతుల సంఖ్య పెరగడం లేదు. నిరుద్యోగిత, ప్రజల మధ్యన తారతమ్యత పెరుగుతూనే ఉన్నది. దేశంలో 76 లక్షల మంది 4.4 శాతం 16-24 శాతం మంది నిరుద్యోగులుగా వున్నారు. కోవిడ్ కాలంలో 14.7 శాతం



నిరుద్యోగం పెరిగింది. తిరిగి 2025లో 4.4 శాతానికి తగ్గింది. ఆత్మహత్యలతోపాటు అవిద్య, అనారోగ్యం కవళ పిల్లలుగా రైతుల వెంటపడుతున్నాయి. వీటికి కూడా పాలక వర్గాలు కార్పొరేటీకరణ విధానం ముందుకు తెచ్చి లాభాలు సంపాదించుకుంటున్నారు. **సోషలిస్టు ఆర్థిక వ్యవస్థలో భూవిధానం** ప్రస్తుతం ప్రపంచంలో చైనా, వియత్నాం, క్యూబా,ఉత్తర కొరియా, లావోస్ సోషలిస్టు విధానం కొనసాగిస్తున్నాయి. వీటి జనాభా 160 కోట్లు, కాగా, జి-7 దేశాల 75 కోట్లు మాత్రమే. మిగిలిన మూడవ ప్రపంచ దేశాలలో 612 కోట్ల వరకు ఉన్నారు. కానీ, ఈ జనాభాలో 160 కోట్ల జనాభా ప్రత్యేక లక్షణాలతో సుఖ జీవనం సాగిస్తున్నారు. ఈ దేశాలలో వ్యవసాయ కార్మికులు, భూమి లేనివారు, పేదలు, భూస్వాముల లాంటి వర్గాలు లేవు. మొత్తం భూమి ప్రభుత్వ యాజమాన్యం పరిధిలో, సమిష్టిగా ఉంటుంది. పట్టణ భూములపై రాష్ట్ర ప్రభుత్వం, గ్రామీణ భూములపై సమిష్టి సంస్థలకు అధికారం ఉంటుంది. భూమి వినియోగ విలువ మాత్రమే వ్యక్తులు, సం స్థలు పరిమిత కాలం వరకే పొందగలరు. దీన్ని చట్టం ద్వారా క్రమబద్ధీకరణ చేస్తారు. ద్వంద్వ యాజమాన్య వ్యవస్థ: పట్టణంలో రాష్ట్రం, గ్రామాలలో సమిష్టి వ్యవసాయం బాధ్యులుగా ఉంటారు.భూ వినియోగ హక్కులు: భూమి నేరుగా కొనలేరు. ప్రభుత్వంతో ఒప్పందం చేసుకొని దీర్ఘకాలం వరకు కౌలుకు తీసుకోవచ్చు. నిర్బంద భూ వినియోగం: ఆహార భద్రత కోసం చైనాలో 30 కోట్ల ఎకరాలు రిజర్వు చేశారు. దీనిని రెడ్ లైన్‌గా నిర్ణయించారు. ఏ పరిస్థితులలోనూ ఇతర అవసరాలకు మార్చరాదని కఠినమైన నిబంధనలు నిర్ణయించారు. ప్రణాళికాబద్ధమైన అభివృద్ధి: భూ వినియోగం, పర్యావరణ పరిరక్షణ కోసం పేసియల్ ప్లానింగ్ ద్వారా భూమిని వ్యవసాయానికి, అడవికి, పట్టణాలకు కేటాయిస్తారు. భూమి రకాలు: ప్రధానంగా అడవులు, గడ్డి భూములు, సాగు భూములు, పట్టణ నిర్మాణిత భూములున్నాయి. పట్టణీకరణ వేగవంతంగా పెరుగుతుంది. వ్యవసాయ భూములను పారిశ్రామిక భూములుగా మార్చడానికి కఠిన నిబంధనలుంటాయి. పర్యావరణానికి ప్రాధాన్యతనిస్తూ భూ వినియోగ విధానాలు అవలంభిస్తున్నారు.చైనాలోనే కాక, వియత్నాం, క్యూబా, ఉత్తర కొరియా, లావోస్‌లలో కూడా ఆదే విధానాలు అమలు చేస్తున్నారు. భూములపై ప్రభుత్వానికి తప్ప ఎవరికి ఎలాంటి హక్కులుండవు. సాగులో ఉన్నవారికి వినియోగపు హక్కులు ఉంటాయి. భూమి సాగుచేయని వారికి ఇతర ఉపాధి సౌకర్యాలు విధిగా కల్పిస్తారు. వ్యవసాయ ఉత్పత్తిని దేశ అవసరాలకు అనుగుణంగా ఉత్పత్తి చేస్తారు. గతంలో క్యూబాలో చెరకు మాత్రమే పండించి పంచదారను వంద కిలోలు రష్యాకు ఎగుమతి చేస్తే రెండువందల కిలోల గోదుమలు దిగుమతి చేసుకునేవారు. ఆ విధంగా రష్యా ఆధారంగా వారి ఆహార సమస్య పరిష్కారం చేసుకున్నారు. కానీ, అమెరికా ఆంక్షల వల్ల ఎగుమతి, దిగుమతులకు ఆంక్షలు పెట్టడంతో చెరుకును తగ్గించి తమ సొంత భూముల్లో క్యూబా రైతులు నేడు తమ అవసరాల మేరకు ఆహారధాన్యాల ఉత్పత్తికి మారారు. సామ్రాజ్యవాద దేశాలు ఎన్ని ఇబ్బందులు కల్పించినా, సోషలిస్టు ఆర్థిక వ్యవస్థకు దెబ్బ తగలకుండా గత డెబ్బయి ఏళ్లుగా ఇదే విధానాలు కొనసాగిస్తున్నారు.అమెరికాతో మూడు దశాబ్దాలు పోరాటం చేసిన వియత్నాం విముక్తి పొందిన తర్వాత భూమిని ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకున్నారు. ఉత్తర వియత్నాం వరకే కాక దక్షిణ వియత్నాం కూడా కలుపుకొని సోషలిస్టు భూ వ్యవస్థను కొనసాగిస్తున్నారు. నేడు ప్రపంచంలో ఏడుశాతం గ్రోత్ రేట్‌తో వియత్నాం తమ అవసరాలు పోగా వ్యవసాయ ఉత్పత్తులు ఎగుమతి చేస్తున్నది. ఎలాంటి ఆస్తులు లేని వారు, కనీసం ఇల్లు లేనివారు ఈ ఐదు సోషలిస్టు ఆర్థిక వ్యవస్థ గల దేశాలలో లేరు. ప్రతి వ్యక్తికి విద్య, వైద్యం, ఆవాసం, కనీస అవసరాలు కల్పించే బాధ్యత ప్రభుత్వాలదే. చివరికి ఉమ్మడి వంటశాలలు పెట్టి అందరికీ శ్రమను తగ్గిస్తున్నారు. ప్రతి గ్రామానికి, పట్టణానికి, వైద్యుడు వెళ్లి సేవలు చేస్తారు. అలాంటి వ్యవస్థను నేడు అమెరికాలో కూడా కోరుకుంటున్నారు. 2026 జనవరిలో డెబ్బయి లక్షల మంది అధ్యక్షుడు ట్రంపునకు వ్యతిరేకంగా "నో కింగ్" అని ప్రజలు అన్ని నగరాల్లో ఆందోళనలు చేశారు. ఇలాంటి నిరసనలు నేడు అన్ని పెట్టుబడిదారీ దేశాలలో పెద్ద ఎత్తున సాగుతున్నాయి. నిర్భందం ప్రయోగించి ఉద్యమాలను అణచడానికి చేస్తున్న ప్రయత్నాలు విఫలమౌతున్నాయి. **భారత్‌లో వ్యవసాయ పరిస్థితి** దేశానికి స్వాతంత్ర్యానంతరం ఎస్టేట్స్ రద్దు చేసినప్పటికీ భూమిని ప్రయివేటుపరంగానే అప్పటి ప్రభుత్వం మార్చింది. నేటికీ అదే విధానం కొనసాగుతున్నది. పెట్టుబడిదారీ విధానంలోని ఆర్థిక దోపిడీ, నిజ ఆదాయాల దోపిడీ వలన మెజార్టీ ప్రజలు భూములు కోల్పోయారు. దీనికితోడు కులాలు, మతాలు అడ్డుపెట్టుకుని భూముల కేంద్రీకరణ సాగించారు. తర్వాత కాలంలో ఎన్ని భూ సంస్కరణల చట్టాలు వచ్చినప్పటికీ వాస్తవ సాగుదారులకు భూములు రాలేదు. నేటికీ పేదలు పెట్టుబడిదారీ వ్యవస్థ విధానంలో భూముల కోల్పోతూనే ఉన్నారు. రియల్ ఎస్టేట్ వ్యాపారులు పాలక వర్గాలకు అత్యంత ప్రేమపాత్రులుగా ఉద్భవించారు. ఎన్ని చట్టాలు చేసినా వాటన్నింటికీ లొసుగులు ఏర్పాటు చేసి లావునీ భూములు, ప్రభుత్వ భూములు, ఫారెస్టు భూములు, పట్టా భూములు పెద్దఎత్తున ఆక్రమణలు చేస్తున్నారు. సీలింగ్ చట్టాలను తుంగలో తొక్కారు.నేడు దేశంలో డెబ్బయి శాతం మంది ప్రజలకు ఎలాంటి భూ వనరులు లేవు. ప్రస్తుతం వారి ఆదాయాన్ని బట్టి భూమి కొనగలిగిన పరిస్థితి కూడా లేదు. మెజారిటీ శ్రామికుల వద్ద భూమి లాంటి ఆస్తులు లేకపోవడంతో దేశ సంపద పెరగడం లేదు. పరిస్థితి ఇలా ఉంటే మన ప్రధాని నరేంద్రమోడీ ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయాల్సింది పోయి కార్పొరేట్‌లకు లాభాలు చేకూర్చే విధానాలు అవలంభిస్తున్నది. తాజాగా అమెరికాతో జరిగిన వాణిజ్య ఒప్పందం కూడా అలాంటిదే. ఇలా చేయడం వల్ల మన ఆర్థిక వ్యవస్థ కుదేలు కాకుంటే ఏమవుతుంది దీని ద్వారా ప్రజలపై భారాలు పెరుగుతాయిగానీ తగ్గుతాయా ఇది భారతదేశానికి సంబంధించిన చరిత్రే కాదు. ఏ దేశ పెట్టుబడిదారీ పాలన చూసినా అర్థమౌతుంది. అందుకే, మారిన పరిస్థితుల్లో సోషలిస్టు ఆర్థిక విధానాలు అన్ని దేశాల్లో అమలు చేయాల్సిన అవసరం ఉంది. దాని కోసం పోరాడాల్సిన బాధ్యత మనందరిది.

- సారంపల్లి మల్లారెడ్డి

# 'హిమంత' ద్వేషం!

అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిశ్వశర్మ చేస్తున్న విద్వేషపూరిత వ్యాఖ్యలు, చేసే హావభావాల ప్రదర్శనలు మతసామరస్యాన్ని తెబ్బతీసే విధంగా ఉన్నాయి. రాజ్యాంగం మీద ప్రమాణం చేసి అధికారంలోకి వచ్చిన వ్యక్తులు నేరుగా ఒక వర్గాన్ని టార్గెట్ చేసుకుని మాట్లాడటం పౌరులను అభద్రతలోకి నెట్టడమే తప్ప వేరేకాదు. అస్సాం యూనిట్ ట్విట్టర్‌లో పోస్టు చేసిన హిమంత వీడియోలో తన చేయిని తుపాకివలే పెట్టి కాల్చేస్తామ న్నట్టుగా అందులో విజువల్ ఉంది. అయితే, అది ముస్లింల మైనార్టీలను టార్గెట్ చేస్తూ దేశం నుంచి వెళ్లగొట్టే కుట్రలో భాగంగా చేసిందేనని విమర్శలు వచ్చాయి. తర్వాత తొలగించినప్పటికీ గతంలో ఆయన చేసిన వ్యాఖ్యలు విభజన ఆలోచనలకు బలాన్ని చేకూర్చాయి. ఒక రాష్ట్రానికి అత్యున్నతమైన పదవిలో ఎన్నికైన వ్యక్తి అన్ని కులాలు, మతాలను సమానంగా చూడాలి, గౌరవించాలి. ఎందుకంటే వారు వేసే అడుగు, చెప్పే మాట ప్రభావితం చేస్తుంది. కానీ, హిమంత పాలన మాత్రం 'విభజించు పాలించు' సూత్రంతో హిందూ, ముస్లింల మధ్య ఐక్యతను విచ్ఛిన్నం చేస్తున్నది. దీన్ని అడ్డుకోకపోతే ఇంతకన్నా దేశానికి వేరే ప్రమాదం ఏమీ ఉండదు!దేశం కుల, మత, ప్రాంత రాజకీ యాలతో అట్టుడుకుతున్నది. గల్లీ నుంచి మొదలుకుంటే ఢిల్లీ దాకా సంఘ్ పరివారం వికటహాసాన్ని ప్రదర్శిస్తున్నది. భిన్నత్వంలో ఏకత్వానికి అడుగడుగునా తూట్లు పొడుస్తూ రాజ్యాంగాన్ని నిలువునా పాతరేస్తున్న విద్వేషి హిమంత బిశ్వశర్మ. అతను మాట్లాడే మాటలు, ఆచరణలో వేసే అడుగులు



ముస్లింలను ద్వితీయశ్రేణి పౌరులుగా చిత్రీకరించేలా ఉంటాయి. ఈ మధ్య కాలంలో చర్చ జరుగు తున్న అంశం 'సర్'. తమ ఓట్లు చోరీ అయ్యాయని ఓటర్లు ఓవైపు ఆందోళన చేస్తుంటే 'ఇది కచ్చితంగా ముస్లిం ఓట్లను తొలగించేందుకు తీసుకొచ్చిందే' అని హిమంత కుండబద్ధలు కొట్టారు. ఆయన గతంలోనూ ముస్లింల సంస్కృతిని ప్రతిబింబించే 'మియా మ్యూజియం'పై చేసిన వ్యాఖ్యలు సామాజిక వాతావరణంలో అనుమానాలు, భయాలు సృష్టించాయి. ముస్లింల జనాభా పెరుగుదలను ఆ వర్గంపైకి నెట్టి అదో నేరంగా చూపించే ప్రయత్నం చేశారు. భూముల విషయంలో కూడా 'ల్యాండ్ జిహాద్' అంటూ వివాదాస్పదంగా మాట్లాడారు. ఇలాంటి వ్యాఖ్యలపై సామాజిక కార్యకర్తలు, ప్రతిపక్ష నేతలు పోలీస్ స్టేషన్లు, కోర్టు పిటిషన్ల దాకా వెళ్లారు.

అయిన ప్పటికీ ఎఫ్ఐఆర్ నమోదు కాలేదంటే అధికార శాసనం ఎలా చెలరేగుతుందో అర్థం చేసుకోవచ్చు.భారతీయ శిక్షాస్మృతి ప్రకారం మతాల మధ్య విద్వేషం రెచ్చగొట్టే వ్యాఖ్యలు శిక్షార్హం. కానీ, నిత్యం హిందూ ముస్లింల మధ్య 'విభజన రేఖ'ను గీస్తూ ప్రజల్లో విద్వేషం రగిలిస్తున్న హిమంత రోజురోజుకూ రెచ్చిపోయి మాట్లాడటం ఆందోళన కలిగిస్తున్నది.

# జెర్సీ మార్చినా తలరాత మారలేదు!



అభిషేక్ శర్మ మూడు మ్యాచ్‌లు ఆడినప్పటికీ ప్రపంచ కప్2026లో తన ఖాతా తెరవలేదు. అమెరికా తో జరిగిన మ్యాచ్‌లో గోల్డెన్ డక్ తర్వాత, అనారోగ్యం కారణంగా నమీబియాతో జరిగిన మ్యాచ్‌కు దూరమయ్యాడు. ఆ తర్వాత పాకిస్తాన్‌తో జరిగిన మ్యాచ్‌లో, బుధవారం నెదర్లాండ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో డకౌట్ అయ్యాడు. ప్రపంచ నంబర్ 1 బ్యాట్స్‌మన్ అభిషేక్ ఇప్పుడు వరుసగా మూడుసార్లు డకౌట్‌గా అవుట్ అయి అవసరం లేని రికార్డు సృష్టించాడు. నెదర్లాండ్స్‌తో జరిగిన మ్యాచ్‌కు ముందు జాతీయ గీతం కోసం అభిషేక్ శర్మ జట్టుతో చేరినప్పుడు, అతను అర్ష్‌దీప్ సింగ్ జెర్సీని ధరించాడు. ఇది అందరి దృష్టిని ఆకర్షించింది, ఆపై అతను మహమ్మద్ సిరాజ్ పేరు ఉన్న జెర్సీని ధరించాడు. గత రెండు మ్యాచ్‌లలో సున్నాకి ఔటైన తర్వాత అభిషేక్ ఇలా చేస్తున్నాడా అని అభిమానులు ఆశ్చర్యపోయారు. అయితే, ఈ జెర్సీ మార్పు కూడా పని చేయలేదు. అభిషేక్ వరుసగా మూడోసారి డకౌట్ అయ్యాడు. నెదర్లాండ్స్ స్పిన్నర్ ఆర్యన్ దత్ వేసిన తొలి ఓవర్లోనే అభిషేక్ బౌలింగ్‌లో ఔటయ్యాడు. అభిషేక్ పెద్ద షాట్ కొట్టాలనుకున్నాడు, కానీ బంతిని జడ్జ్ చేయడంలో విఫలమయ్యాడు.ప్రపంచ నంబర్ 1 టీ20 బ్యాట్స్‌మన్ అభిషేక్ శర్మ టీ20 ప్రపంచ కప్‌లో అత్యధిక డకౌట్‌లు చేసిన భారత బ్యాట్స్‌మన్‌గా నిలిచాడు. ఇప్పుడు అతను ఆశిష్ నెహ్రాతో సమానమైన రికార్డు కలిగి ఉన్నాడు. మొత్తం ఈ జాబితాలో పాకిస్తాన్‌కు చెందిన షాహిద్ అఫ్రిది, శ్రీలంకకు చెందిన తిలకరత్నే దిల్షాన్ అగ్రస్థానంలో ఉన్నారు, వీరిద్దరూ ఐదుసార్లు డకౌట్‌గా ఔటయ్యారు. భారత జట్టు నాలుగు గ్రూప్ దశ మ్యాచ్‌ల్లోనూ విజయం సాధించి సూపర్ 8కి అర్హత సాధించింది. సూపర్ 8లో అభిషేక్ తన పాత ఫామ్‌లోకి తిరిగి వస్తాడని అభిమానులు ఆశిస్తున్నారు. భారత్ తదుపరి మ్యాచ్ ఫిబ్రవరి 22న దక్షిణాఫ్రికాతో జరుగుతుంది. నెదర్లాండ్స్‌తో జరిగే మ్యాచ్‌కు ముందు స్పోర్ట్స్ టుడేలో మాట్లాడుతూ, భారత మాజీ కెప్టెన్ సునీల్ గవాస్కర్ అభిషేక్‌కు కొన్ని సూచనలు చేశారు. అభిషేక్ మొదట సింగిల్స్ స్కోర్ చేయడంపై దృష్టి పెట్టాలని అన్నారు. ఆ తర్వాత, తనదైన శైలిలో బ్యాటింగ్ చేయగలడని అన్నారు. వరుస డకౌట్‌ల తర్వాత శర్మ సోషల్ మీడియాలో తీవ్రంగా ట్రోలింగ్ నడుస్తోంది. అభిషేక్ వరుసగా విఫలమవడంతో, సోషల్ మీడియా మీమ్స్ తో నిండిపోయింది. మూడు మ్యాచ్ ల్లో అభిషేక్ శర్మ డక్ అవుట్ అయిన వీడియో చూసిన తర్వాత, ఒక యూజర్ "అతను జీరో శర్మ!" అని కామెంట్ చేశాడు. మరొక యూజర్, "ఇన్ని సున్నాలు ఉన్నప్పటికీ అతను ఇంకా జట్టులో ఎందుకు ఉన్నాడు" అని ప్రశ్నించారు. మరొక యూజర్, "అతన్ని బయటకు పంపండి, అతను కేవలం పేపర్ క్రాకర్!" అని అన్నారు. మరొక యూజర్, "సోదరా, అభిషేక్ పై ఎవరైనా భూతవైద్యం చేశారా" అని వ్యాఖ్యానించారు. మరొక యూజర్, "అతను మంచివాడైతే, అతను మరింత పైకి ఎదుగుతాడు, లేకపోతే, అతను జీరో అవుతాడు. అతను చిన్న మ్యాచ్ ఆటగాడు" అని వ్యాఖ్యానించారు. చాలా మంది అభిమానులు కూడా అభిషేక్ శర్మకు మద్దతుగా నిలిచారు. ఒక యూజర్, "అభిషేక్ శర్మ తిరిగి ఆడతాడు, నమ్మకం ఉంచు" అని వ్యాఖ్యానించారు. మరొక యూజర్, "కొన్నిసార్లు ఫామ్ లేకుండా ఉంటుంది, అదృష్టం మీకు అనుకూలంగా ఉండదు; మీ ప్రతిభను నమ్మండి, అతను కచ్చితంగా తిరిగి ఆడతాడు" అని వ్యాఖ్యానించారు. మరొక యూజర్, "అభిషేక్ ను ట్రోల్ చేయవద్దు, అతను త్వరలో తిరిగి విజృంభిస్తాడు "



# టీమిండియాకు సెహ్వాగ్ వార్నింగ్

ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026 టోర్నీలో వరుస విజయాలతో జోరు మీదున్న టీమిండియాను మాజీ డాషింగ్ ఓపెనర్ వీరేంద్ర సెహ్వాగ్ హెచ్చరించాడు. సూపర్-8 దశలో అసలు సిసలు సవాల్ ఎదురువుతుందని తెలిపాడు. ఇప్పటి వరకు టీమిండియాకు గట్టి పోటీ ఎదురవ్వలేదని, బౌలింగ్ విభాగం బలహీనంగా కనిపిస్తుందన్నాడు. బౌలింగ్‌పై తక్షణ సమీక్ష చేయాలని సూచించారు.నెదర్లాండ్స్‌తో బుధవారం జరిగిన మ్యాచ్‌లో టీమిండియా 17 పరుగుల తేడాతో విజయం సాధించి అజేయంగా సూపర్-8కు చేరిన సంగతి తెలిసిందే. అయితే ఈ మ్యాచ్‌లో నెదర్లాండ్స్ 176 పరుగులు చేయడం భారత బౌలింగ్ బలహీనతను బయటపెట్టిందని వీరేంద్ర సెహ్వాగ్ అభిప్రాయపడ్డాడు.'ఇప్పటి వరకు భారత్‌కు అసలైన సవాలు ఎదురవ్వలేదు. తొలి మ్యాచ్‌లో తడబడినా.. తర్వాత నిలకడైన ఆటతీరు కనబరిచింది. అసలైన పరీక్ష సూపర్ 8 దశలోనే ఎదురుకానుంది. నెదర్లాండ్స్‌తో మ్యాచ్‌లో భారత్ 193 పరుగులు చేసినా.. 176 పరుగులు సమర్పించుకుంది. బలమైన బ్యాటింగ్ లైనప్ కలిగిన జట్టు బౌలింగ్ విభాగంపై ఫోకస్ పెట్టాలి.బౌలింగ్ విభాగం బలోపేతం చేయడంపై సమాలోచనలు చేయాలి. అభిషేక్ శర్మ, శివమ్ దూబే వంటి పార్ట్‌టైమ్ బౌలర్లను పెద్ద జట్లపై వాడటం ప్రమాదం. వారు ఒక ఓవర్‌లో 15 పరుగులు ఇస్తే మ్యాచ్ మూమెంటమ్ మారిపోతుంది. కాబట్టి భారత్ ఎట్టి పరిస్థితుల్లో ఇలాంటి రిస్కులు తీసుకోకూడదు.'అని వీరేంద్ర సెహ్వాగ్ సూచించాడు. నెదర్లాండ్స్‌తో జరిగిన చివరి లీగ్ మ్యాచ్‌లో భారత్ ఏడుగురు బౌలర్లను ఉపయోగించింది. ప్రధాన బౌలర్లు బుమ్రా, అర్ష్‌దీప్ సింగ్, వరుణ్ చక్రవర్తి 9 ఓవర్లలో 53 పరుగులు ఇవ్వగా.. ఇతర బౌలర్లు 11 ఓవర్లలో ఏకంగా 123 పరుగులు సమర్పించుకున్నారు. ఇది ఆందోళన కలిగిస్తోంది. అయితే మ్యాచ్ అనంతరం ఈ వ్యవహారంపై సూర్యకుమార్ యాదవ్ స్పందించాడు. మంచు ప్రభావం కారణంగా తమ బౌలర్లు పరుగులిచ్చుకున్నారని వెనకేసుకొచ్చాడు. సూపర్ 8 దశకు ముందు అందరికీ బౌలింగ్ ప్రాక్టీస్ కల్పించాలనే ఉద్దేశంలో బౌలింగ్ చేయించామని వివరణ ఇచ్చాడు. సూపర్ 8 దశలో టీమిండియా తమ తొలి పోరును పటిష్టమైన సౌతాఫ్రికాతో ఆదివారం అహ్మదాబాద్ వేదికగా ఆడనుంది.



# చరిత్ర సృష్టించిన హర్మన్ ప్రీత్ కౌర్..!

టీమిండియా ఉమెన్స్ టీమ్ కెప్టెన్ హర్మన్ ప్రీత్ కౌర్ అరుదైన ఘనత సాధించింది. మహిళల అంతర్జాతీయ క్రికెట్‌లో అత్యధిక మ్యాచ్‌లు ఆడిన ప్లేయర్‌గా చరిత్ర సృష్టించింది. గురువారం కాన్‌బెర్రా వేదికగా ఆస్ట్రేలియాతో జరిగిన రెండో టీ20 మ్యాచ్ ద్వారా.. హర్మన్ ప్రీత్ ఈ ఘనత అందుకుంది. ఈ క్రమంలో ఆమె న్యూజిలాండ్ స్టార్ ప్లేయర్ సుజీ బేట్స్ రికార్డును బ్రేక్ చేసింది. బేట్స్ ఇప్పటి వరకు అంతర్జాతీయ క్రికెట్‌లో న్యూజిలాండ్ తరుపున 355 మ్యాచ్‌లు ఆడింది. ఇక హర్మన్ విషయానికి వస్తే.. ఆస్ట్రేలియాతో రెండో టీ20 మ్యాచ్ భారత మహిళా కెప్టెన్‌కు 356వ అంతర్జాతీయ మ్యాచ్.2009 మార్చి 7న పాకిస్తాతో జరిగిన మ్యాచ్ ద్వారా అంతర్జాతీయ క్రికెట్‌లో అరంగ్రేటం చేసింది హర్మన్ ప్రీత్ కౌర్. ఆమె ఇప్పటి వరకు భారత్ తరుపున 6 టెస్టులు, 161 వన్డేలు, 189 టీ20 మ్యాచ్‌లు ఆడింది. టెస్టుల్లో 200 పరుగులు, వన్డేల్లో 4409 పరుగులు, టీ20ల్లో 3784 పరుగులు చేసింది. అంతేకాకుండా టెస్టుల్లో 12 వికెట్లు, వన్డేల్లో 31 వికెట్లు, టీ20ల్లో 32 వికెట్లు తీసింది.మహిళల అంతర్జాతీయ క్రికెట్‌లో అత్యధిక మ్యాచ్‌లు ఆడిన ప్లేయర్లు వీళ్లే.. 1. హర్మన్ ప్రీత్ కౌర్ (భారత్) - 356 మ్యాచ్‌లు 2. సుజీ బేట్స్ (న్యూజిలాండ్)- 355 మ్యాచ్‌లు3. ఎల్లీస్ పెర్రీ (ఆస్ట్రేలియా) -- 349 మ్యాచ్‌లు 4. మిథాలీ రాజ్ (భారత్) -- 333 మ్యాచ్‌లు 5. సోఫీ డివైన్ (న్యూజిలాండ్) -- 305 మ్యాచ్‌లు 6. హీథర్ నైట్ (ఇంగ్లాండ్) -- 303 మ్యాచ్‌లు

# చరిత్ర సృష్టించిన వరుణ్ చక్రవర్తి..



టీమిండియా స్టార్ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి చరిత్ర సృష్టించాడు. అంతర్జాతీయ టీ20ల్లో వరుసగా అత్యధిక మ్యాచ్‌ల్లో వికెట్లు తీసిన తొలి భారత స్పిన్నర్‌గా నిలిచాడు. ఈ క్రమంలో టీమిండియా స్టార్ పేసర్ అర్ష్‌దీప్ సింగ్ రికార్డ్‌ను సమం చేశాడు. ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026లో భాగంగా నెదర్లాండ్స్‌తో అహ్మదాబాద్ వేదికగా జరిగిన మ్యాచ్‌లో మూడు వికెట్లు తీయడం ద్వారా వరుణ్ చక్రవర్తి ఈఫీట్ సాధించాడు.వరల్డ్ నెంబర్ వన్ టీ20 బౌలర్ అయిన వరుణ్ చక్రవర్తి.. తన మిస్టరీ స్పిన్‌తో నెదర్లాండ్స్ పతనాన్ని శాసించాడు. పవర్ ప్లే ఆఖరి ఓవర్ నాలుగో బంతికి నెదర్లాండ్స్ ఓపెనర్ మాక్స్ ఓ డౌడ్‌ను క్లీన్ బౌల్డ్ చేయడం ద్వారా వరుణ్ చక్రవర్తి ఈ రికార్డ్ నమోదు చేశాడు. అంతర్జాతీయ టీ20ల్లో వరుణ్ చక్రవర్తికి వరుసగా 17వ మ్యాచ్‌లో దక్కిన వికెట్ ఇది.అర్ష్‌దీప్ సింగ్ జూన్ 2024 నుంచి డిసెంబర్ 2025 మధ్య భారత్ తరఫున వరుసగా 17 మ్యాచ్‌ల్లో కనీసం ఒక వికెట్ తీసాడు. వరుణ్ చక్రవర్తి ఈ రికార్డ్‌ను సమం చేశాడు. అతను 2025 నుంచి తాజా మ్యాచ్ వరకు వరుసగా 17 మ్యాచ్‌ల్లో వికెట్లు పడగొట్టాడు. ఈ 17 మ్యాచ్‌ల్లో వరుణ్ చక్రవర్తి మొత్తం 31 వికెట్లు పడగొట్టాడు. ఈ జాబితాలో వరుణ్ చక్రవర్తి, అర్ష్‌దీప్ సింగ్ తర్వాత ఆశిస్ నెహ్రా ఉన్నాడు. అతను వరుసగా 13 మ్యాచ్‌ల్లో కనీసం ఒక వికెట్ తీసాడు. ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026 టోర్నీలో వరుణ్ చక్రవర్తి మెరుగైన ప్రదర్శన కనబరుస్తున్నాడు. అమెరికాపై ఒక వికెట్, నమీబియాపై మూడు వికెట్లు, పాకిస్థాన్‌పై రెండు, నెదర్లాండ్స్‌పై 3 వికెట్లు తీసాడు. మొత్తం నాలుగు మ్యాచ్‌ల్లో 9 వికెట్లు పడగొట్టాడు. నెదర్లాండ్స్ మ్యాచ్‌లో 3 ఓవర్లు మాత్రమే బౌలింగ్ చేసిన వరుణ్ చక్రవర్తి 14 పరుగులు మాత్రమే ఇచ్చి 3 వికెట్లు తీసాడు. వరుణ్ చక్రవర్తికి సూర్య ఫుట్ కోటా ఓవర్లు ఇవ్వడం లేదు. సూపర్ 8కు ముందు అతన్ని దాచిపెట్టే ప్రయత్నం చేస్తున్నాడు. అతని మిస్టరీ బౌలింగ్‌ను ప్రత్యర్థులు ఛేదించవద్దనే ఉద్దేశంతో సూర్య ఇలా చేస్తున్నాడు.

**• భారత మహిళల ఆస్ట్రేలియా పర్యటన**

# రెండో టీ20లో ఆసీస్ విజయం



ఆస్ట్రేలియా పర్యటనలో రెండో టీ20లో భారత్ మహిళల జట్టుకు ఓటమి ఎదురైంది. మూడు టీ20ల సిరీస్‌లో భాగంగా కాన్‌బెర్రా వేదికగా గురువారం జరిగిన రెండో మ్యాచ్‌లో ఆస్ట్రేలియా 19 పరుగుల తేడాతో విజయం సాధించింది. 164 పరుగుల ఛేదనలో టీమ్‌ఇండియా ఓవర్లన్నీ ఆడి 9 వికెట్లు కోల్పోయి 144 పరుగులే చేసింది. కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ (36 పరుగులు) టాప్ స్కోరర్. ఆసీస్ బౌలర్లలో అష్లీ గార్డ్‌నర్ 3, కిమ్ గార్త్, అనబెల్ సుదర్లాండ్, సోఫీ తలో 2 వికెట్లు దక్కించుకున్నారు. ఛేదనను భారత్ ఘనంగానే ఆరంభించింది. ఓపెనర్లు షఫాలీ వర్మ (29 పరుగులు, 23 బంతుల్లో), స్మృతి మంధాన (31 పరుగులు, 24 బంతుల్లో) మంచి ఆరంభమే ఇచ్చారు. తొలి వికెట్‌కు ఈ ఇద్దరూ 50 పరుగులు జోడించారు. అయితే 6.4 వద్ద షఫాలీని సోఫీ ఔట్ చేసి ఆసీస్‌కు బ్రేక్ ఇచ్చింది. ఆ తర్వాత కాసేపటికే జెమిమా రోడ్రిగ్స్ (4 పరుగులు) స్వల్ప స్కోర్‌కే పెవిలియన్ చేరింది. 10వ ఓవర్లో స్మృతి కూడా ఔట్ కావడంతో భారత్ సమం ఇన్నింగ్స్ ముగిసేలోపు 71 పరుగులకే మూడు వికెట్లు కోల్పోయింది. ఈ దశలో కెప్టెన్ హర్మన్ బాధ్యతగా ఆడింది. రిచా ఘోష్ (19 పరుగులు) తో కలిసి భాగస్వామ్యం నిర్మించే ప్రయత్నం చేసింది. ఈ ఇద్దరు మరో వికెట్ పడకుండా జాగ్రత్తగా ఆడుతూ జట్టును విజయం దిశగా నడిపించారు. దీంతో 16 ఓవర్లు ముగిసే సరికి టీమ్‌ఇండియా 123-3 తో నిలిచింది. హర్మన్, రిచా ఉండడంతో భారత్ విజయంపై ధీమాగా ఉంది. అప్పటికి భారత్ విజయానికి 4 ఓవర్లలో 44 పరుగులు కావాలి. 17వ ఓవర్లో మూడో బంతికి హర్మన్ ఫోర్ బాదడంతో పార్ట్‌నర్‌షిప్ 50 పరుగులు కంప్లీట్ అయ్యింది. ఆ తర్వాతే ఆసీస్ గేరు మార్చింది. వరుస వికెట్లు తీసి భారత్‌ను తీవ్రంగా దెబ్బకొట్టింది. అదే ఓవర్ ఐదో బంతికి హర్మన్‌ను కిమ్ గార్త్ ఔట్ చేసింది. ఆ తర్వాత చివరి మూడు ఓవర్లలో 37 పరుగులు కావాలి. అయితే 18వ ఓవర్లో 3 పరుగులే రావడమే కాకుండా భారత్ రిచా, దీప్తి వికెట్లు కోల్పోయింది. దీంతో భారత్ ఓటమి దాదాపు ఖరారైపోయింది. ఆ తర్వాత 19వ ఓవర్లో రెండు, 20వ ఓవర్లో 1 వికెట్ పడింది. చివరి రెండు బంతులకు సిక్స్, ఫోర్ బాదిన క్రాంతి గౌడ్ ఓటమి అంతరాన్ని తగ్గించింది.తొలుత బ్యాటింగ్ చేసిన ఆసీస్ మహిళల జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 163 పరుగులు చేసింది. ఓపెనర్ జార్జియా వోల్ (88 పరుగులు) సూపర్ హాఫ్ సెంచరీతో మెరిసింది. బెత్ మూనీ (46 పరుగులు) రాణించింది.

# చెమటోడ్చి గెలిచారు..



2026 ఐసీసీ టీ20 ప్రపంచకప్ గ్రూప్ దశను టీమిండియా అజేయంగా ముగించింది. అహ్మదాబాద్‌లోని నరేంద్రమోదీ స్టేడియం వేదికగా జరిగిన చివరి గ్రూప్ మ్యాచ్‌లో నెదర్లాండ్స్‌పై భారత్ 17 పరుగుల తేడాతో గెలుపొందింది. ఈ విజయంతో టీమిండియా గ్రూప్ స్టేజ్‌లో ఒక్క ఓటమి కూడా లేకుండా సూపర్ 8 రౌండ్‌కు దూసుకెళ్లింది. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ చేసిన టీమిండియాకు ఆరంభంలోనే ఎదురుదెబ్బ తగిలింది. స్టార్ ఓపెనర్ అభిషేక్ శర్మ తన వైఫల్యాల పరంపరను కొనసాగిస్తూ వరుసగా మూడో మ్యాచ్‌లోనూ డక్ అవుట్ అయ్యాడు. మరో ఓపెనర్ ఇషాన్ కిషన్ కూడా అనూహ్యంగా బౌల్డ్ అయ్యాడు. ఈ దశలో కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్(34 పరుగులు) తిలక్ వర్మ (31 పరుగులు) ఇన్నింగ్స్‌ను ముందుకు నడిపించారు. తిలక్ అవుటైన తర్వాత క్రీజులోకి వచ్చిన శివమ్ దూబే మొదట్లో ఆచి తూచి ఆడి, ఆ తర్వాత గేర్ మార్చి నెదర్లాండ్స్ బౌలర్లపై విరుచుకుపడ్డాడు. కేవలం 25 బంతుల్లోనే తన అర్ధశతకాన్ని పూర్తి చేసుకున్నాడు. మొత్తం 31 బంతులు ఎదుర్కొని నాలుగు ఫోర్లు, ఆరు సిక్సర్లతో 66 పరుగులు చేసి జట్టుకు భారీ స్కోరు అందించడంలో కీలక పాత్ర పోషించాడు.

# జింబాబ్వే ఏకంగా టాప్‌లోకి..

టీ20 ప్రపంచకప్‌లో సంచలన ప్రదర్శనతో జింబాబ్వే జట్టు అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. ముఖ్యంగా టీ20 ప్రపంచకప్ 2026లో ఆ జట్టు వరుస విజయాలతో బలమైన పోటీదారుగా ఎదుగుతోంది. గ్రూప్ దశలో అంచనాలను తారుమారు చేస్తూ ముందుకు దూసుకెళ్తున్న జింబాబ్వే తాజాగా మరో కీలక విజయాన్ని ఖాతాలో వేసుకుంది. కొలంబోలోని ఆర్. ప్రేమదాస స్టేడియం వేదికగా జరిగిన గ్రూప్ మ్యాచ్‌లో శ్రీలంక క్రికెట్ జట్టును జింబాబ్వే 6 వికెట్ల తేడాతో ఓడించింది. ముందుగా బ్యాటింగ్ చేసిన శ్రీలంక 20 ఓవర్లలో 7 వికెట్లకు 178 పరుగులు చేసింది. ఆ తర్వాత లక్ష్యాన్ని ఛేదించేందుకు దిగిన జింబాబ్వే క్రికెట్ జట్టు చక్కటి బ్యాటింగ్‌తో చివరి ఓవర్ వరకు పోరాడి విజయాన్ని అందుకుంది. ఈ విజయానికి ప్రధాన కారణం జింబాబ్వే కెప్టెన్ సికందర్ రజా అద్భుత ఇన్నింగ్స్. అతడి దూకుడైన 45 పరుగులతో జట్టుకు బలమైన ఆధారం ఇచ్చారు. అలాగే బ్రియన్ బెన్నెట్ అజేయంగా 63 పరుగులు చేసి మ్యాచ్‌ను ముగించాడు. ఈ ఇద్దరి భాగస్వామ్యం మ్యాచ్ మలుపుతిప్పింది.



శుక్రవారం,
ఫిబ్రవరి 20, 2026
భవిష్యత్ ప్రజాపాలన
తెలుగు దినపత్రిక







# అందరి పెదాలపై నవ్వులు పూయించే చిత్రం

హీరో సత్యదేవ్ తన కొత్త చిత్రానికి శ్రీకారం చుట్టారు. సత్యదేవ్ నటిస్తున్న 15వ చిత్రమిది. ఈ చిత్రాన్ని త్రిశూల్ విజినరీ స్టూడియోస్ బ్యానర్ పై బి.నరేంద్ర రెడ్డి నిర్మిస్తున్నారు. పూర్తి ఎంటర్ టైనింగ్ స్క్రిప్ట్ తో దర్శకుడు లక్ష్మీనారాయణ పుట్టంచెట్టి రూపొందిస్తున్నారు. ఈ సినిమాలో ఫరియా అబ్దుల్లా నాయికగా నటిస్తోంది. బుధవారం హైదరాబాద్ రామానాయుడు స్టూడియోలో ఈ మూవీ పూజా కార్యక్రమాలతో ఘనం గా ప్రారంభమైంది. ఈ ప్రారంభోత్సవానికి బ్లాక్ బస్టర్ డైరెక్టర్ అనిల్ రావిపూడి ముఖ్య అతిథిగా హాజరై హీరో హీరోయిన్లపై క్లాప్ ఇచ్చారు. యంగ్ ప్రొడ్యూసర్ వంశీ నందిపాటి కెమెరా స్విచ్ ఆన్ చేశారు. లక్ష్మీనారాయణ పుట్టంచెట్టి ఫస్ట్ షాట్ కు డైరెక్షన్ చేశారు. ఈ సందర్భంగా డైరెక్టర్ లక్ష్మీ నారాయణ పుట్టంచెట్టి మాట్లాడుతూ "అందరి పెదాలపై నవ్వులు పూయించే చిత్రమిది. త్వరలోనే రెగ్యులర్ షూటింగ్ కు వెళ్తున్నాం. రామ్ మిరియాల మా సినిమాకు మంచి మ్యూజిక్ చేస్తున్నారు"అని అన్నారు

# 'ఉస్తాద్ భగత్ సింగ్' నుంచి సెకండ్ సింగిల్ ప్రోమో రిలీజ్

పవర్ స్టార్ పవన్ కల్యాణ్ అభిమానులకు 'ఉస్తాద్ భగత్ సింగ్' చిత్ర బృందం నుంచి మరో అప్ డేట్ వచ్చేసింది. ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఈ సినిమాలోని రెండో పాట ప్రొమోను మేకర్స్ నేడు విడుదల చేశారు.'ఆరా ఆఫ్ ఉస్తాద్' పేరుతో వస్తున్న ఈ రెండో పాట ప్రొమోను గురువారం విడుదల చేశారు. ఈ పూర్తి లిరికల్ వీడియోను ఫిబ్రవరి 22న విడుదల చేయనున్నట్లు మేకర్స్ తెలిపారు. ఈ పాటకు ఆస్కార్ అవార్డు గ్రహీత చంద్రబోస్ సాహిత్యం అందించగా, రాక్‌స్టార్ దేవి శ్రీ ప్రసాద్ స్వరాలు సమకూర్చారు. ఇక, ఈ చిత్రాన్ని మార్చి 26న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేయనున్నట్లు నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ అధికారికంగా ప్రకటించింది. 'గబ్బర్ సింగ్' వంటి ఇండస్ట్రీ హిట్ తర్వాత పవన్ కల్యాణ్, దర్శకుడు హరీశ్ శంకర్ కాంబినేషన్‌లో వస్తున్న సినిమా కావడంతో దీనిపై అంచనాలు ఆకాశాన్నంటుతున్నాయి.ఈ సినిమాలో పవన్ కల్యాణ్ సరసన శ్రీలీల, రాశీ ఖన్నా హీరోయిన్లుగా నటిస్తున్నారు. ఆర్. పార్తిబన్, అశుతోష్ రాణా, గౌతమి తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. వేసవి సీజన్‌లో రాబోతున్న తొలి పెద్ద సినిమా ఇదే కావడంతో బాక్సాఫీస్ వద్ద సందడి ఖాయమని అభిమానులు భావిస్తున్నారు.





: రానా

# జీవితంలో ఒంటరిగా ఉండడం అదే తొలిసారి

'బాహుబలి' చిత్రంలో భల్లాలదేవ పాత్రతో ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన రానా దగ్గుబాటి, ఆ సినిమా కోసం తన శారీరక రూపాన్ని పూర్తిగా మార్చుకున్న విషయం తెలిసిందే. అయితే ఆ తర్వాత తన జీవితంలో జరిగిన అనూహ్య పరిణామాల గురించి తాజాగా ఒక ఇంటర్వ్యూలో ఆయన భావోద్వేగంగా మాట్లాడారు. అన్నింటికంటే ఆరోగ్యం ముఖ్యమని నాకు ఆ సమయంలోనే తెలిసిందని పేర్కొన్నారు. తనకు తీవ్రమైన ఆరోగ్య సమస్య ఉందని తెలిసినప్పుడు నిజంగా షాక్ అయ్యానని రానా పేర్కొన్నారు. సర్జరీ కోసం అమెరికాకు వెళ్లాల్సి వచ్చిందని, కుటుంబాన్ని విడిచి కొన్ని రోజులు ఒంటరిగా గడపడం తన జీవితంలో అదే మొదటిసారి అని వివరించారు. ఆ సమయంలోనే 'నేనెవరు?' అనే ప్రశ్నకు సమాధానం దొరికిందన్నారు. అప్పటి నుంచి జీవితాన్ని కొత్త కోణంలో చూస్తున్నానని రానా తెలిపారు. ఆరోగ్య సమస్య తెలిసిన తర్వాత అప్పటికే అంగీకరించిన కొన్ని ప్రాజెక్టులను వదులుకోవాల్సి వచ్చిందన్నారు. అందులో ఒక రెజ్లర్ కథ కూడా ఉందని వెల్లడించారు. శారీరకంగా వచ్చిన మార్పుల వల్ల ఆ పాత్రలకు తాను సరిపోనని భావించి, తీసుకున్న అడ్వాన్స్‌ను సైతం నిర్మాతలకు తిరిగి ఇచ్చేశానని తెలిపారు. అమెరికా నుంచి భారత్‌కు తిరిగి వస్తుండగా ఓ ఇమిగ్రేషన్ అధికారి తనను గుర్తించి కింగ్ భల్లాల దేవ అని పిలవడంతో 'బాహుబలి' రోజుల్ని మళ్లీ గుర్తుచేసుకున్నానని ఆనందం వ్యక్తం చేశారు.

**'వరుణ్ తేజ్‌లో నన్ను చూసుకున్నా'**

రానా మాట్లాడుతూ.. తన స్నేహితుడు వరుణ్ తేజ్ ఒక రోజు పరామర్శించేందుకు వచ్చాడని, అతను కూడా తన లాగే ఎత్తుగా, ఫిట్‌గా ఉంటాడన్నారు. ఆ రోజు అతడిలో తాను చూసుకున్నానని, తను చేయాల్సిన కొన్ని సినిమాలను వరుణ్‌కు ఇవ్వాలా? అని కూడా అనిపించిందన్నారు. గతంలో తనకు కిడ్నీ సమస్యలు ఉన్నాయని రానా వెల్లడించిన సంగతి తెలిసిందే. కుడి కన్నుకూ శస్త్రచికిత్స జరిగింది. సోలో హీరోగా సినిమా వచ్చి చాలా కాలమైనా, వివిధ ప్రాజెక్టుల్లో కీలక పాత్రలు పోషిస్తూ కెరీర్‌ను ముందుకు తీసుకెళ్తున్నారు. ఇటీవల వెట్టాయాన్ చిత్రంలో రజినీకాంత్‌తో కలిసి నటించారు. అలాగే 'స్పై', 'మిరాయ్', 'కాంత', 'పరాశక్తి' చిత్రాల్లో అతిథి పాత్రల్లో కనిపించారు. నిర్మాతగా కూడా బిజీగా ఉన్నారు. 'హను -మాన్' సీక్వెల్ అయిన జై హనుమాన్‌లో రానా కీలక పాత్రలో నటించే అవకాశాలు ఉన్నాయని సినీ వర్గాల టాక్.







# అండర్ 18... ఐశ్వర్య రాజేశ్ కొత్త సినిమా

ప్రముఖ నటి ఐశ్వర్య రాజేశ్, నటుడు విక్రాంత్ ప్రధాన పాత్రలలో తెరకెక్కుతున్న కొత్త చిత్రానికి 'అండర్ 18' అనే టైటిల్‌ను ఖరారు చేశారు. ఈ సినిమా టైటిల్ లుక్‌ను ప్రముఖ దర్శకుడు వెట్రిమారన్ ఆవిష్కరించడం విశేషం. ఈ చిత్ర దర్శకుడు కార్తీక్ పెరుమాల్‌సామి గతంలో వెట్రిమారన్ దగ్గర అసోసియేట్ డైరెక్టర్‌గా పనిచేశారు.

ఎస్ఆర్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై బి. జగదీశ్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. 'మద్రాస్‌కారన్' విజయం తర్వాత ఈ సంస్థ నిర్మిస్తున్న చిత్రమిది. 'అండర్ 18' సినిమా వాస్తవ సంఘటనల ఆధారంగా తెరకెక్కుతున్న ఒక ఎమోషనల్ క్రైమ్ డ్రామా అని చిత్ర యూనిట్ తెలిపింది. నేరం కారణంగా ప్రభావితమైన ఒక కుటుంబం యొక్క భావోద్వేగాలను, క్రైమ్ ప్రపంచంలోని క్రూరమైన కోణాలను ఈ సినిమాలో చూపించనున్నట్లు తెలుస్తోంది. తమిళనాడులోని అంతగా వెలుగులోకి రాని కొన్ని నేరాల నేపథ్యాన్ని దర్శకుడు ఈ కథ కోసం ఎంచుకున్నారని సమాచారం.సామాజిక వాస్తవికత, కుటుంబ భావోద్వేగాల కలబోతగా ఈ చిత్రం ప్రేక్షకులను ఆకట్టుకుంటుందని మేకర్స్ ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఈ చిత్రంలో కిశోర్‌తో పాటు పలువురు ప్రముఖ నటులు కీలక పాత్రలలో కనిపించనున్నారు. త్వరలోనే ఈ సినిమా షూటింగ్ ప్రారంభం కానుంది. హోసూర్, చెంగల్పట్టు, చెన్నైలోని వాస్తవ లొకేషన్లలో చిత్రీకరణ జరపనున్నారు.ఈ చిత్రానికి ప్రముఖ సినిమాటోగ్రాఫర్, దర్శకుడు వేల్‌రాజ్ కెమెరామ్యాన్‌గా పనిచేస్తుండగా, సామ్ సి.ఎస్. సంగీతం అందిస్తున్నారు. ఇళంగో కృష్ణన్, కార్తీక్ నేతా పాటలకు సాహిత్యం అందిస్తున్నారు.

# రాకింగ్ స్టార్ యష్ 'టాక్సిక్' టీజర్ వచ్చేస్తోంది..

కన్నడ రాకింగ్ స్టార్ యష్ నటించిన క్రేజీ పాన్ ఇండియా మూవీ టాక్సిక్. ఈ సినిమాపై భారీ అంచనాలు ఉన్నాయి. ఇటీవల విడుదల ఈ మూవీ గ్లింప్స్ సెన్సేషన్ సృష్టించింది. దీంతో ఈ మూవీపై సినీ ప్రేక్షకుల్లో ఆసక్తి నెలకొంది. ఈ క్రమంలో మూవీ మేకర్స్ నుంచి మరో అప్డేట్ వచ్చింది. ఈ సినిమా ప్రమోషన్స్ లో భాగంగా టీజర్ ను విడుదలో చేయబోతున్నారు. రేపు(ఫిబ్రవరి 20) ఉదయం 9.35 గంటలకు టాక్సిక్ టీజర్ విడుదల చేయనున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా పోస్టర్ ను వదిలారు. ఈ సినిమాలో లేడీ సూపర్ స్టార్ నయన తార, బాలీవుడ్ హాట్ బ్యూటీ కియారా అద్వానీ, కన్నడ హీరోయిన్ రుక్మిణి వసంత్ తోపాటు మరో బాలీవుడ్ నటి కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఇప్పటికే వీరికి సంబంధించిన పోస్టర్స్ విడుదల చేయగా సినిమాపై హైప్ ను క్రియేట్ చేశాయి. కాగా, మార్చి 19న ప్రపంచ వ్యాప్తంగా ఈ మూవీ థియేటర్లలో పెద్ద ఎత్తున విడుదల కానుంది.



# ఆ డైరెక్టర్‌తోనే హీరోగా ఎంట్రీ ఇవ్వాలి.. కానీ: దేవిశ్రీ ప్రసాద్

ప్రముఖ సంగీత దర్శకుడు దేవిశ్రీ ప్రసాద్ హీరోగా త్వరలో వెండితెరకు పరిచయం కానున్నారనే విషయం తెలిసిందే. 'ఎల్లమ్మ' అనే సినిమాతో ఆయన హీరోగా ఎంట్రీ ఇవ్వనున్నారు. అయితే దేవిశ్రీ ప్రసాద్ ఈ సినిమా కంటే ముందే మరో డైరెక్టర్‌తో సినిమా చేయాల్సి ఉంది.. కానీ, అది జరగలేదట. ఆ డైరెక్టర్ మరెవరో కాదు.. సుకుమార్. సుకుమార్, దేవిశ్రీల మధ్య ఉన్న అనుబంధం గురించి అందరికీ తెలిసిందే. సుకుమార్ ప్రతీ సినిమాకి డిఎస్‌పినే సంగీత దర్శకుడు. ఈ నేపథ్యంలో దేవిని హీరోగా పరిచయం చేయాలని సుకుమార్ భావించారట. కానీ, అదే సమయానికి దేవి తండ్రి చనిపోవడంతో ఆ ప్రాజెక్టు ముందుకు సాగలేదని దేవిశ్రీ ఓ ఇంటర్వ్యూలో చెప్పారు.ఇప్పుడు 'బలగం' సినిమాతో సూపర్ డైరెక్టర్‌గా గుర్తింపు తెచ్చుకున్న వేణు యెల్దండి డైరెక్షన్‌లో దేవిశ్రీ ప్రసాద్ హీరోగా పరిచయం కానున్నారు. కొద్ది రోజుల క్రితమే విడుదలైన ఈ సినిమా గ్లింప్స్‌కి మంచి రెస్పాన్స్ వచ్చింది. దైవిక అంశాలతో ముడిపడిన ఈ గ్రామీణ నేపథ్య చిత్రంలో దేవిశ్రీ ఓ డప్పు కళాకారుడిగా కనిపించనున్నారు. అయితే నటన విషయంలో తనను దర్శకులు త్రివిక్రమ్, హరీశ్ శంకర్, నిర్మాత దిల్ రాజు తదితరులు ప్రోత్సాహించారని దేవి శ్రీ వెల్లడించారు.



Edited,Printed,Published and Owend by CHITLA DIVYA ,Printed at POTHUGANTI RACHANA , G2, TSRINIVAS, ROAD NO : 4 , RANGAREDDY , Hyderabad- 500035 . Published at H.NO : 177/P , PLOT NO : 402 ANJAMMA RESIDENCY , MANIKONDA , Hyderabad - 500089, Telangana. Editor : CHITLA VIJAYKUMAR REDDY , RNI : TGTEL/26/A0153 e-mail : bhavishyatprajapalana@gmail.com , Cell : 81061 86888

## ఆణిముత్యం

ఒకరిని ఓడించడం సులభమేగానీ
ఒకరి మనసు గెలవడమే చాలా కష్టం

– అబ్దుల్ కలాం


భవిష్యత్ ప్రజాపాలన
తెలుగు దినపత్రిక

అనుబంధ సంచిక

శుక్రవారం, ఫిబ్రవరి 20, 2026  పేజీలు : 08


# చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు




వివరాలు 3లో






ఈనెల 26 నుంచి ప్రారంభమయ్యే

## బడ్జెట్ సమావేశాల్లో హామీల అమలుకు నిధులు కేటాయించాలి



వివరాలు 4లో



వివరాలు 2లో


## ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న రేవంత్ సర్కార్.. కాంగ్రెస్ తొత్తులుగా మారిన పోలీసులు మూల్యం చెల్లించక తప్పదు..

- మాజీ మంత్రి హరీష్ రావు

భవిష్యత్ ప్రజాపాలన
తెలుగు దినపత్రిక



## రంగారెడ్డి



# 'రైతు భరోసా' కోసం ఎదురు చూస్తున్నారా?

## - అకౌంట్లలోకి నగదు ఎప్పుడంటే?



: తెలంగాణలో మున్సిపల్ ఎన్నికల ప్రక్రియ పూర్తవగానే రైతన్నల ఖాతాల్లో యాసంగి పెట్టుబడి సాయం కింద 'రైతు భరోసా' నిధులను జమ చేస్తామని స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్? రెడ్డి ఇటీవల మిర్యాలగూడలో జరిగిన బహిరంగ సభలో ప్రకటించారు. తాజాగా మున్సిపల్? ఛైర్మన్?లు, వైస్? ఛైర్మన్?ల నియామకాలు పూర్తి కావడంతో రాష్ట్రంలో ఎన్నికల కోడ్ ముగిసింది. దీంతో నగదు ఎప్పుడు జమ అవుతుందా? అని కర్షకులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. రైతు భరోసాకు దాదాపు రూ.9 వేల కోట్లు అవసరం కానున్నాయి.'రైతు భరోసా నగదు సాయం మరికొద్ది రోజుల్లోనే లబ్ధిదారుల ఖాతాల్లో జమ అయ్యే అవకాశాలున్నాయి. దీనికి సంబంధించిన కసరత్తును ప్రభుత్వ యంత్రాంగం ఇప్పటికే ప్రారంభించింది. రైతులకు సంబంధించిన వివరాలు పంపించడం జరిగింది. త్వరలోనే పెట్టుబడి సాయం అందుతుందనే సమాచారం మాకు ఉంది' - వీరాస్వామి, నిజామాబాద్ జిల్లా ఇన్ఛార్జి వ్యవసాయ అధికారిమంత్రివర్గంలో నిర్ణయం : ఈ నెల 23న తెలంగాణ రాష్ట్ర కేబినెట్ భేటీ జరగనుంది. ఆ రోజు మధ్యాహ్నం 3 గంటలకు సెక్రటేరియట్?లో సీఎం రేవంత్రెడ్డి అధ్యక్షతన కేబినెట్ సమావేశం జరగనుంది. అసెంబ్లీలో ప్రవేశపెట్టే (2026-27) బడ్జెట్ సమావేశాలపై నిర్ణయం తీసుకొనే అవకాశం ఉంది. మున్సిపల్ ఎన్నికల తర్వాత రైతుభరోసా నిధులు విడుదల చేస్తామని ముఖ్యమంత్రి ప్రకటించిన నేపథ్యంలో ఈ అంశంపై చర్చించి నిర్ణయం తీసుకోనున్నట్లు సమాచారం తెలుస్తోంది.మంత్రివర్గ భేటీలో భాగంగా జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల నిర్వహణ, రిజర్వేషన్ల ఖరారు వంటి అంశాలపై కూడా చర్చించే అవకాశం ఉంది. మార్చి 2 నుంచి జూన్ 2 వరకు రాష్ట్రంలో చేపట్టాల్సిన అభివృద్ధిపై వంద రోజుల ప్రణాళికను కేబినెట్?లో చర్చించి ఆమోదించనున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే వివిధ ప్రభుత్వ శాఖలు వంద రోజుల ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాయి. రెండో విడత ఇందిరమ్మ ఇళ్లు, సాగునీటి ప్రాజెక్టులు తదితర విషయాలపై చర్చ జరిగే అవకాశం ఉంది.

ఈ సారి మరింత ఆలస్యం : పెట్టుబడి సాయం కింద అర్హులైన అన్నదాతలు యాసంగి సీజన్ రైతు భరోసా కోసం నిరీక్షిస్తున్నారు. రబీ సీజన్?లో వరి నాట్లు, ఇతర పంటలు సాగు చేసి దాదాపు రెండు నెలలు దాటింది. అత్యధిక విస్తీర్ణంలో సాగైన వరి పంట కొన్ని ప్రాంతాల్లో పొట్టదశకు కూడా వచ్చింది. మందులు, ఎరువుల కోసం రైతులు వ్యాపారుల వద్ద అప్పులు చేస్తూ నెట్టుకొస్తున్నారు. ఏడాదిలో రెండు సీజన్లకు కలిపి ఎకరాకు మొత్తం రూ.12 వేల చొప్పున పెట్టుబడి సాయం అందిస్తున్నట్లు కాంగ్రెస్ ప్రభుత్వం గతేడాది పేర్కొంది. దాని ప్రకారమే వానాకాలం పంటలకు సాయం మంజూరు చేసింది.రబీ సీజన్కు ముందు, అంటే నవంబర్ నెలలోనే రైతు భరోసా నిధులు అన్నదాతల ఖాతాల్లో జమ చేస్తే విత్తన, కూలీ ఖర్చులకు చాలా వెసులుబాటు కలిగేది. కానీ మంజూరులో ఎక్కువగా ఆలస్యమైంది. ఇదే సమయంలో ప్రభుత్వం ఊహించని విధంగా కొత్త అంశాన్ని తెరపైకి తెచ్చింది. శాటిలైట్ సర్వే (సింథటిక్ ఎపర్చర్ రాడార్ టెక్నాలజీతో శాటిలైట్ మ్యాపింగ్ సర్వే) ఆధారంగా కేవలం సాగుచేసిన భూములకే సాయం అందజేయనున్నట్లు తెలిపింది.పంటలపై శాటిలైట్ సర్వే : అయితే ఈ ప్రక్రియలో సాంకేతిక సమస్యలు తలెత్తడంతో పాటు పంటలు సాగుచేసిన రైతులకు పూర్తిస్థాయిలో ఆర్థిక సాయం అందకుండా పోయే ప్రమాదం ఉందని ప్రభుత్వం గమనించింది. దీంతో వానాకాలం సీజన్లో పంటలు సాగుచేసిన కర్షకులందరికీ రైతు భరోసా డబ్బులు జమ చేయాలని ప్రభుత్వం అధికార వర్గాలకు సమాచారం

# ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న రేవంత్ సర్కార్.. కాంగ్రెస్ తొత్తులుగా మారిన పోలీసులు మూల్యం చెల్లించక తప్పదు..

**- మాజీ మంత్రి హరీష్ రావు**







క్యాతన్పల్లిలో దొడ్డిదారిన అధికారం లాక్కునేందుకు.. మంత్రి వివేక్, పోలీసుల ముందే మా దళిత, గిరిజన మహిళా కౌన్సిలర్లపై కాంగ్రెస్ గుండాల దౌర్జన్యం ఆక్షేపణీయం.రాజ్యాంగం చేతిలో పట్టుకొని తిరిగే రాహుల్ గాంధీ.. తెలంగాణలో రేవంత్ రెడ్డి పట్టపగలే ప్రజా తీర్పును కాలరాస్తుంటే ఎందుకు మాట్లాడరు?

కాంగ్రెస్ తొత్తులుగా వ్యవహరిస్తున్న పోలీసులకు కౌంట్ డౌన్ స్టార్ట్. రేపు మళ్ళీ బీఆర్ఎస్ రాగానే తీవ్ర మూల్యం చెల్లించుకోక తప్పదు.. ఎవరూ కాపాడలేరు.

ఉద్యమకారుడు బాల్క సుమన్పై ప్రభుత్వ కక్ష సాధింపు.. అక్రమంగా అరెస్ట్ చేసి 200 కి.మీ దూరంలోని ఆదిలాబాద్ జైలుకు తరలించడం దుర్మార్గం.

బీజేపీ నాయకులు పోలీసులను బూతులు తిట్టినా అరెస్టులు ఉండవు.. కానీ ప్రశ్నించిన బీఆర్ఎస్ నాయకుల పైనే అక్రమ కేసులా?

ఆదిలాబాద్ సెంట్రల్ జైల్లో రిమాండ్లో ఉన్న మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ను పరామర్శించిన మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీష్ రావు.అనంతరం మీడియాతో మాట్లాడుతూ..

తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలకంగా పాల్గొన్న విద్యార్థి నాయకుడు బాల్క సుమన్తో పాటు రాజిరెడ్డి, అనిల్ లక్ష్మీకాంత్లను ప్రభుత్వం అక్రమంగా అరెస్ట్ చేసింది.

రామగుండం కమిషనరేట్ పరిధిలో పెద్దపల్లితో పాటు ఆసిఫాబాద్లో జైళ్లు ఉన్నప్పటికీ.. వాళ్లను అక్కడ పెట్టకుండా కక్షపూరితంగా 200 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఆదిలాబాద్ జైలుకు తీసుకువచ్చి పెట్టడం దుర్మార్గం.

క్యాతన్పల్లిలోని 22 స్థానాలకు గాను 14 స్థానాలను బీఆర్ఎస్ గెలుచుకుంది. బీఆర్ఎస్, సీపీఐ కూటమిని ప్రజలు గెలిపించారు. ప్రజలు ఇచ్చిన తీర్పును మంత్రి వివేక్ గారు శిరసావహించాల్సింది పోయి, ఇలా ప్రజా తీర్పునుకాలరాయడం సరికాదు.

కోరం ఉన్నప్పటికీ ఛైర్మన్ ఎన్నిక రోజు ~వాలనే పోలీసు బందోబస్తు లేకుండా చేసి, ఛైర్మన్ ఎన్నిక జరగకుండా వాయిదా పడేలా చేశారు.అధికారులు, పోలీసుల సమక్షంలో, మంత్రి వివేక్ గారు చూస్తుండగానే దళిత, గిరిజన, మహిళా కౌన్సిలర్లపై దౌర్జన్యంగా, నోటితో చెప్పలేని విధంగా అసభ్యంగా ప్రవర్తించారు. మహిళలపై చేయి చేసుకున్నారు.మహిళలపై దాడి జరుగుతున్నప్పుడు వివేక్ గారు మంత్రి హోదాలో అక్కడే ఉండి కూడా కనీసం పట్టించుకోకపోవడం, కోరం ఉన్నా ఎన్నిక వాయిదా వేసి వెళ్లిపోవడం శోచనీయం.

క్యాతన్పల్లి మహిళా కౌన్సిలర్ల తరపున రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడానికి వెళితే కనీసం కంప్లైంట్ తీసుకోలేదు.కౌన్సిల్కు మద్యం తాగి వచ్చిన కాంగ్రెస్ కౌన్సిలర్లపై ఎందుకు కేసులు నమోదు చేయలేదు? రాజిరెడ్డి గారి కారు ధ్వంసం చేసిన వారిపై కేసులు ఉండవు కానీ, మా కౌన్సిలర్లపై మాత్రం అక్రమ కేసులు పెట్టారు.బాల్క సుమన్, కోవా లక్ష్మీలను ఎమ్మెల్యేలుగా ఉండి కూడా లోపలికి పంపించకుండా.. కేవలం మంత్రిని ఎలా పంపిస్తారని ప్రశ్నించినందుకు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మాపై దాడి చేశారు. పోలీస్ స్టేషన్లలో అక్రమ కేసులతో అరెస్టు చేసిన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలను కాంగ్రెస్ గుండాలు స్టేషన్కు వచ్చి మరీ కొడుతున్నారు. ఈ రకమైన దాడులు మంచివి కావు.పోలీస్ కవాతు ప్రజలకు రక్షణ కల్పించాలి. ఎప్రజల్లో విశ్వాసం నింపాలి. కానీ జనగామ, ఇబ్రహీంపట్నం, ఆమంగల్, క్యాతన్పల్లిలో బీఆర్ఎస్ నాయకులను, కౌన్సిలర్లను భయభ్రాంతులకు గురిచేయడానికే పోలీసులు కవాతు చేశారు.

ఇబ్రహీంపట్నంలో మాకు స్పష్టమైన మెజార్టీ ఉన్నా ఎన్నికను అడ్డుకునే ప్రయత్నం చేశారు. జనగామలో ఓటింగ్ కోసం మా కౌన్సిలర్ చేతి పైకెత్తితే.. వెనుక నుండి కాంగ్రెస్ కౌన్సిలర్లు చేతులు పట్టి లాగి బెదిరించే ప్రయత్నం చేశారు. అందులో దళిత మహిళ చేయి పట్టుకొని అసభ్యంగా ప్రవర్తించడం దుర్మార్గం.ఒక ఎంపీ అన్యాయంగా రెండోసారి తొర్రూరులో ఓటు నమోదు చేసుకొని ఓటు వేయడం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమే. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు కాంగ్రెస్ కేవలం నాలుగే మున్సిపాలిటీలు గెలిచింది. మేము ఇప్పుడు దాదాపు 800 మంది కౌన్సిలర్లను గెలుచుకున్నాం. అప్పుడు మేం ఏనాడూ ఇలా చేయలేదు.

అక్రమంగా పోలీసులను అడ్డం పెట్టుకుని దొడ్డిదారిన అధికారం చేజిక్కించుకోవాలని చూస్తున్నారు.దొడ్డిదారిన పదవులు దక్కించుకునే ప్రయత్నాన్ని ప్రజలు గమనిస్తున్నారు. రేవంత్ రెడ్డి గారు.. మీరు ప్రజా ఆమోదాన్ని కోల్పోయారు.

కాంగ్రెస్, బీజేపీల మైత్రి ఈ ఎన్నికల్లో స్పష్టంగా కనిపిస్తోంది. కాంగ్రెస్ నాయకుడు, బీజేపీ ఎంపీ పోలీసులను పట్టుకుని అడ్డగోలుగా బూతులు తిట్టినా ఇప్పటివరకు వారిని అరెస్ట్ చేయలేదు.

రాహుల్ గాంధీ గారు ఈరోజు ఢిల్లీలో తెలంగాణ క్యాబినెట్తో రివ్యూ చేస్తున్నారు. దేశంలో ఎక్కడికి పోయినా చేతిలో రాజ్యాంగాన్ని పట్టుకొని తిరుగుతున్న రాహుల్ గాంధీ.. తెలంగాణలో ప్రజాభిప్రాయాన్ని ఖూనీ చేస్తున్న రేవంత్ రెడ్డికి ఏం చెప్తారు? ఇదేనా రాజ్యాంగాన్ని పరిరక్షించడం అంటే? తెలంగాణలో పట్టపగలు రాజ్యాంగాన్ని ఖూనీ చేస్తుంటే రాహుల్ గాంధీ ఎందుకు స్పందించరు? రాష్ట్ర ఇంచార్జిగా ఉన్న మీనాక్షి నటరాజన్ ఎందుకు నోరు విప్పరు? ప్రజాస్వామ్యాన్ని కాపాడండి.

రాజ్యాంగబద్ధంగా వ్యవహరించని అధికారులపై, క్యాతన్పల్లి ఇన్సిడెంట్ పైన గవర్నర్ గారు వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలి. తప్పు చేసిన అధికారుల మీద, ఎన్నికల కమిషన్ మీద చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాం. ప్రజా తీర్పును కాలరాసినప్పుడు పెద్ద ఎత్తున ఉద్యమాలు వస్తాయి.పోలీసు అధికారులకు మేము చెప్పేదొకటే.. అధికారం శాశ్వతం కాదు. అన్ని కాలాలు ఒకే తీరుగా ఉండవు. కాలం మారుతుంది, రేపు బీఆర్ఎస్ అధికారంలోకి వస్తుంది.పోస్టింగ్ల కోసం నాయకుల చెప్పుచేతల్లో పనిచేయకూడదు. చట్టాన్ని అతిక్రమించి, పరిధులు దాటి బీఆర్ఎస్ నాయకుల పట్ల అత్యుత్సాహం ప్రదర్శించిన పోలీసులు తీవ్ర మూల్యం చెల్లించుకోవలసి ఉంటుంది.రేపు బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తుంది.. అప్పుడు రేవంత్ రెడ్డి, వివేక్ వెంకటస్వామి ఎవరూ మిమ్మల్ని కాపాడలేరు. మీరు కేసులు ఎదుర్కోవాల్సి వస్తుంది. చట్టం ంంగ్రెస్ పార్టీకి చుట్టంగా వ్యవహరిస్తే బీఆర్ఎస్ చూస్తూ ఊరుకోదు.

భవిష్యత్ ప్రజాపాలన
తెలుగు దినపత్రిక

# చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు





















**బంజారాహిల్స్ :** హైదరాబాద్‌లో వివిధ ప్రాంతాల్లో చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు జరిగాయి. బంజారాహిల్స్ రోడ్ నెంబర్-14లోని మెహఫీల్ హోటల్ ఎదుట, షేక్ పేట్ చౌరస్తా, బోరబండ లోని భరత్ నగర్, మరియు యూసుఫ్ గూడ లోని రా.చీ నగర్‌లలో శ్రీ ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహాలకు పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నవీన్ యాదవ్ మాట్లాడుతూ, యువతకు శివాజీ ఒక రోల్ మోడల్ మాత్రమే కాదు, ఒక మార్గదర్శి అని అన్నారు.
కులమతాలకు అతీతంగా పేదరికంను పారదోలెందుకు ప్రతి ఒక్కరు యువత శివాజీ మహారాజు వారసులలో కదలాలన్నారు. శివాజీ మహారాజు తన రాజ్యంలో మత వివక్షలకు తావు లేకుండా ప్రజల రాజ్యం అనే సిద్ధాంతం తో పోరాటం చేసిన మరాఠా యోధుడు అని అన్నారు. ఆయన మతంతో సంబంధం లేకుండా అణచివేత, అన్యాయం, నిరంకుశ తత్వానికి వ్యతిరేకంగా పోరాడిన దార్శనికుడు అని అన్నారు. సామాన్యులే పాలకులుగా మారెవరకు పోరాటం కొనసాగించాలి అనే సిద్ధాంతం తో ముందుకు సాగారని అన్నారు. ఈ కార్యక్రమం లో హిందూ బంధువులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, స్థానికులు, పాల్గొన్నారు.

## హైదరాబాద్



### కరీంనగర్ జిల్లా, ముత్తరాం, మంథనికి గ్రామానికి చెందిన మహిళ అదృశ్యమైన ఘటన సికింద్రాబాద్, మారేడ్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది



**సికింద్రాబాద్ ఫిబ్రవరి 19, ప్రజాపాలన కరీంనగర్ జిల్లా, ముత్తరాం,** మంథనికి గ్రామానికి చెందిన మహిళ అదృశ్యమైన ఘటన సికింద్రాబాద్, మారేడ్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. తన భార్య స్వరూప (42) ఏదైనా ఒక ప్రైవేట్ ఉద్యోగం చేస్తూ కుటుంబానికి సహకారం అందించాలనే ఉద్దేశ్యంతో డిసెంబర్ లో మారేడ్ పల్లిలోని తన తల్లిగారి ఇంటికి వచ్చిందని మంథనికి గ్రామానికి చెందిన నేరేళ్ల కుమార్ తెలిపారు. ఐతే ఒక ఉద్యోగంలో చేరిన ఆమె కొద్ది రోజులకే అక్కడ ఉద్యోగం మానివేసి వేరొక్క ఉద్యోగం కోసం వెతుకుతున్నట్లు పేర్కొన్నారు. జనవరి 4న ఆమె సెల్ ఫోన్ కు ఫోన్ చేయగా స్విచ్చాఫ్ వచ్చిందని వెంటనే తమ మేనల్లుడు ప్రదీప్ కు ఫోన్ చేసి అడగగా డిసెంబర్ 29న తమకు ఎటువంటి సమాచారం ఇవ్వకుండానే వెళ్లిపోయిందని తెలిపినట్లు వెల్లడించారు. అనంతరం అన్ని విధాలుగా వెతికినా ఎటువంటి ప్రయోజనం లేకపోవడంతో జనవరి 9న మారేడ్ పల్లి పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేసినట్లు చెప్పారు. తమ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారని చెప్పారు. అయితే ఇప్పటి వరకు ఎటువంటి సమాచారం దొరకలేదని కుటుంబ సభ్యులు వాపోతున్నారు. ఎలాగైనా ఆమె ఆచూకిని కనిపెట్టాలని పోలీసులను వేడుకోవడంతో పాటు, స్వరూపను గుర్తించిన వారు తమకు సమాచారమిస్తే రూ. 10వేల నగదు బహుమతిగా అందిస్తామని వారు వెల్లడించారు. గుర్తించిన వారు మారేడ్ పోలీస్ స్టేషన్లో గాని సెల్ ఫోన్ . 9949444415, 9493674415, 7981249463 లకు సమాచారమివ్వాలని కోరారు.

### కాకతీయ యూనివర్సిటీలో పైపు లీకేజీ ..వృథాగా తాగునీరు, పట్టించుకోని అధికారులు

**హనుమకొండ చౌరస్తా, ఫిబ్రవరి 19:** కాకతీయ యూనివర్సిటీ దూరవిద్య కేంద్రం ఎదురుగా తాగునీటి పైపు లీకేజీ కావడంతో తాగునీరు వృథాగా పోయాయి. తాగునీటి పైపు పగిలిపోయి ఫౌంటేషన్ తరహాలో నీరు ఎగిసిపడ్డాయి. ఉదయం నుంచి సాయంత్రం వరకు అలాగే తాగునీరు వృథాగా పోతున్నా ఎవరూ పట్టించుకోలేదు. విద్యార్థులు యూనివర్సిటీ, మున్సిపల్ అధికారులకు తెలియజేసినా పట్టించుకోలేదని వాపోయారు. అధికారులు నిర్లక్ష్యం తాగునీరు వృథాగా పోయాయని, పైపులైన్ మరమ్మతులు చేసి లీకేజీలు లేకుండా అరికట్టాలని విద్యార్థులు కోరుతున్నారు.

భవిష్యత్ ప్రజాపాలన
తెలుగు దినపత్రిక



## మేడ్చల్ మల్కాజ్ గిరి



## మానవ హక్కుల పరిరక్షణకు సమిష్టి కృషి అవసరం -- డా. ప్రదీప్త కుమార్ నాయక్

**మేడ్చల్--మల్కాజిగిరి జిల్లాలో కుష్ఠ నిర్మూలన, మానసిక ఆరోగ్యంపై సమగ్ర సమీక్ష**



**మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా ఫిబ్రవరి 19:**
డా. ప్రదీప్త కుమార్ నాయక్, ప్రత్యేక పర్యవేక్షకులు (లెప్రసీ), జాతీయ మానవ హక్కుల కమిషన్ (ఎన్‌హెచ్‌ఆర్‌సి), జిల్లాను సందర్శించి కుష్ఠ వ్యాధి నిర్మూలన, మానసిక ఆరోగ్యం అంశాలపై సమగ్ర సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అంతాయపల్లిలోని ఐడిఒసి కార్యాలయంలో అంతర్‌శాఖ సమన్వయ సమావేశం జరిగింది.

సమావేశంలో డా. నాయక్ మాట్లాడుతూ ప్రతి వ్యక్తి జన్మతః హక్కులతో పుడతాడని, ఆ హక్కులను పరిరక్షించడం ప్రభుత్వం మరియు ప్రజాసేవకుల ప్రధాన బాధ్యత అని పేర్కొన్నారు. ముఖ్యంగా పేదలు, అణగారిన వర్గాలు, కుష్ఠ మరియు మానసిక ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న వ్యక్తుల హక్కులను ప్రత్యేకంగా కాపాడాల్సిన అవసరం ఉందన్నారు. సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ గౌరవప్రదంగా చేరేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

జిల్లాలో కుష్ఠ వ్యాధి నిర్మూలన చర్యలు, రోగుల పునరావాసం, సామాజిక ముద్ర నివారణ, ఆరోగ్య సేవల అందుబాటు, అవగాహన కార్యక్రమాల అమలుపై సమీక్షించారు. మానసిక ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచిస్తూ జిల్లా మానసిక ఆరోగ్య కార్యక్రమం సమర్థవంతంగా అమలు కావాలని పేర్కొన్నారు. కౌన్సెలింగ్ సేవలు, అవగాహన శిబిరాలు విస్తృతంగా నిర్వహించాలని, విద్యా లోపం, అవగాహన కొరత వలన చాలామంది సేవలను పొందలేకపోతున్నారని తెలిపారు. ఆరోగ్య సేవలు అందరికీ సులభంగా చేరే విధంగా వ్యవస్థను బలోపేతం చేయాలని సూచించారు.

అంతర్‌శాఖల సమన్వయం అత్యంత కీలకమని, అన్ని శాఖలు కలిసికట్టుగా పనిచేస్తేనే మానవ హక్కుల పరిరక్షణతో పాటు సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని ఆయన అన్నారు. కుష్ఠ బాధితులు మరియు మానసిక ఆరోగ్య సమస్యలతో ఉన్న వ్యక్తులను సమాజంలో భాగస్వాములుగా చేర్చే దిశగా గౌరవప్రదమైన పునరావాస చర్యలు చేపట్టాలని సూచించారు.

అనంతరం ఆయన జిల్లా గౌరవ కలెక్టర్ ఒ జిల్లా మేజిస్ట్రేట్‌ను కలిసి జిల్లాలో అమలవుతున్న కుష్ఠ నిర్మూలన కార్యక్రమం, జిల్లా మానసిక ఆరోగ్య కార్యక్రమంపై చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారిణి డా. సి. ఉమ గౌరి ఆరోగ్య సేవల అమలు, అవగాహన కార్యక్రమాలు మరియు ప్రత్యేక చర్యలపై వివరించారు.

జిల్లాలో మానవ హక్కుల పరిరక్షణ, కుష్ఠ నిర్మూలన మరియు మానసిక ఆరోగ్య సేవల బలోపేతం దిశగా సమిష్టి కృషి కొనసాగించాలని డా. ప్రదీప్త కుమార్ నాయక్ పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి శ్రీమతి హరి ప్రియా, జిల్లా సంక్షేమ, సామాజిక సంక్షేమ, మహిళా ఒ శిశు సంక్షేమ, బీసీ, ఎస్సీ/ఎస్టీ, గిరిజన, మైనారిటీ సంక్షేమ శాఖల అధికారులు, పశుసంవర్ధక మరియు మత్స్యశాఖ అధికారులు తదితరులు

# ఈనెల 26 నుంచి ప్రారంభమయ్యే బడ్జెట్ సమావేశాల్లో హామీల అమలుకు నిధులు కేటాయించాలి

**కల్వకుంట్ల కవిత**

**ఈనెల 26 నుంచి ప్రారంభమయ్యే బడ్జెట్ సమావేశాల్లో హామీల అమలుకు నిధులు కేటాయించాలి**
**ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలి**
**గత ప్రభుత్వం బిల్లు పెట్టింది, గవర్నర్ దాన్ని**
**కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేస్తామని రేవంత్ రెడ్డి అన్నారు**
**ఆర్టీసీ కార్మికులు శ్రమ దోపిడీకి గురి అవుతున్నారు**
**ఆర్టీసీలో తొలగించిన కార్మికులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలి**
**ఫ్రీ బస్సులు ఎవరి కోసం ఎందుకోసం పెట్టారు**
**ఫ్రీ బస్సులు పెట్టి బస్సుల సంఖ్యను ఎందుకు పెంచలేదు**
**ఆర్టీసీపై ప్రభుత్వం శ్వేత పత్రం రిలీజ్ చేయాలి**
**బీఆర్ఎస్ హయాంలో 52 రోజులు జరిగి 33 మంది కార్మికులు చనిపోయారు**
**బీఆర్ఎస్ ప్రభుత్వం ఆర్టీసీ యూనియన్లను రద్దు చేస్తే కాంగ్రెస్ వచ్చాక పునరుద్ధరిస్తామన్నారు..**
**ఇప్పటి వరకు హామీ నిలబెట్టుకోలేదు**
**ఆర్టీసీలో ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను కాకుండా పర్మినెంట్ ఉద్యోగులను తీసుకోవాలి**
**రవాణాశాఖ మంత్రిగా పొన్నం ప్రభాకర్ భాద్యత తీసుకోవాలి**

ఆర్టీసి ఉద్యోగులు ప్రభుత్వ ఉద్యోగులా...? కాదా..
ఆర్టీసీలో తీసివేసిన వెయ్యి మంది ఉద్యోగులను తిరిగి తీసుకోవాలి
కేబినెట్ గతంలో ఎర్రవెల్లికి వెళితే ఇప్పుడు ఢిల్లీకి వెళ్తోంది. తెలంగాణ ఆత్మగౌరవం కాపాడాలంటే సచివాలయంలో మంత్రివర్గం సమావేశాలు జరగాలి. ఉద్యమ ద్రోహులను పక్కన పెట్టుకోని కేటీఆర్ మాట్లాడుతున్నారు. ఎవరు ఉద్యమకారులో, ఎవరు ఉద్యమ ద్రోహులో ప్రజలే తేల్చుతారు.
ఆర్టీసీని మేఘా సంస్థకు ధారాధత్తం చేసే కుట్ర చేస్తున్నారు. ర్టీసీని బతికించుకోవాల్సిన అవసరముంది. చిన్న కారణాలకే తొలగించిన వారందరినీ వెంటనే ఉద్యోగంలోకి తీసుకోవాలి. ఈ నెల 24 న ఆర్టీసీ కార్మికులు ఇచ్చిన ఛలో సెక్రటేరియేట్ కార్యక్రమానికి జాగృతి మద్దతు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసే బిల్లు పొసై ఉంది. వెంటనే ఆ దిశగా చర్యలు చేపట్టాలికేబినెట్ ను ఢిల్లీకి తీసుకెళ్లటం తెలంగాణ ఆత్మగౌరవాన్ని హరీష్ రావు గారు అన్న మాటలు నిజమే.
కానీ గతంలో కేబినెట్ ఎర్రవెల్లికి వెళ్లేది. ఇప్పుడు ఢిల్లీకి వెళ్తుంది. కేబినెట్ సమావేశాలు సచివాలయంలో జరిగితేనే బాగుంటుంది.
ఉద్యమ ద్రహులను పక్కన పెట్టుకొని కేటీఆర్ గారు మాట్లాడుతున్నారు.
ఎవరు ఉద్యమకారులో, ఎవరు ఉద్యమ ద్రోహులో ప్రజలే తేల్చుతారు.
ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేస్తామని గత ప్రభుత్వం బిల్లు పెట్టింది.
కాంగ్రెస్ పార్టీ కూడా ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేస్తామని మాట ఇచ్చింది.
ఇప్పటికే బిల్లు పాస్ అయి ఉంది. కాంగ్రెస్ కొత్తగా చేసేదేమీ లేదు. అమలు చేస్తే సరిపోతుంది.
అది జరిగితే ఆర్టీసీ ప్రభుత్వ సంస్థగా మారుతుంది.
ఆర్టీసీ కార్మికుల కాళ్లలో ముల్లు గుచ్చితే నోటితో తీస్తా అని సీఎం గారు అన్నారు. కానీ ఇప్పుడు వారి గుండెల్లో గాయమవుతున్న సరే కన్ను తిప్పి చూడటం లేదు.










మహాలక్ష్మి పథకం వచ్చాక ఆర్టీసీ సిబ్బందిపై ఒత్తిడి పెరిగింది. 16 నుంచి 18 గంటలు పనిచేయిస్తూ శ్రమ దోపిడీకి పాల్పడుతున్నారు.
ఆర్టీసీ కి లేబర్ చట్టాలను వర్తింపజేయాలి. గత ప్రభుత్వంలోనూ, ఈ ప్రభుత్వంలోనూ చిన్న కారణాలకే చాలా మందిని ఉద్యోగం నుంచి తొలగించారు. చిన్న వాళ్ల మీద ప్రతాపం చూపవద్దని నేను ప్రభుత్వాన్ని కోరుతున్నా. టికెట్ మిషన్ పనిచేయకపోయినా కండక్టర్ ను ఉద్యోగంలో నుంచి తీసేస్తున్నారు. డ్రైవర్లపై ఒత్తిడి పెరిగి వాళ్లు హార్ట్ ఆటాక్ తో చనిపోతున్నారు.
గతంలో ఇక్కడ రెండు బాడీ బిల్డింగ్ యూనిట్లు ఉంటే వాటిని మూసేశారు.
సమస్యలపై ఆర్టీసీ ఉద్యోగులు గత ఏడాది సమ్మె నోటీసు ఇచ్చారు.
అప్పుడు కూనంనేని సాంబశివరావు గారు, కోదండ రాం గార్లు ఉద్యోగులతో చర్చలు జరిపారు. అప్పుడు ఇండియా, పాకిస్థాన్ యుద్ధం జరుగుతుందంటూ సమ్మె జరగకుండా చేశారు.
ఆ తర్వాత ఇప్పటి వరకు కూడా ఆర్టీసీ సమస్యలు పరిష్కారం చేయలేదు.
మేము జనంబాటలో తిరుగుతుంటే ఫ్రీ బస్ ఎందుకు అని మహిళలే ప్రశ్నిస్తున్నారు.
ఫ్రీ బస్ ఉంటే అందుకు తగిన విధంగా బస్సుల సంఖ్య పెంచాల్సి ఉంది.
వికలాంగులకు కూడా ఫ్రీ బస్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేస్తున్నా.
మహాలక్ష్మి పథకం పెట్టినప్పుడు ఆర్టీసీకి 3 వందల కోట్లు ఇస్తామన్నారు.
కానీ ఆక్యుపెన్సీ రేషియో పెరిగిన కారణంగా 6 వందల కోట్లు అవసరముంది.
ఇప్పటి వరకు దీనికి సంబంధించి ఎన్ని కోట్లు విడుదల చేశారో ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలి.
గతంలో 52 రోజులు ఆర్టీసీ ఉద్యోగులు సమ్మె చేశారు. 33 మంది కార్మికులు చనిపోయారు. కానీ వారికి ఏ విధంగానూ న్యాయం చేయలేదు. పైగా యూనియన్లను రద్దు చేశారు.
ఆర్టీసీకి ఇప్పుడు ఛైర్మన్ లేదు, యూనియన్లు కూడా లేవు.
సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 24 న ఆర్టీసీ కార్మికులు ఇచ్చిన ఛలో సెక్రటేరియేట్ కార్యక్రమానికి పూర్తి మద్దతు తెలుపుతున్నాం.
ఆర్టీసీ ఉద్యోగులు పొదుపు చేసుకున్న డబ్బు ఇవ్వటం లేదు. రిటైర్ మెంట్స్ బెనిఫిట్స్ కోసం ప్రజాభవన్ చుట్టు తిరుగుతున్నారు. క్రమంగా ఆర్టీసీ సంస్థను నిర్వీర్యం చేసే కుట్ర చేస్తున్నారు. ఎలక్ట్రిక్ బస్సులు కొని వారికి కరెంట్, డిపోలను ఆర్టీసీ నుంచే ఇస్తున్నారు.
ఎలక్ట్రిక్ బస్సుల కోసం అవుట్ సోర్సింగ్ సిబ్బందిని తీసుకుంటున్నారు.
అవుట్ సోర్సింగ్ సిబ్బంది ఉంటే బాధ్యత ఉండదు. ఆర్టీసీ ఉద్యోగులనే నియమించుకోవాలి.
ఆర్టీసీ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి మంత్రి పొన్నం ప్రభాకర్ గారు బాధ్యతాలి.
ఆర్టీసీ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి అందరూ మంత్రులను కలవాలని ఆయన ఉండి ఏం ప్రయోజనం? ఆర్టీసీ ఉద్యోగులకు ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా హెచ్ఆర్ఏ కట్ చేశారు. మరి ఆర్టీసీ ఉద్యోగులు ప్రభుత్వ ఉద్యోగులా కదా చెప్పాలి.
ఫిట్ మెంట్, జీతాలు, పీఆర్సీ అన్ని అమలు చేయాలి. చిన్న కారణాలకే ఉద్యోగాల నుంచి తొలగించిన వారందరినీ మళ్లీ తీసుకోవాలి.
ఆర్టీసీని ప్రైవేట్ పరం చేసే కుట్ర చేయవద్దు. మేఘ సంస్థకు ఆర్టీసీని ధారాధత్తం చేసే కుట్ర చేస్తున్నారు. ఎలక్ట్రికల్ బస్సులో ఆర్టీసీ ఉద్యోగులే ఉండాలి. ఒక ఆర్టీసీ బస్సు తో ఆరుగురు జీవనం పొందేవారు. దాన్ని ఇప్పుడు ముగ్గురికి తగ్గించారు.
జేఎన్ యూ ఆర్ఎం స్కీం కింద కేంద్రం నుంచి వచ్చే గ్రాంట్ ను కూడా ప్రభుత్వం ఆర్టీసీకి ఇవ్వటం లేదు. ఆర్టీసీకి ఛైర్మన్, యూనియన్లు లేకపోవటంతో అధికారుల జులుం భరించలేని పరిస్థితికొరిందిప్రభుత్వం దిగి వచ్చే వరకు జాగృతి ఆర్టీసీ తరఫున ఫైట్ చేస్తుంది. ఆర్టీసీని రక్షించుకునేందుకు అందరం ముందుకు రావాలి.

భవిష్యత్ ప్రజాపాలన
తెలుగు దినపత్రిక






# ఈనెల 26 నుంచి తెలంగాణ బడ్జెట్ సమావేశాలు.. 15 రోజుల పాటు సభ..

తెలంగాణ శాసనసభ బడ్జెట్ సమావేశాలకు రంగం సిద్ధమైంది. ఫిబ్రవరి 26 నుంచి అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ప్రారంభించాలని రేవంత్ ప్రభుత్వం సూత్రప్రాయంగా నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది. ఈనెల 23న తెలంగాణ కేబినెట్ సమావేశం కానుండగా.. ఆ భేటీలో దీనిపై తుది నిర్ణయం తీసుకోనున్నట్లు ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. ఈ మేరకు కసరత్తు పూర్తి చేసిన ఆర్థిక శాఖ ఉన్నతాధికారులు వార్షిక బడ్జెట్ ప్రతిపాదనలకు తుది మెరుగులు దిద్దుతున్నారు. ఈనెల 28న ఆర్థిక మంత్రి హోదాలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన వార్షిక బడ్జెట్‌ను అసెంబ్లీలో ప్రవేశపెట్టనున్నట్లు తెలిసింది. గత బడ్జెట్ కంటే ఈసారి అన్ని శాఖలకు కేటాయింపులు భారీగా ఉండే అవకాశం ఉందని సమాచారం. ముఖ్యంగా ప్రజా సంక్షేమ పథకాలు, వ్యవసాయం మౌలిక సదుపాయాల కల్పనకు ఈ బడ్జెట్‌లో పెద్దపీట వేయనున్నట్లు తెలుస్తోంది. బడ్జెట్‌పై సభ్యులు సమగ్రంగా చర్చించేందుకు వీలుగా అసెంబ్లీ సమావేశాలను 15 రోజుల పాటు నిర్వహించాలని రేవంత్ ప్రభుత్వం యోచిస్తోంది. శాసనసభ, శాసనమండలిలో ప్రతిపక్షాలు లేవనెత్తే అంశాలకు సమాధానం ఇవ్వడంతో పాటుగా.. పెండింగ్‌లో ఉన్న పలు కీలక బిల్లులను కూడా ఈ సమావేశాల్లోనే ఆమోదించుకోవాలని అధికార పక్షం భావిస్తున్నట్లు సమాచారం. 2025-26కు సంబంధించి పూర్తి స్థాయి బడ్జెట్‌ను గతేడాది మార్చిలో ప్రవేశపెట్టారు. కానీ ఈసారి ఫిబ్రవరిలోనే బడ్జెట్ ప్రవేశపెట్టేందుకు రెడీ అయ్యారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో రూ.3,04,965 లక్షల కోట్లతో బడ్జెట్ ప్రవేశపెట్టారు. రెవెన్యూ వ్యయం రూ.2,26,982 లక్షల కోట్లు కాగా.. మూలధన



వ్యయం రూ. 36,504 వేల కోట్లు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత పూర్తి స్థాయిలో ప్రవేశ పెట్టనున్న బడ్జెట్ ఇదే. ఈసారి బడ్జెట్ మరింత పెరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. శాఖలవారీగా చూస్తే.. అత్యధికంగా వ్యవసాయ రంగానికి రూ. 24,439 కోట్లు, పంచాయతీ ఉ రూరల్ డెవలప్‌మెంట్ రూ.31,05 కోట్లు కేటాయించారు. గతంలో మాదిరిగానే.. ఈసారి కూడా వ్యవసాయ, పంచాయతీ, రూరల్ డెవలప్ మెంట్ శాఖలకు పెద్దపీట వేయనున్నట్లు సమాచారం. దాంతో పాటు.. రైతుభరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రీజినల్ రింగ్ రోడ్డు, రేడియల్ రోడ్లు, గృహజ్యోతి 200 యూనిట్ల ఫ్రీ కరెంట్ అమలుకు ఇంధన శాఖకు నిధులు కేటాయించనున్నట్లు తెలిసింది.

# భగ్గుమన్న దళిత సంఘాలు

**జనగామలో దళిత మహిళా కౌన్సిలర్‌పై దాడి**

**నిందితులను అరెస్ట్ చేయాలని డిమాండ్**

**నేటి నుంచి ఉద్యమాలు చేస్తామని హెచ్చరిక**

**అంబేద్కర్ చౌరస్తాలో నిరసన, ధర్నా**



**జనగామ, :** జనగామలో దళిత సంఘాలు, అంబేద్కర్ యువజన సంఘాలు భగ్గుమన్నాయి. జనగామ మున్సిపల్ కౌన్సిల్ ఎన్నిక సందర్భంగా దళిత మహిళా కౌన్సిలర్ మంజులపై కాంగ్రె స్ సభ్యులు దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాయి. జిల్లాకేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో బుధవారం దళిత సంఘాలు, అంబేద్కర్ యువజన సంఘాల నాయకులు పెద్ద ఎత్తున నిరసన తెలిపి, ధర్నా నిర్వహించారు. దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. కౌన్సిల్ హాల్‌లో ఓటింగ్ సమయంలో భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి సమక్షంలో దళిత మహిళ, స్వతంత్ర అభ్యర్థి సందుపట్ల మంజులపై దాడి చేసిన ఇద్దరు కాంగ్రెస్ కౌన్సిలర్లను వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ చైర్మన్ అభ్యర్థికి మద్దతుగా మహిళా కౌన్సిలర్ మంజులను చేతులతో తాకు తూ దాడి చేసిన కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు చెంచారపు కరుణాకర్‌రెడ్డి, మారబోయిన పాండును వెంటనే అరెస్ట్ చేయాలన్నారు. నిరసనలో దళిత, గిరిజన మున్సిపల్ కౌన్సిలర్లు ఈదుగుల కిష్టయ్య, పానుగంటి సువార్త ప్రవీ ణ్, సజ్జ దుర్గప్రసాద్, దళిత నాయకులు పసుల ఏబెల్, గద్దల నర్సింగరావు, కన్నారపు పరుశరాములు, మల్లిగారి రాజు, వాంకుడోత్ అనిత, తిప్పారపు విజయ్, క న్నారపు శివశంకర్, ఈదుగుల సాగర్, కందుకూరి ప్రభాకర్, తాళ్లపల్లి సురేష్, బొట్ల శంకర్, తిప్పారపు అనిల్, తోట సునీల్, కొమ్ము రాజు, బక సునీల్, గద్ద సాయికుమార్, గుజ్జిక రాజు, ఇరుగు యాకన్న పాల్గొన్నారు.

చేయి పైకెత్తిన దళిత ప్రజాప్రతినిధిపై అనుచితంగా ప్రవర్తించి, దౌర్జన్యం చేసిన వారికి ప్రభుత్వం అండగా నిలవడం సిగ్గుచేటన్నారు. పోలీసులకు ఫిర్యాదు చేసినా నిందితులను అరెస్ట్ చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ సభ్యులపై ప్రజాప్రాతినిధ్య చట్టం, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# శారీరక ప్రక్రియలు సెల్ సిగ్నలింగ్ మార్గాల ద్వారా నియంత్రించబడతాయి : ప్రొఫెసర్ శ్రీనివాస్ మూర్తి




**హనుమకొండ చౌరస్తా, ఫిబ్రవరి 19 :** హనుమకొండ కాకతీయ ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో 'మాలిక్యులార్ బేసిస్ ఆఫ్ మెడిసిన్' అనే అంశంపై జరిగిన అంతర్జాతీయ సదస్సులో వర్జీనియా కామన్‌వెల్త్ యూనివర్సిటీ, స్కూల్ ఆఫ్ మెడిసిన్, అమెరికాకు చెందిన ప్రొఫెసర్ కె.శ్రీనివాస్ మూర్తి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. శారీరక ప్రక్రియలు సెల్ సిగ్నలింగ్ మార్గాల ద్వారా నియంత్రించబడతాయి : ప్రొఫెసర్ శ్రీనివాస్ మూర్తిశరీరంలోని వృద్ధి, భేదీకరణ, మెటాబాలిజం, అపోప్టోసిస్ వంటి ప్రధాన శారీరక ప్రక్రియలు సెల్ సిగ్నలింగ్ మార్గాల ద్వారా నియంత్రించబడతాయని వర్జీనియా కామన్‌వెల్త్ యూనివర్సిటీ, స్కూల్ ఆఫ్ మెడిసిన్, అమెరికాకు చెందిన ప్రొఫెసర్ కె.శ్రీనివాస్ మూర్తి వివరించారు. ఈ మార్గాల్లో ఏర్పడే లోపాలు క్యాన్సర్, మధుమేహం, మెటాబాలిక్ ఇన్ఫ్లమేటరీ వ్యాధులకు కారణమవుతాయని అన్నారు.
హనుమకొండ కాకతీయ ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో 'మాలిక్యులార్ బేసిస్ ఆఫ్ మెడిసిన్' అనే అంశంపై జరిగిన అంతర్జాతీయ సదస్సులో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కీలక ఉపన్యాసం చేస్తూ.. సెల్ సర్ఫేస్ రిసెప్టర్లు, కైనేసులు, ఫాస్ఫటేసులు, అంతఃకణ సంకేత అణువులు ఔషధ లక్ష్యాలుగా కీలకపాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. ఆధునిక ఔషధ అభివృద్ధి ఈ సంకేత అణువులను లక్ష్యంగా చేసుకుని ఎంపికాత్మకంగా పనిచేసే మందుల రూపకల్పనపై దృష్టి సారిస్తోందని చెప్పారు. కణసంకేత మార్గాలపై లోతైన అవగాహన సమర్థవంతమైన, ప్రభావవంతమైన చికిత్సా ఔషధాల అభివృద్ధికి అత్యంత అవసరమని ఆయన తన ప్రసంగంలో వివరించారు. ఐఐటీ చెన్నైకి చెందిన మరో వక్త ప్రొఫెసర్ ఆర్ సురేష్ క్యాన్సర్ వ్యాధి కారకాలను, వ్యాధి లక్షణాలన
హనుమకొండ కాకతీయ ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో 'మాలిక్యులార్ బేసిస్ ఆఫ్ మెడిసిన్' అనే అంశంపై జరిగిన అంతర్జాతీయ సదస్సులో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కీలక ఉపన్యాసం చేస్తూ.. సెల్ సర్ఫేస్ రిసెప్టర్లు, కైనేసులు, ఫాస్ఫటేసులు, అంతఃకణ సంకేత అణువులు ఔషధ లక్ష్యాలుగా కీలకపాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. ఆధునిక ఔషధ అభివృద్ధి ఈ సంకేత అణువులను లక్ష్యంగా చేసుకుని ఎంపికాత్మకంగా పనిచేసే మందుల రూపకల్పనపై దృష్టి సారిస్తోందని చెప్పారు. ప్రొఫెసర్ ఏ.శ్రీధర్ మాట్లాడుతూ.. ప్రస్తుత పరిస్థితుల్లో జీవరసాయన పరిశోధనలో, వ్యాధుల నివారణలో ఆయుర్వేద వైద్యం అనేది చాలా ప్రాముఖ్యత కలిగిందని తెలిపారు.
ప్రొఫెసర్ ఇస్తారి వైరస్, వాటి వ్యాప్తి విధానం, ముందు జాగ్రత్తలు, చికిత్స విధానాలు గురించి ఉపన్యసించారు. ఈ కార్యక్రమంలో కాలేజీ ప్రిన్సిపాల్ జి. శ్రీనివాస్, సదస్సు కన్వీనర్ పి.రోహిణి, వైస్ ప్రిన్సిపల్స్? రజినీలత, రాజశేఖర్, ఐక్యూ ఏసీ కోఆర్డినేటర్ ఏ

భవిష్యత్ ప్రజాపాలన
తెలుగు దినపత్రిక



# కొండమల్లెపల్లి అంగరంగ వైభవంగా చత్రపతి శివాజీ మహారాజ్ ర్యాలీలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన జనసేన పార్టీ ఇంచార్జ్ కోర్ర చందు నాయక్







**దేవరకొండ పట్టణం భవిష్యత్ ప్రజాపాలన**
కొండమల్లేపల్లిలో పాత ఊరు హనుమాన్ నగర్ ఆధ్వర్యంలో చత్రపతి శివాజీ మహారాజ్ అంగరంగ వైభవంగా భారీ ర్యాలీ నిర్వహించడం జరిగింది అనంతరం జనసేన పార్టీ నాయకులు కొత్తగొల్ల నరేష్ మాట్లాడుతూ.. చత్రపతి శివాజీ మహారాజ్ ప్రతి సంవత్సరం అంగరంగ వైభవంగా విగ్రహముతో ర్యాలీ ఘనంగా ఆటపాట డప్పులతో భారీ ర్యాలీ నిర్వహించుకుంటాము ప్రతి ఒక్క హిందువు దేశం కోసం దేశ రక్షణ కోసం మన ఇంటి ఆడబిడ్డల జోలికి ఎవరన్నా వచ్చినా గాని మన గుడిలో గాని మన ధర్మం జోలికి గాని ఎవ్వరు వచ్చిన ప్రతి ఒక్కరు చత్రపతి శివాజీ గారి లాగా ప్రతి ఒక్కరు ఎదురు తిరిగి మన ధర్మాన్ని మన దేశ భవిష్యత్తును కాపాడుతూ ఉండాలని కోరుతున్నాను అని అన్నారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా చందు నాయక్ విచ్చేసినందుకు వారికి హిందూ సాంప్రదాయంగా శాలువాతో సత్కరించి స్వాగతం పలికారు ఈ కార్యక్రమంలో.. జనసేన పార్టీ నాయకులు బోడ కృష్ణ, కంటి వైద్యులు శివకుమార్, బచ్చు నారాయణ, బచ్చు ఆంజనేయులు జనసేన పార్టీ నాయకులు కార్తీక్, శరత్, తాళ్ల గోపి ముదిరాజ్,

# పదవి బాధ్యతలు స్వీకరించిన పున్న శైలజ వెంకటేశ్వర్లు మరియు తబస్సుము

**ప్రజలే అతని నా శ్వాస,ప్రజలే దేవరకొండ ప్రజలే నా ప్రాణం.కన్నీటి బాటల్లో తోడై నడుస్తా**
**అందుకే జన మదిలో నా ఆలోచన,**
**జన హృదిలో నా అనే ఒక అనుభూతి,**
**కాలం మారినా, తరాలు మారినా,**
**మారనిది నాపై ప్రజల విశ్వాసమే..**
**కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటా - ఎవరికి ఏ కష్టం వచ్చినా ముందుండి చూసుకుంటా...!**
**దేవరకొండ నియోజకవర్గం మా కుటుంబం - ప్రజలు సంతోషంగా ఉండలనేదే మా సంకల్పం...!**
**- నేనావత్ బాలు నాయక్ గారు.**





**దేవరకొండ భవిష్యత్ ప్రజాపాలన**
మున్సిపాలిటీ నూతన పాలకవర్గ బాధ్యతల స్వీకరణ సందర్భంగా నేడు దేవరకొండ పట్టణంలోని ఎమ్మెల్యే గారి నివాసం వ్యవసాయ మార్కెట్ యార్డ్ నుండి మున్సిపల్ కార్యాలయం వరకు నిర్వహించిన భారీ రోడ్ షో కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పున్న కైలాష్ నేత గారు మరియు







కుటుంబ సమేతంగా పాల్గొని, మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిల్ సభ్యులకు పదవీ బాధ్యతలు చేపట్టిన వారికి హార్థిక శు భాకాంక్షలు తెలియజేసిన దేవరకొండ ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలు నాయక్ గారు.
దేవరకొండ ప్రజలు కాంగ్రెస్ పార్టీపై ఉంచిన విశ్వాసం గెలుపుగా మారిందని, ఇది ప్రజాస్వామ్య విజయమని పేర్కొన్నారు. పట్టణ అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ మౌలిక వసతుల అభివృద్ధి, పారిశుద్ధ్యం, తాగునీరు, రహదారులు వంటి అంశాల్లో వేగంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజల ఆశలను నెరవేర్చడంలో కాంగ్రెస్ ఎప్పుడూ ముందుంటుందని అన్నారు..

ఈ విజయం కార్యకర్తల అంకితభావం, నాయకత్వం, ప్రజా దైవ మద్దతు వల్లే సాధ్యమైందని అన్నారు. స్థానిక సమస్యల పరిష్కారానికి కట్టుబడి పనిచేయాలని నాయకులకు సూచిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలని పిలుపునిచ్చారు.
దేవరకొండ మున్సిపల్ లో ఎన్నికల్లో అత్యధిక స్థానాల్లో కాంగ్రెస్ పార్టీకి అఖండ విజయాన్ని కట్టబెట్టిన దేవరకొండ ప్రజలకు ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలు నాయక్ గారు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.
ఈ విజయం వేలాది కాంగ్రెస్ కార్యకర్తల శ్రమ ఫలితమని, పార్టీ పట్ల వారికి ఉన్న అపారమైన అభిమానానికి ఇది నిదర్శనమని పేర్కొన్నారు. భుజాలు కాయలు కాసేలా పార్టీ జెండాను మోసి, ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లిన ప్రతి కార్యకర్తకు ఈ విజయాన్ని అంకితం చేస్తున్నామని తెలిపారు.
అదేవిధంగా, రాష్ట్రంలో రెండేళ్ల ప్రజాపాలన, పేద--మధ్యతరగతి ప్రజల సంక్షేమం, ప్రపంచ స్థాయి ప్రణాళికలు, కార్యాచరణతో ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు ప్రజలు ఈ తీర్పు ద్వారా తమ సంపూర్ణ ఆమోదం తెలిపారని అన్నారు.
ఈ విజయం తమ బాధ్యతను మరింత పెంచిందని పేర్కొన్న ఎమ్మెల్యే గారు, రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమం, పారదర్శక పాలనకు పునరంకితమవుతూ భవిష్యత్తులో దేవరకొండ మున్సిపాలిటీనీ మరింత అభివృద్ధి చేసి ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటామని స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, ముఖ్య నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, సర్పంచులు, కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ కుటుంబ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు

# మునుగోడులో ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు

**మునుగోడు, ఫిబ్రవరి 19 :** మునుగోడులో ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు హిందూ వాహిని ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. హనుమాన్ దేవాలయం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎస్ఐ ఇరుగు రవి కుమార్, సర్పంచ్ పాలకూరి రమాదేవి, టిపిసిసి మాజీ అధికార ప్రతినిధి నారబోయిన రవి ముదిరాజ్ ముఖ్య అతిథులుగా పాల్గొని పూజలు నిర్వహించారు. చత్రపతి శివాజీ చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. అనంతరం జెండా ఊపి ర్యాలీ ప్రారంభించి మాట్లాడారు. హిందూ ధర్మ పరిరక్షణకు శివాజీ మహారాజు చేసిన సేవలు ఎనలేనివని కొనియాడారు. చత్రపతి శివాజీ ఆశయాలను యువత ఆదర్శంగా తీసుకుని కొనసాగించాలన్నారు. ఈ సందర్భంగా హిందూ ధర్మ పరిరక్షణకై ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పాల్వాయి చెన్నారెడ్డి, పాలకూరి నరసింహ గౌడ్, వేదాంతం గోపీనాథ్, బొడ్డు నాగరాజు గౌడ్, అనంత లింగస్వామి,



మాదగోని నరేందర్ గౌడ్, బొమ్మిడికాయల సాయి, పోలే రాజు, బి.కళ్యాణ్, నీరుడు రవివర్మ, వేముల సాయి, హిందు వాహిని కమిటీ సభ్యులు, యువత పాల్గొన్నారు.

భవిష్యత్ ప్రజాపాలన
తెలుగు దినపత్రిక





# సమస్యలు పరిష్కరించాలని.. రోడ్డెక్కిన విద్యార్థులు

**హాస్టల్‌లో కనీస సౌకర్యాలు కల్పించాలని.. ప్రిన్సిపాల్‌ను సస్పెండ్ చేయాలని డిమాండ్**

**మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ఘటన**

**మహబూబాబాద్ రూరల్, ఫిబ్రవరి 19**

:ప్రభుత్వ గిరిజన సంక్షేమ గురుకుల బాలుర పాఠశాల విద్యార్థులు రోడ్డెక్కారు. హాస్టల్‌లో కనీస సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. బుధవారం సాయంత్రం 9, 10వ తరగతి, ఇంటర్ విద్యార్థులు తమ సమస్యలను పరిష్కరించాలని మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్‌లో రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. దీనికి డీఎస్ఎఫ్ఐ నాయకులు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు యశ్వంత్, నరేశ్, రాజేశ్, అన్వేశ్, మహేశ్ మాట్లాడుతూ నీటి కొరత తీవ్రంగా ఉందని, సరిపడా టాయ్‌లెట్స్ లేవని, దీంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామన్నారు. ఈ విషయాన్ని ప్రిన్సిపాల్ అశోక్ దృష్టికి తీసుకెళ్లినప్పటికీ వాటిని పరిష్కరించకుండా అడిగిన విద్యార్థులను కులం పేరుతో దూషిస్తున్నారని, ఆయనను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. గురుకులంలో మొత్తం 580 మంది విద్యార్థులున్నారని, ఆర్సీవో రత్నకుమారి ఒక్కసారి కూడా హాస్టల్‌ను సందర్శించలేదని ఆరోపించారు.మెనూ పాటించడం లేదని, నాణ్యత లేని భోజనం పెడుతున్నారని, వెంటనే కలెక్టర్ స్పందించి తమ సమస్యలు



పరిష్కరించాలని విద్యార్థులు నినాదాలు చేశారు. రూరల్ సీఐ సర్వయ్య, ఎస్సై షాకీర్ కలెక్టర్ వద్దకు తీసుకెళ్లి సమస్యలు పరిష్కరించేలా చూస్తామని సర్దిచెప్పడంతో విద్యార్థులు శాంతించారు. కార్యక్రమంలో డీఎస్ఎఫ్ఐ నాయకులు శాంతి కుమార్, సాయికుమార్, సూర్యప్రకాష్, గౌతమ్, సల్మాన్ పాల్గొన్నారు.


# పత్తి రైతులకు అలర్ట్.. రేపటి నుంచి పత్తి కొనుగోళ్లు బంద్

**ఖమ్మం** పత్తి రైతులకు అలర్ట్. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పత్తి కొనుగోళ్లు బంద్ కానున్నాయి. సీసీఐ ఆధ్వర్యంలో ప్రస్తుతం పత్తి కొనుగోళ్లు చేస్తుండగా.. రేపటి అవి పూర్తికానున్నాయి. ఉమ్మడి జిల్లాల్లో సుమారు నాలుగు నెలల కాలంలోనే రూ. 583.23కోట్ల పత్తిని సీసీఐ సేకరించింది. దాదాపు 82 శాతం సొమ్మును రైతుల ఖాతాల్లోకి జమ చేసింది. ఖమ్మం, భద్రాచలం, కొత్తగూడెం, మద్దులపల్లి, మధిర, వైరా, బూర్గంపాడు, ఇల్లెందు వ్యవసాయ మార్కెట్ కమిటీల ఆధ్వర్యంలో 14 సీసీఐ కొనుగోలు కేంద్రాలను అధికారులు ఏర్పాటు చేశారు. గతేడాది అక్టోబర్‌లో కొనుగోళ్లు మొదలు కాగా.. ఈనెల



17 వరకు 7,45,391 క్వింటాళ్ల పత్తి సేకరించారు. వాటి విలువ రూ.583.23 కోట్లు. ముందు వారానికోసారి రైతుల బ్యాంకు ఖాతాల్లో నగదు చేయగా.. ప్రస్తుతం మూడు రోజుల్లోనే డబ్బులు పడుతున్నట్లు మార్కెటింగ్‌శాఖ అధికారులు వెల్లడిస్తున్నారు. దాదాపు 6,01,391 క్వింటాళ్లకు రూ. 481.11 కోట్ల చెల్లింపులు జరిగాయని చెప్పారు.ఉమ్మడి జిల్లాలో 4.77 లక్షల ఎకరాల్లో పత్తి సాగుచేయగా గతేడాదినగదు చేయగా.. ప్రస్తుతం మూడు రోజుల్లోనే డబ్బులు పడుతున్నట్లు తో పోలిస్తే దిగుబడి కాస్త తగ్గింది. దానికి తోడు మొంథా తుపాను ధాటికి పత్తి తడవటంతోపాటుగా తెగుళ్ల కారణంగా చాలా ఎకరాల్లో మొక్కలు చనిపోయాయి. దీంతో చాలా రైతులు పత్తిపంటను తొలగించి మొక్కజొన్న సాగుచేశారు. ప్రారంభంలో సీసీఐ కేంద్రాల ఏర్పాటులో జాప్యం కారణంగా రైతులు దళారులను ఆశ్రయించాల్సి వచ్చింది. వ్యాపారులు తక్కువ ధరకే పత్తి కొనుగోలు చేయటంతో రైతులకు గిట్టుబాటు కాలేదు.ఆ తర్వాత సీసీఐ ద్వారా క్వింటాకు రూ.8,110 చొప్పున మద్దతు ధర లభించింది. ఇక ఈ ఏడాది ప్రభుత్వం కొత్తగా కపాస్ కిసాన్ యాప్ ద్వారా స్లాట్ బుకింగ్ విధానాన్ని అమలు చేసింది. చాలా మంది రైతులకు స్మార్ట్‌ఫోన్లు లేక, యాప్‌పై అవగాహన లేక ఇబ్బందులు పడ్డారు. ఆ తర్వాత అధికారులు అవగాహన కార్యక్రమాలు నిర్వహించటంతో పరిస్థితుల్లో కాస్త మార్పు వచ్చింది. కాగా, శుక్రవారంతో సీసీఐ కొనుగోళ్లు ముగియనున్న నేపథ్యంలో మిగిలిన రైతులు స్లాట్ బుక్ చేసుకొని నిబంధనల ప్రకారం పత్తి విక్రయించి మద్దతు ధర పొందాలని అధికారులు సూచిస్తున్నారు.

# తెలంగాణ ఏమైనా నీ అయ్య సొత్తా, నీ అయ్య జాగీరా.. కేసీఆర్‌పై కడియం శ్రీహరి ఘాటు వ్యాఖ్యలు




మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను ఉద్దేశించి స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు తెలంగాణ రాజకీయాల్లో తీవ్ర దుమారం రేపుతున్నాయి. కేసీఆర్‌పై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. కేసీఆర్‌ను తెలంగాణ జాతిపిత అని పిలవడాన్ని తీవ్రంగా ఖండించిన కడియం శ్రీహరి.. ఆయన తెలంగాణకు ఏం చేశారని ప్రశ్నించారు. కేసీఆర్ తెలంగాణకు జాతిపిత ఎలా అయ్యారో చెప్పాలని నిలదీశారు. జాతిపిత అని పిలవడానికి సిగ్గుండాలంటూ.. సంచలన వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ ప్రజల సమస్యలపై స్పందించని వ్యక్తిని, అసెంబ్లీకి రాని వ్యక్తిని తెలంగాణ జాతిపితగా ఎలా గుర్తిస్తారు అంటూ కడియం శ్రీహరి ఎద్దేవా చేశారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కేసీఆర్ అధికారంలో ఉన్న 10 ఏళ్ల పాలనలో.. రాష్ట్రం బాగుపడటం కంటే కేసీఆర్ కుటుంబమే ఆర్థికంగా చాలా బలపడిందని కడియం శ్రీహరి తీవ్ర ఆరోపణలు చేశారు. కేసీఆర్ కుటుంబ సభ్యులు అందరూ.. ఏదో ఒక కుంభకోణంలో చిక్కుకున్నారని పేర్కొన్నారు. వారు అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్నారని తెలిపారు. పదేళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చేశారని.. దీనివల్ల భవిష్యత్ తరాలపై తీవ్ర ఆర్థిక భారం పడేశారని మండిపడ్డారు.మాజీ సీఎం కేసీఆర్, ఆయన కుటుంబంపై ఎమ్మెల్యే కడియం శ్రీహరి సంచలన వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ ఏమైనా నీ అయ్య సొత్తా.. నీ అయ్య జాగీరా అంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. అదే సమయంలో ఇటీవల తెలంగాణ జాతిపిత కేసీఆర్ అంటూ వస్తున్న వార్తలపై తీవ్రంగా స్పందించిన కడియం శ్రీహరి.. ఫైర్ అయ్యారు. తెలంగాణకు కేసీఆర్ ఏం చేశారని.. ఎలా జాతిపిత అయ్యారంటూ మండిపడ్డారు.తెలంగాణ ఏమైనా నీ అయ్య సొత్తా, నీ అయ్య జాగీరా.. కేసీఆర్‌పై కడియం శ్రీహరి ఘాటు వ్యాఖ్యలు అదే సమయంలో ఇటీవల కేసీఆర్ వాడి పదజాలంపైనా కడియం శ్రీహరి తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. తెలంగాణ ఏమైనా నీ అయ్య సొత్తా.. నీ అయ్య జాగీరా అంటూ ఘాటుగా ప్రశ్నించారు. బీఆర్ఎస్ పార్టీ రాష్ట్రంలో అధికారం కోల్పోయినప్పటికీ.. కేసీఆర్‌లో మాత్రం అహంకారం కొంచెం కూడా తగ్గలేదని అన్నారు. కేసీఆర్‌కు తెలంగాణ ప్రజలను గౌరవించడం రాదని విమర్శలు చేశారు. తెలంగాణ ప్రజల సమస్యలపై స్పందించకుండా కేవలం ఫామ్‌హౌస్‌లోనే ఉంటున్న కేసీఆర్.. నాయకుడెలా అవుతారని ప్రశ్నించారు. తెలంగాణను లక్షల కోట్ల రూపాయల అప్పుల్లో ముంచిన ఘనత కేసీఆర్‌దేనని తెలిపారు. తెలంగాణ అంటే ఒకరి సొత్తు కాదని.. ఇది తెలంగాణ ప్రజల పోరాట ఫలితం అంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు.కడియం శ్రీహరి చేసిన ఈ వ్యాఖ్యలు ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా రాజకీయంగా తీవ్ర చర్చకు దారి తీశాయి. ప్రస్తుతం రాష్ట్రంలో ఎమ్మెల్యేల ఫిరాయింపుల వ్యవహారం తీవ్ర దుమారం రేపుతున్న వేళ.. కడియం శ్రీహరి కూడా ఆ లిస్ట్‌లో ఉండగా.. ఆయన కేసీఆర్‌పై తీవ్రంగా మండిపడటం గమనార్హం. పార్టీ

భవిష్యత్ ప్రజాపాలన
తెలుగు దినపత్రిక



## నాగర్‌కర్నూల్



# హెచ్ఐవి స్క్రీనింగ్ పరీక్షలు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి

**నాగర్ కర్నూల్ డిఎంహెచ్ఓ డాక్టర్ కే.రవికుమార్**









**నాగర్ కర్నూల్ జిల్లా భవిష్యత్ ప్రజాపాలన జర్నలిస్ట్ రఘు సాగర్:** హెచ్ఐవి నివారణ పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి,మరియు హెచ్ఐవి స్క్రీనింగ్ పరీక్షలు ఎక్కువగా నిర్వహించాలని జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె .రవికుమార్ తెలిపారు. గురువారం నాడు నాగర్కర్నూల్ జిల్లా కలెక్టరేట్ లోని మినీ సమావేశ మందిరంలో ఐ సి టి సి కౌన్సిలర్ లకు, ఎన్జీవో ఆధ్వర్యంలో పనిచేస్తున్న ఔట్రీచ్ వర్కర్స్, లింక్ వర్కర్స్ , టి ఐ వర్కర్స్ కి జాతీయ ఎయిడ్స్ నియంత్రణ కార్యక్రమం పై సమీక్షా సమావేశం డిఎంహెచ్ ఓ నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎంహెచ్ఓ మాట్లాడుతూ అన్ని ఆరోగ్య కేంద్రాలలో ప్రతి గర్భవతికి హెచ్ఐవి స్క్రీనింగ్ పరీక్షలు తప్పకుండా నిర్వహించాలని, ఒకవేళ గర్భవతి పాజిటివ్ గా నిర్ధారణ అయితే ఏ ఆర్ టి మందులు వాడడం ద్వారా జన్మించే శిశువులకు హెచ్ఐవి వ్యాప్తిని అరికట్టగలమని తెలియజేశారు. జిల్లాలోని అన్ని జాతర్లలో హెచ్ఐవి /ఎయిడ్స్ నివారణ పై అవగాహన శిబిరాలు నిర్వహించి, తప్పకుండా ఎస్ఐవి స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించాలి . రోగులు తప్పకుండా మందులు వేసుకునే విధంగా ఫాలో అప్స్ చేయాలని సిబ్బందికి సూచించారు. ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంతంలో ప్రత్యేక శిబిరాలు ఏర్పాటుచేసి హెచ్ఐవి స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించి , అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో దిశా సిపిఎం జ్యోతి, సి ఎస్ ఓ రవీందర్ రెడ్డి,డియండీవో సాయి కుమార్, స్వచ్ఛంద సంస్థల పీడీలు, ఓ ఆర్ డబ్ల్యు లు, లింక్ వర్కర్స్ తదితరులు పాల్గొన్నారు

# ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా నాగర్ కర్నూల్ లో జై శ్రీ రాం నినాదాలతో హిందూ బంధువుల భారీ బైక్ ర్యాలీ

**- శత్రువుల సంఖ్య ముఖ్యం కాదు, మన సంకల్పం ఎంత బలంగా ఉందన్నదే ముఖ్యం**
**-ఛత్రపతి శివాజీ మహారాజ్**

**నాగర్ కర్నూల్ జిల్లా భవిష్యత్ ప్రజాపాలన జర్నలిస్ట్ రఘు సాగర్:** భారత దేశాన మరాఠా సామ్రాజ్యాన్ని నెలకొల్పి మొఘల్ సామ్రాజ్యాన్ని ఎదిరించి మరాఠా వీరుడిగా పేరుగాంచిన భరతమాత ముద్దుబిడ్డ, స్త్రీని గౌరవించి, హిందూ ధర్మానికి వన్నె తెచ్చిన వీరుడు ఛత్రపతి శివాజీ జయంతి సందర్భంగా నాగర్ కర్నూలు జిల్లాలో హిందూ బంధువులు మరియు యువత ఉయ్యాలవాడ నుంచి నాగనూలు చౌరస్తా వరకు చత్రపతి శివాజీ



మహారాజ్ పాటలతో డీజే లతో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు, భారతదేశంలో మొగలు సామ్రాజ్యాన్ని వెన్నులో వణుకు పుట్టించి భారత దేశ గుడులను సంరక్షించి హిందుత్వాన్ని కాపాడిన ధీరుడు, వీరుడు, శూరుడు చత్రపతి శివాజీ మహారాజ్, జైశ్రీరామ్ అనే నినాదాలతో స్లోకన్స్ ఇస్తూ రోడ్లంతా జెండాలతో కాషాయమయ మయ్యాయి, చత్రపతి శివాజీ లేకుంటే హిందుత్వమే లేదని మాకు చత్రపతి శివాజీ మహారాజ్ ఆదర్శమని హిందుత్వాన్ని కాపాడుటలో మేము ముందు ఉంటామని యువకులు, హిందూ బంధువులు తెలిపారు,

# నల్లమల్ల అడవిలో భారీ మంటలు




**నాగర్ కర్నూల్ జిల్లా అమ్రాబాద్ : భవిష్యత్ ప్రజాపాలన జర్నలిస్ట్ రఘు సాగర్**
నల్లమల అభయారణ్యంలో భారీగా మంటలు చెలరేగాయి. దోమలపెంట రేంజ్ పరిధిలోని వజ్రాల మడుగు, తవిసిపెంట ప్రాంతాల్లో కార్చిచ్చు కారణంగా వందలాది ఎకరాల అడవి అగ్నికి ఆహుతైంది. శ్రీశైలం-హైదరాబాద్ ప్రధాన రహదారి వెంబడి దాదాపు మూడు కిలోమీటర్ల మేర మంటలు వ్యాపించాయి. ఫైర్ వాచర్లు,



టైగర్ ట్రాకర్ల సాయంతో అటవీ శాఖ సిబ్బంది మంటలను అదుపు చేసేందుకు తీవ్రంగా శ్రమిస్తున్నారు.

# ఆనంద్ గౌడ్, తండ్రి: కె. నర్సింహ గౌడ్, నివాసం: సుభాష్ నగర్ కాలనీ, కల్వకుర్తి పట్టణం. సుమారు ఒక నెల క్రితం నేను ఆర్.టి.సి. బస్సులో కల్వకుర్తి నుండి హైదరాబాద్ వెళ్తుండగా, నా సర్టిఫికేట్లు ఉన్న ఫైల్ కవర్ ఎక్కడో పడిపోయినది. పోయిన సర్టిఫికేట్ల వివరాలు:

**నాగర్ కర్నూల్ భవిష్యత్ ప్రజాపాలన జర్నలిస్ట్ రఘు సాగర్:కె.** రాజు ఒరిజినల్ మెమో: (నెంబర్: 083987), గవర్నమెంట్ హై స్కూల్, కల్వకుర్తి. ఇంటర్మీడియట్ మెమో: (2005-07 బ్యాచ్), గవర్నమెంట్ జూనియర్ కళాశాల, కల్వకుర్తి.వీటిని ఎవరైనా కనుగొంటే దయచేసి క్రింది చిరునామాకు పంపగలరు లేదా ఫోన్ నెంబర్‌కు సమాచారం అందించగలరు. ఇప్పటికే దీనిపై కల్వకుర్తి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడం జరిగినది. చిరునామా:కె. ఆనంద్ గౌడ్,సుభాష్ నగర్ కాలనీ, కల్వకుర్తి,నాగర్‌కర్నూల్ జిల్లా. ఫోన్ నెంబర్: **9000002639**


TGTS Ltd. RECEIPT AA 50205213

Police - Missing / Lost Documents / Articles Receipt

| | |
|---|---|
| Application Number | 15201902261121038425 |
| Date | 19/02/2026 11:23:10 |
| Service Name | Missing / Lost Documents / Articles |
| SubService Name | Marks Memo |
| Department Name | Police |
| Duration | 7 Working Days |
| Applicant Name | K ANAND GOUD |
| Payment Reference No | METS8703053 |
| Payment amount | 145.0 |

Signature

నేను అనగా కె.ఆనంద్ గౌడ్ తండ్రి కె.నర్సింహ్మ గౌడ్, వయస్సు 35 సం॥లు, వృత్తి వ్యాపారము, నివాసము సుభాష్‌నగర్ కాలనీ, కల్వకుర్తి పట్టణం & మండలము, నాగర్‌కర్నూల్ జిల్లా తెలంగాణ రాష్ట్రం, గారిని అయిన నేను మీతో చేయు మనవి ఏమనగా, ఒక నెల రోజుల క్రితం Original SSC Memo (083987), Bonafied Govt. High School Kalwakurthy, and Inter Memo, Bonafide Govt. Junior College Kalwakurthy (2005-07 year) సర్టిఫికేట్స్‌ను ఫైల్ కవర్‌లో పెట్టుకొని ఆర్.టి.సి. బస్సులో కల్వకుర్తి నుండి హైదరాబాద్ పోతుండగా నా సర్టిఫికేట్స్ ఉన్న కవర్ ఎక్కడో పడిపోయినది ఎంత వెతికిన దొరకలేదు.
కావున తమరు నా మీద దయవుంచి నాకు మిస్సింగ్ సర్టిఫికేట్ కాపీ ఇవ్వగలరని నా యొక్క మనవి.

ఇట్లు,
తమ విధేయుడు,
కె.ఆనంద్ గౌడ్
తండ్రి కె.నర్సింహ్మ గౌడ్,
కల్వకుర్తి పట్టణం & మం॥
నాగర్‌కర్నూల్ జిల్లా,
మొబైల్ నెం. 9000002639